Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 173 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 16-07-2025 పేజీలు :12 వెల :2/-

## ఫోరెన్సిక్ సాక్ష్యం సేకరణలో లోపాలు..
## మరణశిక్ష పడిన వ్యక్తిని వదిలిపెట్టిన సుప్రీం



**న్యూఢిల్లీ:** హత్యాచార కేసులో మరణ శిక్షను ఎదుర్కొంటున్న ఓ వ్యక్తిని ఫోరెన్సిక్ సాక్షాల సేకరణలో లోపాలున్నాయన్న కారణంగా సుప్రీంకోర్టు మంగళవారం నిర్దోషిగా విడిచిపెట్టింది. అంతేకాకుండా డిఎన్ఎ శాంపిల్స్ నిర్వహణకు సంబంధించి దేశవాప్తంగా చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పటినుంచి ఫోరెన్సిక్ సాక్షం ఉన్న అన్ని కేసుల్లోను అవసరమైన అన్ని నిబంధనలు పాటించాక డిఎన్ఎ శాంపిల్స్ సేకరణ చేయాలని, వెంటనే వాటిని తగిన విధంగా ప్యాక్ చేయడంతో పాటుగా వాటినన్ని టినీ డాక్యుమెంట్ రూపంలో భద్రపరచాలని సూచించింది. ఇక ప్రస్తుత కేసులో సేకరించిన డిఎన్ఎ సాక్షంలో చాలా లోటుపాట్లున్నాయని, దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పేర్కొంటూ పేర్కొంటూ బెంచ్ నిందితుడిని నిర్దోషిగా ప్రకటించింది. 2019 మార్చిలో మద్రాసు హైకోర్టు తీర్పుపై నిందితుడు దాఖలు చేసుకున్న పిటిషన్ పై బెంచ్ విచారణ జరిపింది. హత్య, అత్యాచారం కేసులో కింది కోర్టు నిందితుడికి విధించిన మరణ శిక్షను మద్రాసు హైకోర్టు ధ్రువీకరించింది.

## పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో
## రేవంత్ రెడ్డి ముందున్నారు: శ్రీధర్ బాబు



**హైదరాబాద్:** జీవశాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకోసిస్టమ్ హైదరాబాద్ లో ఉంది అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జీనోమ్ వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందింది అని అన్నారు. శామీర్ పేటలో జీనోమ్ వ్యాలీలో ఐకోర్ బయోలాజికల్ కొత్త యూనిట్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా కార్యక్రమంలో శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో సిఎం రేవంత్ రెడ్డి ముందున్నారని, మంచిగా ఉన్న ఏ విధానాన్నీ తాము అధికారంలోకి వచ్చాక మార్చలేదని తెలియజేశారు. రాష్ట్రాభివృద్ధికి మంచి విధానాలను కొనసాగించామని, 23 శాతం సిఎజిఆర్ను తెలంగాణ నమోదు చేస్తోందని చెప్పారు. హైదరాబాద్ ను గ్లోబల్ సైన్స్ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నామని, సిబిఆర్ఈ ర్యాకింగ్ లో హైదరాబాద్ చోటు దక్కించుకుందని కొనియాడారు. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో వంటి నగరాల సరసన హైదరాబాద్ చేరిందని అన్నారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పడిపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని శ్రీధర్ బాబు మండిపడ్డారు.

# ఢిల్లీకి చేరిన తెలుగు రాష్ట్రాల
# నీటి పంచాయితీ..!

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల వివాదం కేంద్రానికి చేరింది. గోదావరి, కృష్ణా నదుల జలాల పంపకం, బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్రం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో జల వివాదానికి శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల జల జగడం ఢిల్లీకి చేరింది. ఏపీ, తెలంగాణ సీఎంలతో భేటీ ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. మరి ఈసారైనా గోదావరి, కృష్ణా జలాల లెక్కలు తేలేనా? బనకచర్ల భవిష్యత్ ఎలా ఉండబోతుంది? బేసిన్లు, భేషజాలకు పోకుండా చర్చిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నీటి పంచాయితీకి ఫుల్ స్టాప్ పెట్టేందుకు సిద్ధమైంది కేంద్రం. రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, వినియోగంపై చర్చించేందుకు హై లెవల్ మీటింగ్ ఏర్పాటు చేసింది. రేపు మధ్యాహ్నం రెండున్నరకు ఈ భేటీ జరగబోతుంది.



ఏపీ, తెలంగాణ సీఎంలు తమ డెలిగేషన్తో పాటు అజెండాతో రావాలని సమాచారం ఇచ్చింది కేంద్ర జలశక్తి శాఖ. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఢిల్లీలోనే ఉన్నారు. ఇవాళ ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలవబోతున్నారు. బనకచర్లపై చర్చించేందుకు.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్తో కూడా సమావేశం కానున్నారు. ఇదే సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రిని కూడా కేంద్రమంత్రి ఆహ్వానించడంతో ఇవాళ మధ్యాహ్నం సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారు. సీఎం వెంట ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్, పలువురు ఉన్నతాధికారులు వెళ్తున్నారు. బుధవారం శ్రమశక్తి భవన్లో ఈ మీటింగ్ జరగనుంది. గోదావరి–కృష్ణాలను కలిపే.. బనకచర్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఇందుకు సంబంధించిన ప్రపోజల్స్ కేంద్రానికి పంపగా తెలంగాణ ఫిర్యాదుతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ సెంట్రల్ వాటర్ కమిషన్ ఏపీ ప్రపోజల్స్ను తిప్పి పంపింది. దీంతో కేంద్ర సంస్థ వ్యాప్కోస్తో సర్వే చేయించిన ఏపీ సర్కార్, ఆ రిపోర్ట్ను కేంద్రం ముందు ఉంచేందుకు సిద్ధమైంది. బనకచర్ల ద్వారా కేవలం మిగులు జలాలు, సముద్రంలోకి వెళ్లే వృధా నీటినే 200 టీఎంసీలను వాడుకుంటామని

మిగతా 2లో



## రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని మాకైతే తెలియదు.. మీకు తెలుసా?:
# బాంబే హైకోర్టు ఆగ్రహం

- వీరసావర్కర్కు వ్యతిరేకంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పిటిషన్ తన పిటిషన్ రాహుల్ గాంధీ చదివేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరిన పిటిషనర్
- రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు పెట్టేందుకు న్యాయపరమైన అవకాశం ఉందన్న హైకోర్టు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మాకు తెలియదు, మీకేమైనా తెలుసా? అని పిటిషనర్ను బాంబే హైకోర్టు ప్రశ్నించింది. వీర సావర్కర్పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. రాహుల్ గాంధీ తన పిటిషన్ కాపీని చదవాలనే ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ బాంబై హైకోర్టును కోరారు. అయితే, మీ పిటిషన్ను చదవమని రాహుల్ గాంధీని ఎలా బలవంతం చేస్తారని హైకోర్టు పిటిషనర్ను ప్రశ్నించింది.ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ గందరగోళం సృష్టిస్తున్నారని, ఒకవేళ ఆయన ప్రధానమంత్రి అయితే విధ్వంసం సష్టిస్తారని పిటిషన్లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, ఆయన ప్రధాని అవుతారని మీకు తెలుసా అంటూ ప్రశ్నించింది. అదే సమయంలో, రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు పెట్టేందుకు పిటిషనర్కు న్యాయపరమైన

మిగతా 2లో



## విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

- ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్
- రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపాటు

2లో

# భూమిపై దిగిన శుభాంశు శుక్లా



2లో

- కాలిఫోర్నియా తీరం సముద్ర జలాల్లో సురక్షితంగా ల్యాండింగ్
- చిరునవ్వులు చిందిస్తూ బయటికి వచ్చిన నలుగురు సభ్యుల బృందం
- అంతరిక్షంలో 18 రోజులు గడిపిన వ్యోమగాములు మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు నిర్వహణ
- యాక్సియం 4 మిషన్ విజయవంతం

## బండి సంజయ్, ఈటెల రాజేందర్లకు హైకోర్టులో ఊరట

2లో







## ఇన్సులిన్ నహీ హై.. ప్రభుత్వాసుపత్రుల్లో
# నోస్టాక్ బోర్డులు

**హైదరాబాద్:** పేరు గొప్ప..ఊరు దిబ్బ.. అన్నట్లుగా ఉంది ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి. నగరంలోని పెద్ద దవాఖానాలకు ఇన్సులిన్ కొరత వెంటాడుతోంది. సర్కార్ దావఖానాల్లో ఇన్సలిన్ లేదంటూ నో స్టాక్ బోర్డు పెట్టడంతో మధుమేహ బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేసేదిలేక ఆర్థికభారం అయినప్పటికీ ప్రైవేట్ను ఆశ్రయిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో మధుమేహ బాధితులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. వారిలో ఇన్సులిన్ తీసుకుంటే తప్ప రోజు గడవని వారు అనేకమంది ఉన్నారు. మధుమేహం అదుపులో పెట్టుకునేందుకు మందుల దశనుంచి ఇన్సులిన్ దశకు చేరినవారు అనేకమంది ఉన్నారు. అలాంటి వారంతా ప్రభుత్వాస్పత్రుల్లో నగరంలోని ఉస్మానియా, గాంధీ దావఖానల్లో ఉచితంగా ఇచ్చే ఇన్సులిన్ కోసం ప్రతిరోజు క్యూలు కడుతుంటారు. నోస్టాక్ బోర్డులు

మిగతా 2లో

### రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని మాకైతే తెలియదు..

# మీకు తెలుసా?: బాంబే హైకోర్టు ఆగ్రహం

అవకాశం ఉందని పేర్కొంది. ఈ అంశంపై సావర్కర్ మనవడు పుణే కోర్టును ఆశ్రయించగా, అక్కడ దీనిపై విచారణ జరుగుతుందని న్యాయస్థానం గుర్తు చేసింది. దీనిపై సుప్రీంకోర్టులో కూడా విచారణ జరిగిందని, అక్కడ ఆ పిటిషన్‌ను కొట్టివేశారని తెలిపింది. 2022లో మహారాష్ట్రలో రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సావర్కర్ బ్రిటిష్ సేవకుడని ఆరోపించారు. బ్రిటిష్ నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో దుమారం రేపాయి. దీంతో సావర్కర్ మనవడు పుణే కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, విచారణ కొనసాగుతోంది.

ఒడిశాలో లెక్చరర్ వేధింపులు తాళలేక, కాలేజి ప్రాంగణంలోనే ఒంటికి నిప్పంటించుకున్న యువతి మూడు రోజులు మృత్యువుతో పోరాడి మృతి చెందిన విషయం తెలిసిందే.

ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది ఆత్మహత్య కాదని, వ్యవస్థీకృత హత్య అని భారతీయ జనతా పార్టీపై మండిపడ్డారు. బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలో అధికార బిజెపి ప్రభుత్వం విఫలమైందని మంగళవారం ఎక్స్ వేదికగా రాహుల్‌గాంధీ మండిపడ్డారు.

'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించింది. అందుకు ఆమెకు న్యాయం చేయడానికి బదులు బెదిరించి హింసించారు. పదేపదే అవమానించారు. ఎప్పటిలాగే బిజెపి వ్యవస్థ నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తానే నిప్పంటించుకునేలా చేసింది. ఇది ఆత్మహత్య కాదు, వ్యవస్థీకృత హత్య. మోడీజీ.. ఒడిశాలో లేదా మణిపూర్‌లోనైనా సరే.. దేశంలో కుమార్తెలు కాలిపోతున్నారు. ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇంకా మౌనంగానే ఉంటారా?దేశానికి మీ మౌనం అవసరం లేదు. సమాధానాలు కావాలి' అంటూ హిందీలో ఉంచిన పోస్టులో రాహుల్ రాసుకొచ్చారు.

ఈ దేశ ఆడకూతుళ్లు భద్రతను, న్యాయాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఒడిశా ఆడబిడ్డ బిజెపి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్న ఆశను వదులుకుందని, ఈ లోకాన్ని కూడా వదిలిపెట్టి వెళ్లిందని కాంగ్రెస్ కమ్యూనికేషన్ విభాగం ఇన్‌చార్జి జైరాం రమేశ్‌మండిపడ్డారు. కాగా పార్టీ మరో ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సైతం విద్యార్థిని మృతిపై రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డారు.

# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

**హైదరాబాద్:** రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్‌తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు. కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు.

మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు, విద్యార్థుల మరణాలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సర కాలంలో వెయ్యికి పైగా ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు నమోదై, వేల మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై, 100 మందికి పైగా విద్యార్థులు మరణించడానికి రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. గురుకుల విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్, విద్యార్థుల మరణాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. ఇన్ని విషాద సంఘటనలు జరిగిన తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక సమీక్ష కూడా చేయకపోవడం ఆయన నియంతృత్వ అమానవీయ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఒకటి, రెండుసార్లు జరిగితే పొరపాటు అనుకోవచ్చని..కానీ, వెయ్యి సంఘటనలు వరుసగా జరిగి విద్యార్థులు పిట్టల్లా రాలుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్రలో ఉందని అన్నారు.

**తన పిల్లలు ఉంటే సిఎం చూస్తూ ఊరుకుంటారా..?**

ఫుడ్ పాయిజన్, విద్యార్థుల మరణాలపై ముఖ్యమంత్రిగా కాకుండా కనీసం ఒక తండ్రిగా అయినా రేవంత్ రెడ్డి ఆలోచించాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. తన పిల్లలకు ఆహారం బదులు రాష్ట్ర ప్రభుత్వమే విషం పెడితే రేవంత్ రెడ్డి ఊరుకుంటారా..? అని ప్రశ్నించారు. ఇలాంటి దుర్భర, దారుణ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి పిల్లలు ఉంటే ఆయన ఇలాగే చూసీచూడనట్లు ఉంటారో లేదంటే చర్యలు తీసుకుంటారో చెప్పాలన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా దృష్టి పెట్టాలని ఇద్దరు పిల్లల తండ్రిగా విజ్ఞప్తి చేస్తున్నట్టు కెటిఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి గతంలో అన్నట్లు విద్యార్థుల మరణాలకు ఎవర్ని బాధ్యులు చేస్తారు.. ఎవరెవరినీ ఉరితీస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్, మరణాల అంశాన్ని గతంలో తమ పార్టీ తరపున ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చామని చెప్పారు.

అయితే ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతిసారి రాష్ట్ర మంత్రులు కంటి తుడుపు చర్యలతో పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు చనిపోతుంటే ప్రభుత్వం మాత్రం దాన్ని రాజకీయం చేసి సమస్య తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వదిలి గురుకుల హాస్టల్స్‌లో జరుగుతున్న దారుణాలకు అడ్డుకట్టవేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ తరపున తమ పోరాటం కొనసాగిస్తామని కెటిఆర్ స్పష్టం చేశారు.

# భూమిపై దిగిన శుభాంశు శుక్లా

**న్యూయార్క్ :** పద్దెనిమిది రోజుల అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని శుభాంశు శుక్లా బృందం విజయవంతంగా భూమిపైకి చేరుకుంది. దీంతో యాక్సియం4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.01 కి కాలిఫోర్నియా సముద్ర తీరంలో దిగింది. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం4 కమాండర్ పెగ్గీ విట్సన్ పేర్కొన్నారు. డ్రాగన్ వ్యోమనౌక నుంచి చిరునవ్వులు చిందిస్తూ శుభాంశు శుక్లా, మిగతా ముగ్గురు వ్యోమగాములు ఆనందంతో చేతులు ఊపుకుంటూ బయటకు వచ్చారు. అంతరిక్షంలో గడిపిన తరువాత మొట్టమొదటిసారి తాజా గాలిని పీలుస్తూ ఆస్వాదించారు. ఈ నలుగురు వ్యోమగాములు వ్యోమనౌక నుంచి బయటకు రావడానికి స్పేస్ ఎక్స్ క్షేత్ర సిబ్బంది సహకరించారు. భూమి మీదకు దిగగానే రికవరీ షిప్ షానోన్‌లోకి చేరుకున్నారు. వారు నేలపైకి అడుగు పెట్టేలా యాక్సియం సిబ్బంది సహకరించారు. భూగురుత్వాకర్షణ శక్తికి మళ్లీ తమ అడుగులు సర్దుబాటు అయ్యేలా తప్పటడుగులు వేశారు. తీరానికి హెలికాప్టర్ ద్వారా రావడానికి ముందు వీరికి వైద్య పరీక్షలు జరిగాయి.

రోదసీలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను ఈ బృందం విజయవంతంగా నిర్వహించింది. మరోవైపు యాక్సియం4 మిషన్ విజయవంతం కావడంపై భారతీయుల్లో ఆనందం వ్యక్తమైంది. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతోపాటు పెగ్గీ విట్సన్, స్లావోస్ట్ ఉజ్నాన్స్‌కీ విస్నియెస్కీ , టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే. జులై 13న ఐఎస్-ఎస్ లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పరస్పర కౌగిలింతలు, కరచాలనాలు, ముగిసిన తరువాత వాతావరణం ఉద్వేగపూరితంగా మారింది. 18 రోజుల పాటు గడిపిన క్షణాలను అందరూ ఆనందంగా నెమరేసుకున్నారు. ముఖ్యంగా శుభాంశు రుచి చూపిన క్యారెట్, పెసరపప్పు, హల్వాను ఎన్నటికీ మరిచిపోలేమని సహచరులు చెప్పుకొచ్చారు. ఇస్రో కు, తన సహచరులకు శుక్లా కృతజ్ఞతలు తెలిపారు. 18 రోజుల పాటు అనుకున్న ప్రయోగాలు పూర్తి చేసిన తరువాత డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ జులై 14న ఐఎస్ఎస్‌తో విడిపోయింది.

**శుభాంశు కుటుంబం సంబురాలు..**

తమ కుమారుడు శుక్లా బృందం సురక్షితంగా తిరిగి రావడంపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సంతోషం వ్యక్తం చేశారు. భావోద్వేగానికి గురవుతూ ఆనందభాష్పాలు రాల్చారు. స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

**కోట్లాది మందికి స్ఫూర్తి: రాష్ట్రపతి, ప్రధాని**

శుభాంశు శుక్లాతో పాటు ఆయన బృందంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఈ యాక్సియం మిషన్ లో పాల్గొన్న ప్రతివ్యోమగామికి కృతజ్ఞతలు తెలియజేశారు. యాక్సియం మిషన్4 కు పైలట్‌గా నాయకత్వం వహించి భారత అంతరిక్షయాత్ర తోపాటు సైన్స్, టెక్నాలజీ రంగాల్లో అంతర్జాతీయ సహకారం లోను శుక్లా సాహస యాత్ర ఓ మైలురాయి సృష్టించిందని ముర్ము అభివర్ణించారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు , పట్టుదల, అంకిత భావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. శుక్లాకు పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, సిఎంలు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

**ఏడు రోజులు క్వారంటైన్..**

వ్యోమగాములు భూమికి చేరిన తర్వాత ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నట్టు ఇస్రో ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. జీరో గ్రావిటీలో గడిపిన వ్యోమగాముల శరీరాలు భూ వాతావరణానికి అలవాటు పడేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. ఇస్రోకు చెందిన ఫ్లైట్ సర్జన్లు వారం రోజుల పాటు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వెల్లడించింది.

**శుభాంశు రికార్డు ..**

అంతరిక్షం లోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. 1984లో సోవియట్ యూనియన్ కు చెందిన ఇంటర్ కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షం లోకి వెళ్లి ఎనిమిది రోజుల పాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏళ్ల తరువాత రోదసీ లోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాంశు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్ లోకి వెళ్లిన తొలి భారతీయుడు కూడా ఇతనే.

**శుక్లా చేపట్టిన ఏడు ప్రయోగాలు**


అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న తరువాత శుక్లా ఈ 18 రోజుల వ్యవధిలో మొత్తం ఏడు ప్రయోగాలు నిర్వహించారు. ఈ ప్రయోగాలన్నీ భారత్ స్వదేశీయంగా రూపొందించిన సూక్ష్మ గురుత్వాకర్షణకు సంబంధించినవే. ఈ ప్రయోగాల్లో పెసర, మెంతుల విత్తనాలను మొలకెత్తించారు. మూలకణాలపై , సూక్ష్మ ఆల్గేపై పరిశోధనలు చేశారు. సున్నా గురుత్వాకర్షణ శక్తిలో నీటి బుడగను ప్రదర్శించారు. ఈ ఫ్లోటింగ్ బబుల్‌లో ఈ బృందం గడిపింది. మానవ జీర్ణ వ్యవస్థ ఖగోళంలో ఎలా పనిచేస్తుందనే అంశంపై విద్యార్థుల కోసం శుక్లా ఓ వీడియో రూపొందించారు. స్క్రీన్‌పై సంభాషించడం తోపాటు మెదడు పనితీరు సామర్థ్యాన్ని తెలుసుకునే అభిజ్ఞా భార ప్రయోగాలు నిర్వహించారు.

**అంతరిక్షంలో శుక్లా హెయిర్ కట్**

అంతరిక్షకేంద్రంలో ఉన్నప్పుడు గురుత్వాకర్షణ లేని చోట శుక్లా హెయిర్‌కట్ చేయించుకున్నారు. శుక్లాకు అమెరికన్ వ్యోమగామి నికోల్ అయర్స్ హెయిర్‌స్టైల్ చేశారు. " మా నలుగురు మిత్రులకు ఈ రోజు గుడ్‌బై చెప్పాం. గత వారాంతంలో మా వ్యోమగాములకు స్టైలింగ్ చేశాను, అది వారికి బాగుందని నా అభిప్రాయం. భూమి పైకి తిరిగి వచ్చాక నా హెయిర్ కట్ బిజినెస్ బాగా నడుస్తుందా ? అని మేమంతా జోక్ చేసుకున్నాం. అయితే వారు ఇంకా రివ్యూలు ఇవ్వలేదు" అని నికోల్ సరదాగా మాట్లాడారు. యూఎస్ ఎయిర్‌పోర్టులో ఆమె మేజర్‌గా ఉన్నారు. ఆరు గంటల పాటు స్పేస్‌వాక్ చేశారు. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు స్నానం చేయడానికి వీలు ఉండదు. వారికి షవర్లు, బాత్‌టబ్స్, స్పా వంటివేవీ ఉండవు. వెట్ టవల్స్‌తో శరీరాన్ని శుభ్రపర్చుకుంటారు. ఇదివరకు రోదసీ నుంచి పంపిన చిత్రాల్లో శుభాంశు గడ్డం కొంచెం పెరిగినట్టు కనిపించింది. తర్వాత క్లీన్‌షేవ్‌తో కనిపించారు. అక్కడ హెయిర్ స్టైలింగ్ చేయించుకున్న తొలి భారతీయుడు ఆయనే కావడం గమనార్హం. అమెచ్యూర్ రేడియో, వీడియో అనుసంధానం ద్వారా ప్రధాని మోడీతో, విద్యార్థులతో, ఇస్రో శాస్త్రవేత్తలతో శుక్లా సంభాషించావారు.

# మన చుట్టూ ప్రకృతిలోనే ఉండే మొక్క ఇది.. కనిపిస్తే విడిచిపెట్టకండి.. ఎందుకంటే..?

మన చుట్టూ పరిసరాల్లో ఎన్నో రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే ఆయుర్వేద మొక్కలు చాలానే ఉంటాయి. కానీ వాటి గురించి చాలా మందికి తెలియదు. అలాంటి మొక్కల్లో తిప్పతీగ కూడా ఒకటి. ఇది మన చుట్టూ పరిసరాల్లోనే పెరుగుతుంది. దీన్ని చాలా మంది చూసే ఉంటారు. కానీ ఈ మొక్క తిప్పతీగ అని, ఇది ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని, ఇందులో ఔషధ గుణాలు ఉంటాయని చాలా మందికి తెలియదు. తిప్పతీగకు చెందిన ఆకుల రసాన్ని పలు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. ఈ ఆకుల రసాన్ని సేవిస్తే అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. తిప్పతీగ ఆకుల రసాన్ని రోజుకు 2 సార్లు తీసుకోవచ్చు. ఒకసారికి 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో ఈ రసాన్ని సేవించాల్సి ఉంటుంది. తిప్పతీగ రసాన్ని రోజూ సేవిస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.



**సీజనల్ వ్యాధులకు చెక్..** తిప్పతీగ ఆకుల రసంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్ల దీన్ని తాగితే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. తిప్పతీగ ఆకుల రసాన్ని సేవిస్తుంటే అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లేలా చేస్తాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. తిప్పతీగ ఆకుల రసంలో యాంటీ పైరెటిక్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే జ్వరం తగ్గుతుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే జీర్ణశక్తి మెరుగు పడుతుంది.

వివిధ రకాల జ్వరాలను తగ్గించే శక్తి ఈ రసానికి ఉంటుంది. ముఖ్యంగా వైరల్ జ్వరాలు, మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి జ్వరాల నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్ల సంఖ్య కూడా పెరుగుతుంది. డెంగీ వచ్చిన వారికి ఈ రసం ఎంతగానో మేలు చేస్తుంది.

**షుగర్ సమస్యకు..** తిప్పతీగను ఆయుర్వేద భాషలో మధునాశినిగా పిలుస్తారు. అంటే షుగర్‌ను తగ్గిస్తుందన్నమాట. తిప్పతీగ రసాన్ని తాగితే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు తిప్పతీగ రసాన్ని సేవిస్తుంటే మేలు జరుగుతుంది. అలాగే ఈ రసాన్ని సేవించడం వల్ల డయాబెటిస్ కారణంగా వచ్చే ఇతర సమస్యలు కూడా తగ్గుతాయి. షుగర్ ఉన్నవారికి తిప్పతీగ అద్భుతంగా పనిచేస్తుంది. తిప్పతీగ రసాన్ని సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో అజీర్తి, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. విరేచనాలను తగ్గించే శక్తి కూడా తిప్పతీగకు ఉంటుంది.

**కీళ్ల నొప్పులకు..** తిప్పతీగలో బయో యాక్టివ్ సమ్మేళనాలు అనేకం ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల ఆర్థరైటిస్, గౌట్ వంటి వ్యాధుల కారణంగా వచ్చే వాపులు, నొప్పులు తగ్గుతాయి. కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు మరింత మృదువుగా కదులుతాయి. అరిగిపోయిన గుజ్జు మళ్లీ ఉత్పత్తి అవుతుంది. కీళ్లు ఆరోగ్యంగా మారుతాయి. తిప్పతీగ రసాన్ని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. ఇది సహజసిద్ధమైన అడాప్టొజెనిక్‌గా పనిచేస్తుంది. దీని రసాన్ని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. తిప్పతీగ ఆకుల రసాన్ని సేవిస్తుంటే లివర్ క్లీన్ అవుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్ డిటాక్స్ అవుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా తిప్పతీగ రసాన్ని రోజూ సేవిస్తుండడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే దీన్ని వైద్యుల పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది.

### ఢిల్లీకి చేరిన తెలుగు రాష్ట్రాల

# నీటి పంచాయితీ..!

చంద్రబాబు ప్రభుత్వం ముందు నుంచి చెబుతోంది. దీనిపైనే తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెబుతోంది. ముందు 2 రాష్ట్రాల కేటాయింపులు, ప్రాజెక్టులు పూర్తి చేసుకుని ఆ తర్వాత మిగులు జలాలపై మాట్లాడదాం అంటోంది. అప్పటివరకు బనకచర్ల అంశం పక్కనపెట్టాలని కేంద్రానికి సూచిస్తుంది. బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఇప్పటికే కేంద్రానికి చాలాసార్లు ఫిర్యాదు చేయడంతో ఈ విషయంలో ఎలా ముందుకెళ్లాలన్న దానిపైనే కేంద్ర మంత్రి మీటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. బేసిన్లు, భేషజాలు లేకుండా రెండు రాష్ట్రాల సీఎంలు చర్చిస్తారా? జల జగడానికి ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారా అనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఇప్పటికే రెండు నదుల్లో నీటి వాటాలు, ప్రాజెక్టులపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందుకు ఏపీ సీఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. ఇక రేపటి భేటీలో ఏం తేలుస్తారు? కృష్ణా, గోదావరి నీళ్లపై ఇద్దరు సీఎంలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు? రేపటితోనైనా నీళ్ల పంచాయతీకి ఎండ్ కార్డ్ పడుతుందా లేదా చూడాలి.

# బండి సంజయ్, ఈటెల రాజేందర్‌లకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. గతంలో ఇద్దరిపై నమోదయిన కేసులను హైకోర్టు కొట్టివేసింది. కెసిఆర్‌పై 2023లో అనుచిత వ్యాఖ్యలు చేశారని బండి సంజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టి వేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్ విచారించిన ధర్మాసనం ఆయనపై నమోదయిన కేసులను కొట్టివేసింది.

ఇప్పటికే 2021 నవంబర్ 15వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. తాజాగా మరోక కేసు కొట్టివేయడంతో ఆయనకు భారీ ఊరట లభించినట్లయింది. కాగా, మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ కమలాపూర్‌లో నిర్వహించిన ర్యాలీలో అనుమతి లేకుండా బాణాసంచా కాల్చారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలంటూ ఈటెల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం ఆయనపై నమోదయిన కేసును కొట్టివేసింది.

# యెమెన్‌లో నిమిష ప్రియకు ఉరిశిక్ష బ్లడ్‌మనీనే ఆఖరి అవకాశం



**యెమెన్ :** కేరళ నర్సు నిమిష ప్రియకు యెమెన్‌లో మరికొన్ని గంటల్లో మరణశిక్ష అమలు చేయనున్నారు. మరణ శిక్ష ఆపేందుకు ఒకే ఒక్క అవకాశం ఉంది. బ్లడ్‌మనీ (క్షమాధనం) ద్వారా మాత్రమే మరణ శిక్షణ ఆపవచ్చు. బ్లడ్‌మనీ అంటే బాధిత కుటుంబ సభ్యులు క్షమించామని చెబితే మరణశిక్షను అక్కడ చట్టాలు అపుతాయి. భారత్‌కు చెందిన మత గురువు కాంతాపురం ఎపి అబుబాకర్ ముస్లియార్ బాధిత కుటుంబ సభ్యులతో చర్చలు జరుపుతున్నారని నిమిష ప్రియ న్యాయవాది వెల్లడించారు. అబుబాకర్ బాధిత కుటుంబ సభ్యులతో పాటు యెమెన్ స్థానిక అధికారులు, మత పెద్దలతో మాట్లాడుతున్నారు. చర్చలు జయప్రదంగా సాగితే మరణశిక్ష నుంచి ప్రియ బయటపడే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం కూడా యెమెన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. భారత్, యెమెన్ల మధ్య దౌత్యపరమైన సంబంధాలు లేకపోవడంతో చర్చలు సానుకూలంగా జరగడం లేదు.

ప్రియ మరణ శిక్షను ఆపేందుకు భారత ప్రభుత్వం సాధ్యమైన ప్రయత్నాలు చేసిందని, అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సోమవారం సుప్రీంకోర్టుకు వివరించారు. బ్లడ్‌మనీని దౌత్య పరంగా ఇప్పటివరకు గుర్తించలేదని భారత ప్రభుత్వం తెలియజేసింది. ఉరిశిక్షను ఆపేందుకు ఇండియా వద్ద ఎటువంటి మార్గాలు కనిపించడంలేదు. నిమిష ప్రియా బ్లడ్ మనీ కింద పది లక్షల డాలర్లు బాధిత కుటుంబానికి ఇచ్చేందుకు సిద్ధపడింది. మధ్యవర్తిత్వం వహించిన లాయర్లు పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేయడంతో బ్లడ్ మనీ చర్చలు సజావుగా జరగలేదు. కేరళలోని పాలక్కాడ్ చెందిన నిమిష ప్రియా ఉపాధి నిమిత్తం యెమెన్‌లో నర్సుగా సేవలందిస్తోంది. తలాల్ అబ్దో మహదీ అనే వ్యక్తి పరిచయడం కావడంతో అతడితో కలిసి వ్యాపారం ప్రారంభించింది. వ్యాపారంలో ఇద్దరు మధ్య మనస్పర్థలు రావడంతో ఆమెను అమెను మహదీ వేధించాడు. వేధింపులు శృతి మించడంతో అతడిని ఆమె 2017లో మత్తు ఇంజక్షన్ తో చంపేసింది. అనంతరం అతడి శరీర భాగాను భూగర్భ ట్యాంక్ లో పడేసింది. యెమెన్ కోర్టు 2020లో ఆమెకు ఉరిశిక్షను ఖరారు చేశాయి. ఆమె ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఆమె అప్పీల్‌ను 2023లో ఉన్నత న్యాయం స్థానం తిరస్కరించింది. దీంతో ఆమెకు జులై 16న ఆమెను ఉరి తీయనున్నారు. ప్రస్తుతం ఆమె సనా సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు.

# ఇన్సులిన్ నహీ హై.. ప్రభుత్వాసుపత్రుల్లో నోస్టాక్ బోర్డులు

పెడుతున్న దవాఖానాలు.. గాంధీ, ఉస్మానియాకు ప్రతిరోజు సుమారుగా 300 మంది మధుమేహ బాధితులు ఇన్సులిన్ కోసం వస్తుంటారు. కాగా కొన్ని రోజుల నుంచి గాంధీ, ఉస్మానియాలో ఇన్సులిన్ స్టాక్ అయిపోవడంతో మధుమేహ బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా ఆస్పత్రుల కౌంటర్ల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో చేసేది లేక బాధితులు సొంతడబ్బు ఖర్చుపెట్టుకొని ప్రైవేట్ మెడికల్ షాపుల్లో ఇన్సులిన్ కొనుగోలు చేసుకుంటున్నారు. కేవలం ఇన్సలిన్ మాత్రమే కాకుండా అరుదైన శస్త్రచికిత్సలు చేసినప్పుడు వాడాల్సిన మందులు సైతం ప్రభుత్వాస్పత్రుల్లోని ఫార్మసీల్లో అందుబాటులో ఉండటం లేదనే విమర్శలున్నాయి. గత బీఆర్ఎస్ పాలనలో పీహెచ్‌సీల నుంచి మొదలు పెద్దాసుపత్రుల వరకు మందుల కొరత లేకుండా అప్పటి ఆరోగ్యశాఖ మంత్రులు తక్షణ చర్యలు చేపట్టేవారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలందించడంలో అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీచేసేవారు. అయితే పేదలకు ఉచిత, నాణ్యమైన వైద్యమందిస్తున్నామని గొప్పలు చెప్పే కాంగ్రెస్ సర్కార్ మందుల కొరత అధిగమించడంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# సోషల్ మీడియా పోస్టుల కట్టడికి ఏదో ఒకటి చేయాలి: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీతో పాటుగా ఆర్ఎస్ఎస్‌పై అభ్యంతరకర కార్టూన్లు వేసిన కార్టూనిస్టు హేమంత్ మాల్వియాకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని మంగళవారం కోర్టు ఆదేశించింది.సోషల్ మీడియాలో మోడీ, ఆర్ఎస్ఎస్‌పై వివాదాస్పద కార్టూన్లు వేసిన హేమంత్ సాల్వియాకు రక్షణ కల్పిస్తున్నట్లు జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన బెంచ్ పేర్కొంది. ఒక వేళ మళ్లీ అదే రీతిలో కార్టూన్లను సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లయితే ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా సోషల్ మీడియాలో కొందరు యూ ట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పోస్టుల కట్టడికి ఏదో ఒకటి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. సోషల్ మీడియాలో ఏం చేసినా, .. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. కాగా ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్‌పై వేసిన కార్టూన్లు అభ్యంతరకరంగా ఉన్నాయంటూ న్యాయవాది,ఆర్ఎస్ఎస్ కార్యకర్త వినయ్ మిశ్రా ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయింది. మాలవ్యా సోషల్ మీడియాలో అభ్యంతరకర విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో రక్షణ కల్పించాలని కోరుతూ హేమంత్ మాలవ్యా మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా న్యాయస్థానం దాన్ని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

సత్యమేవ జయతే

బుధవారం 16 జూలై 2025

## సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉందని, పక్షపాతం లేకుండా వాస్తవాలను బయటకు తీసుకోరావాలని చేవెళ్ల పార్లమెంటరీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి...



.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వార్తలాప్ మీడియా వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ... ప్రతికూల వార్తలతోనే కాకుండా సానుకూల వార్తలతో కూడా సమాజాంలో మార్పు తీసుకురావొచ్చున్నారు. రాజకీయాలను రాజకీయ నాయకులే మాట్లాతారు కాబట్టి మీడియా ప్రతి నిధులు తమ వ్యక్తిత్వాన్ని కాకుండా ప్రజల అభిప్రాయాలను, వాస్తవాలను బయటకు తీసుకురావాలని ఆయన తెలిపారు. దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, భారత ప్రభుత్వం ఈ దేశాభివృద్ధితో పాటు తెలంగాణను కూడా అభివృద్ధి చెస్తుందని ఆయన తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా కృషి చేయాలని దీని వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ... ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా పాత్ర ఉండాలన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే విధంగా వార్తల ద్వారా సహాయ పడేందుకు మీడియా పాత్ర పోషించాలని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మీడియా వర్క్ షాప్ కు అసిస్టెంట్ కలెక్టర్ హర్షీ చౌదరి, పీఐబి డిప్యూటీ డైరెక్టర్ మానస క్రిష్ణ కాంత్, పీఐబి ఏడీజీ శృతి పాటిల్, ఎం అండ్ సిఓ శివచరన్, సిడిఏసీ ప్రాజెక్టు మేనేజర్ జగదీష్ బాబు, ఎస్బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లు విధ్యాదర్, శ్రీహరి, వికారాబాద్ జిల్లాలోని మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ మస్ట్



సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లు కచ్చితంగా ఉండాలని మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు, పలు ఏరియాల్లో పట్టణ సీఐ ప్రమోద్ రావు ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ సిబ్బందితో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు, వాటిని గుర్తించి అక్కడికక్కడే నెంబర్ ప్లేట్ ఫిట్ చేయించి పైన్లు వేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా కావాలని నెంబర్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన వారు ఉన్న, నాలుగు అంకెల నెంబర్లను రెండు అంకెల నెంబర్ గా మార్చి చెక్కర్లు కొడుతున్న వారిని గుర్తించి వారిపై చీటింగ్ కేసు లు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.

నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేయడం ద్వారా దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఈ మధ్య కాలంలో బెల్లంపల్లి లో జరిగిన ఏటీఎం చోరీ కేసులో దొంగలు నెంబర్ లేని వాహనాన్ని వినియోగించారని పోలీసులు గుర్తించి వారిని పట్టుకున్న ఘటనను గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదనే ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాత్రి 10 తరువాత అత్యవసరం ఉన్న వారు తప్ప ఎవరు అనవసరంగా బయట తిరగవద్దని హెచ్చరించారు.

రాత్రి పూట వాహనాలు తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్నట్లు వివరించారు. కొంత మంది గంజాయి అలవాటు పడి ఆ మత్తులో దాడులకు పాల్పడుతున్నట్లు, వారి మీద ప్రత్యేక నిఘా ఉందని, పాత నేరస్థుల ఇండ్లకు సైతం వెళ్లి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఎవరు కూడా నేరాలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముజురుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ పేరుతో పరేషాన్.. ఏపీకే లింక్ ఓపెన్ చేయగానే రూ.46 వేలు మాయంచ



సత్యమేవ జయతే - ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట : గత కొన్ని రోజులుగా పీఎం కిసాన్ పేరిట ఓ ఏపీకే లింక్ వస్తుండగా తెలియక ఓపెన్ చేస్తున్న పాపానికి ఖాతాలోని సొమ్ము ఖాళీ అవుతున్న ఉదంతాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. దుమాలకు చెందిన బాధితుడు పెరుమాండ్ల అంజయ్య తాను మోసపోయిన తీరును వివరించాడు. ఈ నెల 13న సాయంత్రం తనకు పరిచయం ఉన్న వ్యక్తి నుంచి తమ సంఘం గ్రూపులో పీఎం కిసాన్ ఏపీకే లింక్ వచ్చింది.

తమ సహచరులే పంపారనుకుని సదరు లింక్‌ను ఓపెన్ చేసి లింక్ అర్థం కాకపోవడంతో బ్యాక్ వచ్చి అలాగే ఉంచాడు. లింక్ ఓపెన్ కాగానే సైబర్ నేరగాళ్లు 14వ తేదీ రాత్రి 2 గంటల నుంచి 3.30 వరకు ఖాతాలో ఉన్న సొమ్ములోంచి రూ.46 వేలు దఫదఫాలుగా విత్‌డ్రా చేశారు. అంజయ్య ఉదయం లేచి తన వాట్సాప్ ఓపెన్ చేసే ప్రయత్నం చేయగా ఫోన్ పని చేయడం నిలిచిపోయి ఫోన్ వేడెక్కిపోయింది.

వెంటనే అర్థం కాక తన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతా చెక్ చేసుకునే సరికి రూ.46 వేలు ఖాళీ కాగా సదరు బ్యాంకు స్టేట్‌మెంట్ ద్వారా పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసేందుకు ప్రయత్నం చేశాడు. అక్కడ పోలీసులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని డబ్బులు ఇక రావని అన్నట్లు ఆరోపించాడు. వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసినప్పటికీ 2,3 గంటల సమయం తర్వాత రెస్పాండ్ అయి కేసు తీసుకున్నారని ఆవేదనగా తెలిపాడు.

అదే గ్రామంలో మరో బాధితుడు న్యాలకంటి సతీశ్ గతేడాది డిసెంబర్ 9న అదే తీరున లింక్ ఓపెన్ చేసిన వెంటనే రూ.96వేలు ఖాళీ చేశారని వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెల్లగా సరిగా స్పందించలేదని అన్నాడు. వెంటనే ఎస్పీ కార్యాలయంలోని పై అంతస్తులో ఉన్న సైబర్ క్రైం డిపార్ట్మెంట్‌కు వెళ్లి పిర్యాదు చేయగా వారి సహకారంతో రూ.62 వేలు రికవరీ అయినట్లు తెలిపాడు. తెలియని వారికి సరైన గైడెన్స్ పోలీసులు ఇవ్వడం లేదని దీంతో అమాయకంగా మోసమోతున్న బాధితుల సంఖ్య పెరిగిపోతున్నదని తెలిపాడు. దుమాలలో మరికొంత మంది బాధితులు ఉండొచ్చని గ్రామస్థులు తెలిపారు.

## సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉందని, పక్షపాతం లేకుండా వాస్తవాలను బయటకు తీసుకోరావాలని చేవెళ్ల పార్లమెంటరీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వార్తలాప్ మీడియా వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ... ప్రతికూల వార్తలతోనే కాకుండా సానుకూల వార్తలతో కూడా సమాజాంలో మార్పు తీసుకురావొచ్చున్నారు. రాజకీయాలను రాజకీయ నాయకులే మాట్లాతారు కాబట్టి మీడియా ప్రతి నిధులు తమ వ్యక్తిత్వాన్ని కాకుండా ప్రజల అభిప్రాయాలను, వాస్తవాలను బయటకు తీసుకురావాలని ఆయన తెలిపారు.దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, భారత ప్రభుత్వం ఈ దేశాభివృద్ధితో పాటు తెలంగాణను కూడా అభివృద్ధి చెస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా కృషి చేయాలని దీని వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ... ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా పాత్ర ఉండాలన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే విధంగా వార్తల ద్వారా సహాయ పడేందుకు మీడియా పాత్ర పోషించాలని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మీడియా వర్క్ షాప్ కు అసిస్టెంట్ కలెక్టర్ హర్షీ చౌదరి, పీఐబి డిప్యూటీ డైరెక్టర్ మానస క్రిష్ణ కాంత్, పీఐబి ఏడీజీ శృతి పాటిల్, ఎం అండ్ సిఓ శివచరన్, సిడిఏసీ ప్రాజెక్టు మేనేజర్ జగదీష్ బాబు, ఎస్బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లు విధ్యాదర్, శ్రీహరి, వికారాబాద్ జిల్లాలోని మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.









**-నాసిరకం ఆహార వంటకాలపై ఆగ్రహించిన అదనపు కలెక్టర్.**

**-హత్నూర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ.**

సత్యమేవ జయతే/హత్నూర: సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన హత్నూర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో వారి సమస్యలను, భోజనం మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాసిరకంగా ఉండడం, వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, పాఠశాల భవనం మరమ్మత్తులు చేపట్టకపోవడంపై సంక్షేమ అధికారి మోహన్ నాయక్ పై ఆగ్రహించారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన వస్తువులతో రుచికరమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు అందించే వసతులు, నాణ్యమైన విద్యను అందించాలన్నారు. వారి వెంట జిల్లా,మండల పరిషత్ అధికారి శంకర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే ఆమోదించాలి



సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : తెలంగాణ ప్రభుత్వ అసెంబ్లీ, స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదింప చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట రాములు అన్నారు. మంగళవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే ఆమోదిస్తూ దేశవ్యాప్త కులజన గణన 2025 చేపట్టాలని కోరుతూ వరంగల్ కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చి తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేశారు.

అలాగే 2025 లోనే దేశవ్యాప్త కుల జనగణన చేపట్టాలన్నారు. సర్వే ఆధారంగా బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో బీసీల వాటా బీసీలకు ఇవ్వాలనీ కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేశామని తెలిపారు. 50శాతం రిజర్వేషన్లు మించరాదనీ సుప్రీం కోర్టు తీర్పు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పేదల పేరుతో 103వ రాజ్యాంగ సవరణ చేసి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మాదిరిగానే బీసీలకు కూడా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు.బీసీలకు కేంద్ర కేబినెట్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి 20 లక్షల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని, ప్రధానమంత్రి ఆవాజ్ యోజన క్రింద బీసీలకు, దళితులకు పక్క ఇండ్ల నిర్మాణానికి రూ.10 లక్షల కేటాయించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే విధానాలను వెంటనే నిలిపివే యాలన్నారు. కార్మిక, ఉద్యోగ వ్యతిరేఖ లేబర్ కోర్టులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి వలబోజు వెంకన్న, చింతకింది కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మేడిద అశోక్, చీకటి ప్రకాష్, చంద్రశేఖరాచారి, గొడిశాల రాజు, వలబోజు కృష్ణ, పెద్దోడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల నార్త్ కెనాల్ ద్వారా సాగు నీటిని విడుదల చేయాలి

సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : ధర్మసాగర్ నార్త్ కెనాల్ ద్వారా సాగునీటిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మండల సురేందర్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా చింతగట్టు క్యాంపు కార్యాలయంలో రైతులతో కలిసి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొలాల్లో నార్లు పోసుకొని నెల రోజులు గడుస్తున్నా దేవాదుల నీళ్లు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీటి లభ్యత లేకపోవడంతో నార్లు ఎండి ముదిరి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతుల పరిస్థితి



దయనీయంగా మారిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో సమయానికి నీళ్లు వదిలే వారిని, రైతులు రోడ్డెక్కిన దాఖలాలు ఎప్పుడూ లేవన్నారు. దేవాదుల నార్త్ కెనాల్ నుండి వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గద్ద కుమారస్వామి, కొండూరి పరమేశ్వర్, నేతుల కొమురయ్య, పెట్టం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు : సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్




సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్లరాజన్న సిరిసిల్ల : భూభారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేశ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం సీసీఎల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.
ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి.. భూభారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలన్నారు.
ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్‌లైన్ విధానంలో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హైకోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాదాబైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ డీ సెక్షన్ సూపరింటెండెంట్ రామచంద్రం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం.. సహకార సంఘం ఎదుట రైతుల ధర్నా



సత్యమేవ కయతే – నిజామాబాద్ నిజామాబాద్ : పంటల సాగుకు సహకార సంఘం ద్వారా పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోటగిరి మండలం లింగాపుర్ గ్రామ రైతులు మంగళవారం కొత్తపల్లి సహకార సంఘం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి నుంచి పంట రుణాలు కావాలని అడుగుతుంటే ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని సహకార సంఘం సీఈఓ ను ప్రశ్నించారు. రైతుల సమస్యలు మీకు పట్టవా అని నిలదీశారు. కొత్తపల్లి సహకార సంఘం పరిధిలోని లింగాపూర్ గ్రామంలో సుమారు 1800 ఎకరాలు సాగు విస్తీర్ణం ఉందని, రైతుల సౌకర్యం కోసం లింగాపూర్ గ్రామంలో గోదాం నిర్మాణం చేపట్టాలని పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలో గోదాం లేకపోవడం వల్ల లింగాపూర్ నుంచి కొత్తపల్లి సొసైటీ రావాల్సి వస్తుందని, వచ్చేలోపు ఎరువులు ఉండడం లేదని రైతులు వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న కోటగిరి ఎస్సై సునీల్ సంఘటన చేరుకుని ఘటన సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్ఐ భరోసా ఇచ్చారు. దీంతో రైతులు శాంతించారు. ఈ కార్యక్రమంలో రైతులు హనుమంతు, కొండారెడ్డి,శంకర్,రవి,శేఖర్, గంగూండ తదితరులు ఉన్నారు.

## 80 ఫీట్ల రోడ్ల వెడల్పు సరికాదు : నాయుడుపేట వాసులు



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : ప్రస్తుత ఉన్నటువంటి రహదారిని 80 ఫీట్ల వెడల్పునకు విస్తరించడం సరికాదని, తద్వారా అనేకమంది నిరుపేదలు రోడ్డున పడుతారని నాయుడుపేట కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట కాలనీలో రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు మార్కింగ్ ప్రక్రియ చేపట్టారు. విషయం తెలుసుకున్న కాలనీవాసులు మార్కింగ్ ను 80 ఫీట్ల వెడల్పునకు పెట్టి ఫైనల్ చేస్తున్న క్రమంలో సిబ్బందిని అడ్డుకున్నారు. 60 ఫీట్ల వెడల్పునకు మాత్రమే రోడ్డును విస్తరించాలని, 80 ఫీట్ల వెడల్పు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. దీంతో మార్కింగ్ ప్రక్రియను అధికారులు తాత్కాలికంగా నిలిపివేసి వెళ్లిపోయారు.

– ప్రత్యామ్నాయం చూపి రోడ్డు విస్తరణ చేపట్టాలి

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనాధారం గడుపుతున్నామన్నారు. ఈ పరిస్థితుల్లో తమ ఇండ్లు పూర్తిగా కూల్చివేస్తే భార్యా పిల్లలతో రోడ్డున పడాల్సి వస్తుందన్నారు. ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే రోడ్డు విస్తరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. గతంలో 60 ఫీట్ల వెడల్పు అని చెప్పి, 80 ఫీట్లకు మార్కింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ఇబ్బందులను, ఇండ్లు కోల్పోవడం ద్వారా ఎదురయ్యే సమస్యలను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రత్యామ్నాయంపై ఎలాంటి ప్రకటన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా 80 ఫీట్ల విస్తరణకు ఒప్పుకునే ప్రసక్తి లేదని నాయుడుపేట కాలనీవాసులు తేల్చిచెప్పారు.

## డాక్టర్‌పై దాడి.. నేడు పాలమూరులో ప్రైవేట్ హాస్పిటల్స్ బంద్






సత్యమేవ జయతే – మహబూబ్ నగర్‌మహబూబ్ నగర్ : పాలమూరు జిల్లాలో ప్రైవేటు దవాఖానలు బంద్ పాటిస్తున్నాయి. వైద్యులపై దాడికి నిరసగా మంగళవారం ఓపీ సేవలతోపాటు ఎమర్జెన్సీ సేవలను కూడా నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. సోమవారం రాత్రి మహబూబ్‌నగర్ పట్టణంలోని యునైటెడ్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యం కోసం వచ్చిన ఓ గిరిజన మహిళ మృతిచెందారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె కుటుంబ సభ్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రైవేట్ హాస్పిటల్స్ అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్‌పై దాడి చేశారు. దీనికి నిరసనగా పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు హాస్పిటల్స్‌ను మూసివేయాలని, ఎలాంటి సేవలు అందించకూడదని నిర్ణయించారు.
నారాయణపేట జిల్లా బోన్‌పల్లి తండాకు చెందిన దేవమ్మ (60) మూత్రపిండాల సమస్యతో పాలమూరు జిల్లా కేంద్రంలోని యునైటెడ్ ఆసుపత్రిలో ఆదివారం చేరారు. అన్ని పరీక్షలు చేసిన వైద్యులు వెంటనే ఆపరేషన్ చేయాలని ముందుగా లక్ష రూపాయలు చెల్లించాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆ మొత్తం చెల్లించారు. సోమవారం ఉదయం కూడా మరిన్ని డబ్బులు చెల్లించాలని దవాఖాన వర్గాలు వారికి చెప్పారు. అయితే ఆమెకు బాగైన తర్వాత చెల్లిస్తామన్నారు. దీంతో దేవమ్మకు ఏమైనా తమకు సంబంధం లేదని కుటుంబ సభ్యులు సంతకాలు చేయాలని వైద్యులు సూచించారు. ఈ నేపథ్యంలో ముందు దేవమ్మ ఆరోగ్య పరిస్థితి తెలియజేయాలని, ఆ తర్వాతే డబ్బులు కడతామని, సంతకాలు కూడా చేసేది లేదని డాక్టర్లను నిలదీశారు. దీంతో దేవమ్మ మరణించినట్లు వారికి చెప్పారు.
ఆగ్రహం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు దవాఖానలో ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే దేవమ్మ మరణించిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని గిరిజన నాయకులు నిరసన తెలిపారు. దీంతో హాస్పిటల్‌కు చేరుకున్న టూ టౌన్ సీఐ ఇజాజ్, ఎస్ఐ విజయ భాస్కర్.. డాక్టర్ రామ్మోహన్‌తో కలిసి శాంతియుతంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సర్దిచెబుతున్నారు. ఈ క్రమంలో డాక్టర్ రామ్మోహన్ చెప్పులతో దాడి చేశారు. దీనికి నిరసనగా పాలమూరులో ప్రవేట్ ఆసుపత్రుల బంద్‌కు పిలుపునిచ్చారు.

## ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న భారత ప్రతిష్ఠ : ఎన్.రామచందర్‌రావు




సత్యమేవ జయతే – కోదాడ కోదాడ : ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రపంచ దేశాల్లో భారతదేశ ప్రతిష్ఠ పెరుగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు అన్నారు. మంగళవారం కోదాడ శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్య, వైద్య, రక్షణ, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో భారత్ రికార్డు స్థాయిలో అభివృద్ధి చెందుతూ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతంపై మమకారంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి పర్యటన చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధుర స్మృతులేనన్నారు.

– బీజేపీ పాలనలో దేశం స్వయం సమృద్ధి

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇతర దేశాల ఎదుట భారత్ చేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని, అయితే ఇప్పుడు బీజేపీ పాలనలో మనమే ఇతర దేశాలకు అన్ని రంగాల్లో సాయం చేస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కొవిడ్ వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు. రక్షణ రంగంలో స్వావలంభన సంపాదిస్తూనే ఇతర దేశాలకు సరఫరా చేసే స్థాయికి మన దేశం ఎదిగిందంటే అందుకు బీజేపీ ప్రభుత్వమే కారణమన్నారు. బీజేపీ నేతృత్వంలో 2047 కల్లా భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

– అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లేది

ఎన్నికల్లో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని, ఈ అంశంపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, పాండురంగారావుతో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచందర్‌రావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు, బీజేపీ నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, చల్లా శ్రీలత రెడ్డిచ అక్కిరాజు యశ్వంత్, వెంకటరామయ్య, జుట్టుకుండ సత్యనారాయణ, నూనె సులోచన, కనగాల నారాయణ, నాగాచారి, డాక్టర్ రంగాచారి, డాక్టర్ రాఘవరావు, బొలిశెట్టి కృష్ణయ్య, కిట్టు, న్యాయవాది ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు, నీల సత్యనారాయణ, పందిరి నాగిరెడ్డి, ఎం.సైదేశ్వరరావు, చెన్నకేశవరావు పాల్గొన్నారు.

– సర్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

కోదాడ నియోజకవర్గ సర్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రామచందర్‌రావును మేళతాళాలతో స్వాగతం పలికారు. సంఘం బాధ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు తుంగతుర్తి శేషగిరిరావు, సింగయ్య, సుబ్రహ్మణ్య శర్మ, నాగయ్య, సంగమేశ్వర ప్రసాద్, విద్యాసాగర్‌రావు, కొమరగిరి రంగారావు, కొండపల్లి వాసు, మహంకాళి పండు, నాగయ్య. సంఘం నాయకులు పాల్గొన్నారు.


## మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి





సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అందుకు చిన్న, చిన్న వ్యాపారాలను సాధనంగా ఎంచుకోవాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, సంస్థల ఏర్పాటుపై స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు నల్లగొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం, బ్యాంక్‌లు చేయూత నిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారి కంటే వ్యాపారాలు నిర్వహిస్తున్న వారే ఎక్కువ మందికి సహాయం అందించవచ్చని తెలిపారు. అంతేకాక ఎక్కువ మందికి ఉపాధి సైతం కల్పించవచ్చని చెప్పారు.
ఎంఎస్ఎంఈ ద్వారా అనేక రకాల వ్యాపారాలను నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ముద్రా లోన్లు, పీఎంఈజీపీ కింద వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేతి వృత్తులు, చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం సైతం ఆర్థిక సహాయంతో పాటు, శిక్షణ కార్యక్రమాలను ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

## విద్యార్థుల భోజనం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్ ఇలా త్రిపాఠి



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నల్లగొండ జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం గుర్రంపోడ్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిని, డైనింగ్, పాఠశాల ఆవరణలో పరిశ్రుభతను పరిశీలించారు. పదో తరగతి గదిలోకి వెళ్లి గణితంపై విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. శ్రేడులు, భిన్నాలు తదితర గణిత అంశాలపై బోర్డుపై లెక్కలు వేసి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు.
అంతకుముందు కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వం ఇటీవల భవిత కేంద్రాలకు పంపిణీ చేసిన ఆట వస్తువులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతిపై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించి దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, డీఈఓ భిక్షపతి, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పి.మంజుల, మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి, ఎంఈఓ యాదగిరి, డీఈ పరమేశ్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక విజయశ్రీ, ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.

## హెచ్‌సీఏను పూర్తిగా రద్దు చేయాలి :

## తాళ్లపెల్లి జైపాల్



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)లో రూ.171 కోట్ల అవినీతి జరిగిందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్(టీసీఏ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి జైపాల్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2021 జులై 11న బీసీసీఐ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్–హెచ్‌సీఏ మధ్య భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అయితే ఆ ఆదేశాన్ని హెచ్‌సీఏ ఇప్పటికీ అవలంభించకుండా చట్టవ్యతిరేకంగా పూర్తిగా విస్మరించిందన్నారు.

హెచ్‌సీఏలో అవినీతి, ఆర్థిక కుంభకోణాలు కొత్త విషయాలు కావు, ప్రతి సంవత్సరం బీసీసీఐ రూ70 నుంచి రూ.80 కోట్ల వరకు నిధులను క్రికెట్, మౌలిక వసతుల అభివృద్ధికి మంజూరు చేస్తుంది. కానీ 15 సంవత్సరాల్లో తెలంగాణలో ఎక్కడా అభివృద్ధి కనిపించడంలేదన్నారు. కేవలం గత 2 సంవత్సరాల్లో బీసీసీఐ రూ.171 కోట్లు మంజూరు చేసినా హైదరాబాద్ నగరంగానీ, రాష్ట్రవ్యాప్తంగా గానీ అభివృద్ధికి కనీస ప్రయత్నం జరగలేదు. అయినప్పటికీ హెచ్‌సీఏ ఖాతాలను ఎటువంటి సమగ్ర నిర్ధారణ లేకుండానే ఆమోదిస్తున్నారన్నారు.

బీసీసీఐ మాత్రం హెచ్‌సీఏ రికార్డులను పరిశీలించకుండానే నిధులు విడుదల చేస్తుందని, ఈ నేపథ్యంలో టీం సెలక్షన్‌లో అవినీతి, కమీషన్లు, హైకోర్టు ఆదేశాల ఉల్లంఘన, సుప్రీంకోర్టు నియమించిన కమిటీ సిఫారసుల విస్మరణ వంటి విషయాలు కొనసాగుతున్నాయి. బీసీసీఐ నిధులను వ్యక్తిగత లాభాల కోసం మళ్లించడం కూడా అదేవిధంగా సాగుతోందని జైపాల్ ఆరోపించారు. క్రికెట్ అభివృద్ధికి పారదర్శకమైన కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని జైపాల్ కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి.. కలెక్టర్ ఆదేశాలు



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ ఆదేశించారు. మంగళవారం ధరూర్ మండలంలోని ఉప్పేరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం %-% ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బంది హాజరు రిజిస్టర్, ప్రసవాల రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి రిజిస్టరులో సక్రమంగా పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రికి ప్రతి రోజు రోగులు ఎంతమంది వస్తున్నారు, ఇన్ పేషంట్స్ వివరాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని, విధుల్లో సమయపాలన కచ్చితంగా పాటించాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించి, గర్భిణుల నార్మల్ ప్రసవాలు నిర్వహించి, ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఆదేశించారు. ప్రతి గర్భిణి ప్రసవ తేదీకి అనుగుణంగా డెలివరీ క్యాలెండర్‌ను ఖచ్చితంగా రూపొందించి, అవసరమైన వైద్య సదుపాయాలు సమయానికి అందించాలని అన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఈ ప్రాంతానికి ఒక అంబులెన్స్‌ను త్వరితగతిన కేటాయిస్తామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఫార్మసిస్టు మందుల నిల్వలను జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. టీకాలు ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం సమయానికి వేయాలని సూచించారు. ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడం కోసం ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, డాక్టర్లు రాజు, కృష్ణవేణి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేనమామనంటూ బాలికను తీసుకెళ్లాడు.. కానీ వారం రోజులైనా స్కూల్‌కు రాని బాలిక



సత్యమేవ జయతే –చేగుంట చేగుంట : కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పాఠశాలకు హజరు కాకపోవడంతో చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. చేగుంట కస్తూర్బాపాఠశాలలో విద్యార్థిని అదృశ్యం ఆలస్యంగా వెలుగులోకి రాగా.. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పరిశీలించారు. కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ చదవడానికి వచ్చిన 16 సంవత్సరాల బాలిక గత వారం రోజులుగా రాకపోవడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం హంగ్రీ గ్రామానికి చెందిన 16 సంవత్సరాల బాలికకు తండ్రి లేకపోవడం, తల్లికి మతిస్థిమితం లేకపోవడంతో ఆ బాలికను పెద్దమ్మ, మేనమామలు చేగుంట కస్తూర్బా పాఠశాలలో చేర్పించారు. చేర్పించిన నాలుగు రోజులకు బాలిక మేనమామనంటూ వచ్చి ఒక వ్యక్తి బాలికను తీసుకెళ్లాడు. ఈ నెల 7వ తేదీన బాలికను తీసుకెళ్లగా.. వారం రోజులు గడిచిన బాలిక ఆచూకీ లేకపోవడంతో, మిస్టరీగా మారింది.ఇట్టి విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి, ఉపాధ్యాయులతో కలిసి చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడంతోపాటు జిల్లా విద్యాశాఖ అధికారులు సమాచారం ఇచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌లను సోమవారం పాఠశాలకు చేరుకొని బాలిక అదృశ్యంపై సబ్బందితో చర్చించారు.చేగుంట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా దర్యాప్తులో ఉన్నట్లు తెలిసింది.ఇట్టి విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవాణితో మాట్లాడగా బాలికలకు సంబంధించి వారి తల్లిదండ్రుల అనుమతి ఉంటేనే పంపిచడం జరుగుతుందని, బాలిక తల్లితో ఫోన్‌లో మాట్లాడిన తరువాత బాలికను పంపించడం జరిగిందని శ్రీవాణి తెలిపారు.

# ప్రభుత్వపాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి



సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : ప్రభుత్వ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి విద్యావేత్తలు, దాతలు సహాయ సహకారాలు అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని చిన్న, పెద్ద హరిజనగడ్డలతోపాటు ప్రాథమిక, పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ ప్రతాపరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్‌తో కలిసి నోట్‌బుక్స్, బ్యాగులు, వాటర్ బాటిల్స్, పెన్ను పెన్సిళ్లు ఆయన చేతుల మీదుగా అందించారు. వీటిని అమెరికా దేశ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వ్యక్తిగత వైద్యుడు మన్నే ఉపేందర్ తమ సొంత డబ్బులతో అందించారు.ఉపేందర్ పాపన్నపేట ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి అవడం గమనార్హం. ఉపేందర్ మండల వ్యాప్తంగా విద్యార్థుల అభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ వివిధ వస్తువులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా డీఈవో ఉపేందర్ సేవలను ప్రశంసించారు. అనంతరం పాపన్నపేట ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మంగ నరసింహులు రూపొందించిన పాఠ్య ప్రణాళికలను ఆయన చేతులమీదుగా విడుదల చేశారు.అనంతరం పాఠశాల రికార్డులను, ఉపాధ్యాయుల అటెండర్స్ రిజిస్టర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ పనితీరును అభినందించారు ఆయన వెంట ఉపాధ్యాయులు అంజా గౌడ్ ,నాగరాజు రమేష్ ,సుభాష్ తదితరులున్నారు.

# దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలు,దాడులని ఆపివేయాలి

### వికారాబాద్ జిల్లాస్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులలో

### డి వై ఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్



వికారాబాద్:భారత రాజ్యాంగంలో సెక్యులరిజం సోషలిజం పదాలు రాజ్యాంగ మూల స్తంభాలేనని,ఆ పదాలను తొలగించాలని ఆర్‌ఎస్‌ఎస్ నేత దత్తాత్రేయ హెూసభలే వ్యాఖ్యానించడం దేశ ప్రజలందరినీ అవమానించినట్లేనని,సోషలిస్ట్ సెక్యులర్ పదాలను తొలగించాలని ప్రయత్నిస్తే ఊరుకోబోమనీ,రాజ్యాంగం రద్దుకు ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి కుట్రలు చేస్తున్నాయని ఆ కుట్రలను నేటితరం ఐక్యంగా ప్రతిఘటించాలని డి వై ఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపునిచ్చారుమంగళవారం వికారాబాద్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రెండవ రోజు కేవీపీఎస్ వికారాబాద్ జిల్లా స్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ క్లాసులకు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.మతం, మతోన్మాదం అనే అంశం

డి వై ఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ క్లాసు బోధించారు ఆయనలిమాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపైన క్రూరమైన దౌర్జన్యాలు,దాడులు పెరిగిపోతున్నాయని

ఈ అమానవీయ సంఘటనలతో దేశం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. రాజ్యాంగంలోనీ సెక్యులరిజం సోషలిజం అనే పదాలు తొలగించాలని వ్యాఖ్యానించడం, రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలలో అంతర్భాగమని చెప్పారు.ఆర్‌ఎస్‌ఎస్ మూల సిద్ధాంతంలో భారత రాజ్యాంగం విదేశాల నుంచి దిగుమతి చేయబడిందని తమ ప్రాచీన భారత రాజ్యాంగం అంటే మనుస్మృతి చాతుర్వర్ణ వ్యవస్థ అని ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి భావిస్తుందన్నారు.తద్వారా మనుషుల మధ్య అంతరాలు కులాల వారీగా హెచ్చుతగ్గులు మహిళల అణిచివేత వంటి అమానుష చర్యలు అమలుచేయాలనుకుంటుందన్నారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను లేకుండా చేసి మత రాజ్యాంగ మార్చాలని కుట్ర చేస్తుందన్నారు. సెక్యులరిజం,సోషలిజం అనే పదాలు రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్నాయని చెప్పారు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులేనని అర్దీక అంతరాలు తొలగించాలని ఉందని అదే సోషలిజం అని చెప్పారు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 25 ప్రకారంగా మతం వ్యక్తిగత విశ్వాసమని మతాన్ని దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని అది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు కానీ ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి ప్రతిరోజు మత విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు.

ఈ తరుణంలో సెక్యులర్, ప్రజాస్వామిక విలువలను కాపాడాలన్నారు.దేశ సమైక్యత సమగ్రతల కోసం నేటి యువతరం రాజ్యాంగ రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాలో ఇద్దరు దళిత యువకులు ఆవు దూడలను తీసుకెళ్తుండగా గోరక్షక దళాల ముసుగులో ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద గో గుండాలు అమానవీయ చర్యలకు ఒడిగట్టారని అన్నారు.అరగుండు కొట్టించి బలవంతంగా మురుగునీటిలో ముంచి మోకాళ్లపై ఊరిలో నడిపించడం గడ్డి తినిపించడం వంటి చిత్రహింసల పాలు చేశారని చెప్పారు.గోరక్షక దళాలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నాయని చట్టాన్ని చేతుల్లోకితీసుకుంటున్నాయని,గోరక్షక దళాలను తక్షణమే నిషేధించాలన్నారు.ఆ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోరక్షక దళాలు ఆర్‌ఎస్‌ఎస్ ప్రోత్సాహంతోనే ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని అన్నారు.78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత మధ్యయుగాల కాలంనాటి శిక్షలను ఇంకా ఈ దేశం భరించాలా? అని ప్రశ్నించారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో అట్టడుగు వర్గాలపై జరుగుతున్న ఈ అమానవీయ సంఘటనలను అందరూ ఐక్యంగా ఖండించాలన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా కేంద్ర బిజెపి సర్కార్ సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదన్నారు రాజ్యాంగ హక్కులు కాలరాసే విధంగా బిజెపి మనువాద విధానాలు ఉన్నాయని చెప్పారు.రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ నేటి సామాజిక శక్తులకు కర్తవ్యం అని పిలుపునిచ్చరు. ఈ క్లాసులలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి సురేష్,జోగు లాలయ్య,సుదర్శన్,శ్రీనివాస్ నాయక్,బలరాం లక్ష్మప్ప,ప్రవీణ్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వీర్లపల్లి లో స్టేషన్ నిర్మాణం చేయండి బీదర్ రైలు ఆపండి డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య.



సత్యమేవ జయతే మోమిన్ పెట్ :సామాజిక కార్యకర్త వికారాబాద్ మర్పల్లి మర్పల్లి మండలంలో వీర్లపల్లి గ్రామానికి రైల్వే స్టేషన్ నిర్మాణం చేయండి అని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావుకి వినతి పత్రం ఇచ్చారు మర్పల్లి మండలంలో వీర్లపల్లి గ్రామం కొట్టిల్లు ఆ ప్రాంతంలో రైల్వే స్టేషన్ నిర్మాణం చేయండి అని అదేవిధంగా లోకల్ ట్రైన్స్ ఆపాలి అని ఎంపీలకు ఎమ్మెల్యేలకు మంత్రులకు పలు మాలరు వినతి పత్రం ఇచ్చారు విర్లపల్లి గ్రామము సిరిపురం కోతలాపురము సైదలిపురం కోటమ్మర్పల్లి ఎనికె పల్లి నర్సాపూర్ కే సారము చీటంపల్లి ఆయా గ్రామాలు మర్పల్లి బంటారము మోమిన్ పెట్ మండలాలకి ఎంతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఎక్కువగా వ్యవసాయదారులు ఉన్నారు కాబట్టి పండించినటువంటి పంటలని లేదా కూరగాయలని ట్రైన్ లో కొంత జహీరాబాద్ గానీ లేదా హైదరాబాదు వికారాబాద్ నగరాలకు వెళ్లి వారు పండించిన పంటని అమ్ముకోవడానికి సులువుగా ఉంటుంది ఉద్యోగస్తులకు సౌకర్యం మంచి ఉంటుంది. అదేవిధంగా చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు వారి విద్యకు ఎక్కడ ఆటంకం లేకుండా జహీరాబాద్ ప్రాంతము లేదా వికారాబాద్ ప్రాంతం లేదా హైదరాబాద్ ప్రాంతంలో ఎడ్యుకేషన్ చదువుకోవడానికి మంచి అవకాశం ఉంటుంది ట్రెండ్ సౌకర్యం చేస్తే తక్కువ ఛార్జి తక్కువ సమయంలో ఆయా పట్టణాలకు క్షేమంగా చేరుకోవచ్చు ముఖ్యంగా మహిళలకు మంచి సుఖాంతమైనటువంటి ప్రయాణం ఉంటుంది ట్రైన్స్ సౌకర్యం కల్పిస్తే అనేక రకాలుగా ఆయా గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందవచ్చు. మరముల గ్రామీణాలకు మంచి ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి వారి దృష్టికి తీసుకు వెళ్లడం వల్ల వారు సానుకూలంగా స్పందించి నా ప్రయత్నం నేను చేస్తాను సెంట్రల్ రైల్వే మినిస్టర్ తో నేను మాట్లాడుతాను అని వారు తెలియపరిచారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా సానుకూలంగా స్పందించారు. మెంబర్ అఫ్ పార్లమెంట్ సభ్యులు డిప్యూటీ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గతంలో వారికి తెలియపరచడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించారు తప్పకుండా రైల్వే స్టేషన్ నిర్మాణం చేయించి ఆ ప్రాంతంలో రైలు ఆగడానికి నా ప్రయత్నం నా వంతు నేను కృషి చేస్తానని వారు తెలియపరిచారు. ఏది ఏమైనా మర్పల్లి ప్రాంతంలో ఉన్న వీర్లపల్లి గ్రామంలో రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగి అక్కడ లోకల్ ట్రైన్స్ ఆగితే ఎంతోమందికి ప్రయోజనంగా ఉంటుందని పలువురు నోట అదే మాట అంటున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రేణుక మాత బోనాల ఊరేగింపు

### -ముఖ్యఅతిధిగా టీపిసిసి వైస్ ప్రసిడెంట్ పట్లోళ్ల సంగమేశ్వర్ పాల్గొన్నారు

### ౧-బోనం సమర్పించి మొకులు చెల్లించుకున్న గౌడ సంఘము సభ్యులు



సత్యమేవ జయతే:వట్పల్లి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వేల్లి గ్రామం లో శ్రీ రేణుక మాతకుఆషాడ మాసం పురస్కరించుకొని ఉన్నటువంటి పండుగను గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, దీప దూప నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడపడుచులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి మొకులు తీర్చుకున్నారు. డప్పు చప్పుళ్లతో బోనాలు నెత్తిన పెట్టుకొని కాలినడకన శ్రీ రేణుక మాత ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్ళు శివసత్తుల పూనకాలతో పండుగ సందడి హెూరెత్తింది.

టీపిసిసి వైస్ ప్రసిడెంట్ మాట్లాడుతూ.ఆషాడ మాసం పురస్కరించుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని,

వానలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి ఇంటా పసిడిసిరులు కురవాలని ఆ అమ్మవారికి వేడుకున్నట్టు తెలిపారు.. అనంతరం తీర్థ ప్రసాద నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ,మాజీ ఉపసర్పంచ్ బస్వరాజు, విద్య కమిటీ చైర్మన్ చిన్న నర్సిములు,కాలాలి సతీష్ గౌడ్, తుల్జరం గౌడ్, రమేష్ గౌడ్, కాలాలి నర్సింహా గౌడ్, మంగలి వీరయ్య, రేగోటి నరేష్, గౌడ్ సంఘము సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలు,దాడులని ఆపివేయాలి

### కారాబాద్ జిల్లాస్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులలో

### డి వై ఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్



వికారాబాద్:భారత రాజ్యాంగంలో సెక్యులరిజం సోషలిజం పదాలు రాజ్యాంగ మూల స్తంభాలేనని,ఆ పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హొసభలే వ్యాఖ్యానించడం దేశ ప్రజలందరినీ అవమానించినట్లేనని,సోషలిస్ట్ సెక్యులర్ పదాలను తొలగించాలని ప్రయత్నిస్తే ఊరుకోబోమనీ,రాజ్యాంగం రద్దుకు ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలు చేస్తున్నాయని ఆ కుట్రలను నేటితరం ఐక్యంగా ప్రతిఘటించాలని డి వై ఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపునిచ్చారు

మంగళవారం వికారాబాద్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రెండవ రోజు కేవీపీఎస్ వికారాబాద్ జిల్లా స్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ క్లాసులకు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.మతం, మతోన్మాదం అనే అంశం

డి వై ఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ క్లాసు బోధించారు ఆయనలిమాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపైన క్రూరమైన దౌర్జన్యాలు,దాడులు పెరిగిపోతున్నాయని

ఈ అమానవీయ సంఘటనలతో దేశం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. రాజ్యాంగంలోనీ సెక్యులరిజం సోషలిజం అనే పదాలు తొలగించాలని వ్యాఖ్యానించడం, రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలలో అంతర్భాగమని చెప్పారు.ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో భారత రాజ్యాంగం విదేశాల నుంచి దిగుమతి చేయబడిందని తమ ప్రాచీన భారత రాజ్యాంగం అంటే మనుస్మృతి చాతుర్వర్ణ వ్యవస్థ అని ఆర్ఎస్ఎస్ బిజెపి భావిస్తుందన్నారు.తద్వారా మనుషుల మధ్య అంతరాలు కులాల వారీగా హెచ్చుతగ్గులు మహిళల అణిచివేత వంటి అమానుష చర్యలు అమలుచేయాలనుకుంటుందన్నారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను లేకుండా చేసి మత రాజ్యాంగ మార్చాలని కుట్ర చేస్తుందన్నారు. సెక్యులరిజం,సోషలిజం అనే పదాలు రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్నాయని చెప్పారు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులేనని అర్ధిక అంతరాలు తొలగించాలని ఉందని అదే సోషలిజం అని చెప్పారు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 25 ప్రకారంగా మతం వ్యక్తిగత విశ్వాసమని మతాన్ని దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని అది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు కానీ ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రతిరోజు మత విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు.

ఈ తరుణంలో సెక్యులర్, ప్రజాస్వామిక విలువలను కాపాడాలన్నారు.దేశ సమైక్యత సమగ్రతల కోసం నేటి యువతరం రాజ్యాంగ రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాలో ఇద్దరు దళిత యువకులు ఆవు దూడలను తీసుకెళ్తుండగా గోరక్షక దళాల ముసుగులో ఆర్ఎస్ఎస్ మతోన్మాద గో గుండాలు అమానవీయ చర్యలకు ఒడిగట్టారని అన్నారు.అరగుండు కొట్టించి బలవంతంగా మురుగునీటిలో ముంచి మోకాళ్లపై ఊరిలో నడిపించడం గడ్డి తినిపించడం వంటి చిత్రహింసల పాలు చేశారని చెప్పారు.గోరక్షక దళాలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నాయని చట్టాన్ని చేతుల్లోకితీసుకుంటున్నాయని,గోరక్షక దళాలను తక్షణమే నిషేధించాలన్నారు.ఆ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోరక్షక దళాలు ఆర్ఎస్ఎస్ ప్రోత్బలంతోనే ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారని అన్నారు.78 ఏళ్ల స్వాతంత్రం తర్వాత మధ్యయుగాల కాలంనాటి శిక్షలను ఇంకా ఈ దేశం భరించాలా? అని ప్రశ్నించారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో అట్టడుగు వర్గాలపై జరుగుతున్న ఈ అమానవీయ సంఘటనలను అందరూ ఐక్యంగా ఖండించాలన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా కేంద్ర బిజెపి సర్కార్ సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదన్నారు రాజ్యాంగ హక్కులు కాలరాసే విధంగా బిజెపి మనువాద విధానాలు ఉన్నాయని చెప్పారు.రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ నేటి సామాజిక శక్తులకు కర్తవ్యం అని పిలుపునిచ్చరు. ఈ క్లాసులలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి సురేష్,జోగు లాలయ్య,సుదర్శన్,శ్రీనివాస్ నాయక్,బలరాం లక్ష్మప్ప,ప్రవీణ్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచేవరకు పోరాటం ఆగస్టు 13న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలి.. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ. పిలుపు......







.... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వికారాబాద్ పట్టణంలో సత్యభారతి ఫంక్షన్ హాల్లో, వృద్ధులు వితంతువులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళల సభలో, వికలాంగుల పెన్షన్ 6000 కు మరియు వృద్ధులు వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచాలని కండరాల బలహీనత తో బాధపడుతున్న వారికి పదిహేను వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ నగరంలో జరగబోయే మహాధర్నను విజయవంతం చేసుకోవడంలో భాగంగా నేడు స్థానిక వికారాబాద్ పట్టణంలో సన్నాక సదస్సు కు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకంటే ముందు వికలాంగుల పెన్షన్ను 6000 పెంచుతామని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికుల పెన్షన్ 2000 నుండి 4000 పెంచుతామని అదేవిధంగా కండరాలతో బాధపడుతున్న వారికి పదిహేను వేల పెన్షన్ ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 20 నెలలు గడిచిన బడ్జెట్ లేదని, నిధులు లేవని, సాకులు చెబుతూ తప్పించుకుంటున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎవరికి అవసరం లేని అందాల పోటీ నిర్వహించడానికి నిధులు ఉంటాయి!, వగైరా కార్యక్రమాలకు నిధులు ఉంటాయి కానీ... చేయిత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా మూడు నాలుగు సంవత్సరాల నుండి భర్తలు చనిపోయిన వితంతువులకు వృద్ధులకు కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఇంకను దాటవేస్తుంది. దాదాపుగా వారికి ఇవ్వాల్సిన 20వేల కోట్ల రూపాయలు విలువ చేసే పెన్షన్లను ఇవ్వకుండా తప్పించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న సందర్భంగా %వీ=ూా% కచ్చితంగా వారందరినీ కూడగట్టుకొని ఆగస్టు 13న లక్షలాది మందితో మహా ధర్నా ప్రదర్శనను నిర్వహించి ప్రభుత్వ మెడలు వంచి అర్హులందరికీ పెన్షన్ సాధించి పెడతామని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు. తెలియజేయడం జరిగింది. గతంలో బియ్యం పథకం కోసం నాలుగు కిలోల నుండి ప్రతి మనిషికి ఆరు కిలోలు వచ్చే విధంగా ఉద్యమించిన ఘనత ఎమ్మార్పీఎస్ ది అదే విధంగా గతంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్స్ ఉద్యమించి పెంచినవే అని గుర్తు చేస్తూ కచ్చితంగా చేయూత పెన్షన్ల పెంపుదల కొత్త పెన్షన్లు మూడు సంవత్సరాలు నుంచి పెండింగ్ ఉన్న వాటిని సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ, జిల్లా ఇన్చార్జి ప్రశాంత్ మాదిగ,వికలాంగుల జిల్లా అధ్యక్షులు శ్యాంప్రసాద్, చేయూత పెన్షన్ల జిల్లా కమిటీ అధ్యక్షురాలు మంజుల,మహిళా నాయకురాలు పద్మమ్మ పుష్ప, సునీత, ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ భయం ఉంది మమ్ములను కాపాడండి..



## భూస్వాముల నుండి రైతుల ప్రాణాలకు రక్షణ కరువు,



సత్య మేవ జయతే.వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మండలోని సిద్దులూర్ పాయగా సర్వేనెబర్ 176 సుమారు 50 మంది మంది రైతులు మాకు ప్రభుత్వ భూమి ఉంది అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు , మాకు 1979 నుండి పట్టా పాస్ బుక్కులు ఉన్నాయి, మా తాతల నుండి మేము సాగు చేసుకుంటున్నాము మాకు తెలవకుండాలే మా భూమిలో జెసి పెట్టి కంది పంటను నాశనం చేశారు, కొట్టాలగూడెం రైతులు జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేసిన , ఎవ్వరికి ఫిర్యాదు చేసిన మేము భయపడిదే లేదు , ఎందుకంటే మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికారులు మాచేతులేని ఉన్నారని, రైతులను బెదిరింపులకు పాల్ పడుతున్నారు, తహసీల్దార్ ఆఫీస్ లో నేను తలుసుకుంటే రికార్డుల నుండి నీ పేరు తీసివేస్తానని పడియాల నరసింహులు బెదిరించడం జరిగింది, కొటలగూడ గ్రామ రైతులు భూమే మాకు జీవన ఆధారం అంటూ మేము భూమిని నమ్ముకుని బతుకుతున్నాము అధికారులు ఎప్పటికైనా మాకు ప్రాణ భయం ఉంది, హైదరాబాద్ కు చెందిన సుందరి, జగన్ మోహన్ రావు, మాధవి , అరవింద్, సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మరియు, కొట్టాలగూడెం మాజీ సర్పంచ్, రాముల నాయక్, కాంగ్రెస్ పార్టీ, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మూడవత్ రమేష్, మా రైతులకు ప్రాణభయం ఉంది, మమ్ములను ఫోను చేసి బెదిరిస్తున్నాడు, మాకు భూమి జీవన ఆధారం అంటున్న, రైతులు, ఇప్పటికైనా అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని కొట్టలగూడ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, నరహరి నాయక్, పరశురాం, పి నరసింహులు, పి ఆనందం, పి శంకరయ్య, డి శ్రీకాంత్, రమేష్, నాగమణి, వడ్డే అంజయ్య, మూడవత సుబ్యా, మహేష్ కుమార్, అశోకు మీసాల మల్లేశం లో వడ్డే నర్సింలు పగిడాల బాలరాజు వి ప్రవీణ్ కె రవి డి వాల్ , కే నరేష్ నస్కంటి జయమ్మ, మనీ బాయ్ రాంబాయి కవిత, బుచ్చి బాయ్, మమత వి అనంతమ్మ పి సత్తమ్మ, పీ లక్ష్మి పి యాదయ్య డి. నరేష్, డి శ్రీకాంత్ పి వెంకటయ్య పి నర్సింహులు బాలరాజు, భాయ్, ఎం లచ్చయ్య, తదిరులు పాల్గొన్నారు,.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న శ్రీ చైతన్య స్కూల్ బిల్డింగ్ పైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన పిడిఎస్యు, పిఓడబ్లు నాయకులు.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ లో చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి వై గీత మరియు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల ఎన్నేపల్లి యందు కొనసాగుతున్న స్థలంలో భవన నిర్మాణం కొరకు అనుమతులు తీసుకొని పాఠశాల కొరకు కమర్షియల్ నిర్మాణం చేయడం జరిగింది ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి అక్రమంగా చేపట్టిన కమర్షియల్ నిర్మాణం పైన మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా నిర్మాణం చేసినటువంటి బిల్డింగులు వెంటనే కూల్చివేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేయిళ్లలో ఫీజులు వసూలు చేస్తూ లక్షల్లో లాభాలు అర్జిస్తూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం చేకూర్చే విధంగా తప్పుడు పద్ధతులలో బిల్డింగ్ అనుమతులు తీసుకొని ప్రభుత్వానికి మోసం చేసినటువంటి శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల భవన నిర్మాణం పైన అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు, బుజ్జి శ్రీకాంత్, అశోక్ పాల్గొన్నారు..

### రఘువీరారెడ్డి పై చేసిన ఆరోపణలు తగవు

### - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి రాజశేఖర్ ఆవుటి..



సత్య మేవ జయతే వికారాబాద్, జిల్లా:...ాంగ్రెస్ పార్టీ నేతల మీద తప్పు ఆరోపణలు చేస్తే చట్ట పరమైన , న్యాయ పరమైన చర్యలు తప్పవనీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి రాజశేఖర్ ఆవుటి అన్నారు.మంగళవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...వికారాబాద్ లోని ఓ సోషల్ మీడియా ఛానల్ కి ఇచ్చిన ప్రకటనలో బాగంగా ముఖ్యమంత్రి పేరును బద్నాం చెయ్యడానికి మాట్లడిన మాటలు తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.గౌరవ స్పీకర్ దృష్టికి తీసుకువెళ్లి నిజ నిజాలు నిగ్గుతేల్చి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల రఘువీరా రెడ్డి పై అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తుల మీద....పరువునష్టము కేసును ఫైల్ చేయడం కూడ జరుగుతుందని హెచ్చరించారు.సర్పన్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కాంగ్రెస్ నాయకుల పై చేసిన నిరాధారమైన ఆరోపణలను ఖండిస్తున్నా. అంతారం నుండి మోమిన్ కలాన్ రోడ్డు మంజూరైన సందర్భంగా రోడ్డు పనుల నిమిత్తం అంతారంలోని సర్వే నంబర్ 32 లో 1.16 గుంటలు ప్రభుత్వ భూమిలో కాంట్రాక్టర్లు మట్టి తరలిస్తున్నారు. ఆ కాంట్రాక్ట్ రోడ్డు పనికి, కాంగ్రెస్ నాయకుడు రఘువీరా రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు.

### తెలంగాణ ఉద్యమంలా బీసీల ఉద్యమం రావాలి



సత్యమేవ జయతే - కాచిగూడ కాచిగూడ : తెలంగాణ ఉద్యమంలా బీసీ ఉద్యమం వచ్చినప్పుడే బీసీల బతుకులు మారుతాయని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్ర చారి అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, రచయిత జూలూరి గౌరీశంకర్ రచించిన బహుజనగణమన పుస్తకాన్ని మంగళవారం రవీంద్ర చారి ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద ఆవిష్కరించారు.

అనంతరం అడ్లూరి రవీంద్ర చారి మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికారులు అవుతారని వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానంలో ముందే చెప్పారని ఆయన గుర్తు చేశారు. బీసీలు పాలితులు కాదని, పాలకులుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘువీర్, మహారాజా రవీంద్రచారి, పీఎన్ చారి, సంకోజు రాఘవేందర్, జితేందర్, భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారసింగ్ నాయక్.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా మాజీ జడ్పీటీసీ ధార సింగ్ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా నేడు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారసింగ్ నాయక్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల్లో తన ఫోన్ ట్యాప్ అయిందని పోలీసులు నిర్ధారణ చేసి కేసు వ్యవహారానికి సంబంధించిన పలు విషయాలు అడిగినట్లు వెల్లడించారు. కేసు విచారణ భాగంగా ఎప్పుడు పిలిచిన పోలీసులకు సహకరిస్తానని తెలిపారు.

సత్యమేవ జయతే



## బనకచర్లపై చర్చ అనుచితం.. ఏపీకి షాక్ ఇచ్చిన తెలంగాణ



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం షాకిచ్చింది. బనకచర్లపై చర్చించే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ నెల 16న ఢిల్లీలో కేంద్ర మంత్రి సమక్షంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగిల్ ఎజెండా ఇచ్చిన విషయం తెలసిందే. ఈ నేపథ్యం బనకచర్ల అజెండాపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎలాంటి అనుమతులు లేని బనకచర్లపై సీఎంల సమావేశంలో చర్చించాల్సిన అవసరం లేదని పేర్కొంది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు, పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయ హెూదాను అజెండాగా ప్రతిపాదించింది.

ఇప్పటికే కృష్ణాపై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు, నీటి కేటాయింపులు, గతంలో కేంద్రం ఇచ్చిన హామీ ప్రకారం పాలమూరు, డిండి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించడం, తుమ్మడిహెట్టి వద్ద నిర్మించిన ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీల నీటి కేటాయింపుతో పాటు ఏబీఐపీ సాయం, ఇచ్చంపల్లి వద్ద 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మాణం తదితర అంశాలతో ఇప్పటికే ఎజెండాను పంపించింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల ఎజెండాపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మంగళవారం ఉదయం కేంద్రానికి మరో లేఖ రాసింది.

బుధవారం జరుగనున్న సమావేశంలో బనకచర్లపై చర్చించాల్సిన అవసరం లేదని అందులో స్పష్టం చేసింది. బనకచర్లపై జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, ఈఏసీ తీవ్ర అభ్యంతరాలు తెలిపాయని, ఇప్పటివరకు ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవంటూ పూర్తి వివరాలను లేఖలో ప్రస్తావించింది. అందుకే చట్టాలను, ట్రిబ్యునల్ తీర్పులన్నీ ఉల్లంఘించే బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించాల్సిన అవసరం లేదని ఉటంకించింది. గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని వెల్లడించింది. ఇలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తాయని పేర్కొంది.

## వరి నాట్లు వేసుకునేదెట్లా..?




సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : కాలం నెత్తిమీదికి వచ్చినా వరుణుడి కటాక్షం లేకపోవడంతో వరి నాట్లు వేసుకునేది ఎట్లా, పంటలు పండించేది ఎట్లా అని ఖమ్మం రూరల్ మండల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. సాధారణంగా మండలంలోని మైదాన ప్రాంత గ్రామాల రైతులు జులై అర్ధ మాసంలో వరి నాట్ల పనులు జోరుగా సాగిస్తుంటారు. ఇప్పటికే మండలంలోని చింతపల్లి, కొండాపురం, ఆరెకోడు, ఎంబి పాలెం, మంగళగూడెం, కస్నాతండా, కాచిరాజుగూడెం, తీర్థాల తదితర గ్రామాల రైతులు వరి నారుమడులు పోసుకుని పొలాలు దమ్ము చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.

పోసుకున్న వరి నారుమల్లు ఈతకు రావటంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. పోసుకున్న వరి నారు మడులకు సాగునీరు అందించడమే గగనమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నిత్యం పంట పొలాల వద్దకు వచ్చి ఆకాశం వైపు చూడడం అన్నదాతల వంతయింది. ఎలగటి పునాస పంటలను సాగు చేసుకున్న రైతులు వాటిని కాపాడుకునేందుకు అపర భగీరథ ప్రయత్నం చేస్తున్నారు.

అప్పుడప్పుడు కురుస్తున్న కొద్దిపాటి జల్లుల సహాయంతో పత్తి చేలలో పాటు చేస్తున్నారు. సకాలంలో వరి నాట్లు పడితేనే ఆశించిన దిగుబడులు వస్తాయని, ఆలస్యంగా వారి పొలాలు సాగుచేస్తే చీడపీడల ఇబ్బంది తప్పదని రైతులు వాపోతున్నారు. మరో వారం, పది రోజుల్లో వరి నాట్లు పడితేనే బయట పడతామని, లేకపోతే మరోమారు స్వల్పకాలిక విత్తనాలను నారుమడులుగా పోసుకోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. గతేడాది అతివృష్టి కారణంగా మున్నేరు, ఆకేరు వాగులు పొంగడంతో చేతికొచ్చిన పొలాలు వరదల పాలయ్యాయని, ఈ ఏడాది అనావృష్టి, ఆశించిన వర్షపాతం లేకపోవడంతో మరోమారు ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు సైతం పనిలేకపోవడంతో వారు సైతం నిరాశ నిస్పృహలకు గురైతున్నారు.

## పిల్లల ఆధార్‌ను అప్‌డేట్ చేయండి.. తల్లిదండ్రులకు ఉడాయ్ విజ్ఞప్తి..!




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఏడు సంవత్సరాలు నిండిన పిల్లల ఆధార్‌లో బయోమెట్రిక్ సమాచారాన్ని అప్‌డేట్ చేయడం కీలకమని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ పేర్కొంది. పిల్లల తల్లిదండ్రులు ఆధార్‌ను అప్‌డేట్ చేయాలని ఎలక్ట్రానిక్స్ అండ్ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ మంగళవారం సూచించింది. ఈ మేరకు మంత్రిత్వశాఖ ఓ ప్రకటన జారీ చేసింది. తల్లిదండ్రులు, సంరక్షకులు ఎవరైనా ఆధార్ కేంద్రానికి వెళ్లి పిల్లల ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయవచ్చని పేర్కొంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు ఉంటే ఫొటో, పేరు, పుట్టిన తేదీ, జెండర్, చిరునామా వంటి వివరాలను మాత్రమే ఆధార్‌లో నమోదు చేస్తారని పేర్కొంది. పిల్లల వేలిముద్రలు, ఐరిస్ తీసుకోరని చెప్పింది.

పిల్లల వయసు ఐదేళ్లు దాటిన వెంటనే వేలిముద్రలు, ఐరిస్‌తో పాటు ఫొటోను సైతం ఆధార్‌లో అప్‌డేట్ చేయించాలని చెప్పింది. ఈ అప్‌డేట్ ఐదు నుంచి ఏడేళ్ల లోపు పిల్లలకు పూర్తిగా ఉచితమని.. ఏడు సంవత్సరాల తర్వాత అప్‌డేట్ ప్రక్రియ పూర్తి చేసేందుకు రూ.100 వసూలు చేయనున్నట్లు చెప్పింది. తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ సకాలంలో చేయకపోతే పిల్లల ఆధార్ నంబర్‌ను డీయాక్టివేట్ చేసే ప్రమాదం ఉందని పేర్కొంది. క్రమం తప్పకుండా, బయోమెట్రిక్ డేటా పిల్లలకు అనేక అనేక సౌకర్యాలుంటాయని చెప్పింది. పాఠశాల అడ్మిషన్, పరీక్ష రిజిస్ట్రేషన్, స్కాలర్‌షిప్, ప్రభుత్వ ప్రత్యక్ష నగదు బదిలీ తదితర పథకాలకు ఆధార్ అవసరమవుతుందని పేర్కొంది. తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లల ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయించాలని ఉడాయ్ కోరింది.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా అధికారులు సమానమయంతో పనిచేయాలి...





### చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి....

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను అధికారులుఅందరు సమన్వయముతో పనిచేసి లబ్ధిదారులకు అందించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశము హాలు నందు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం,గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయతీ రాజ్,శిశు సంక్షేమం,పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశు సంవర్ధ క, వెటర్నరీ, మిషన్ బగీరథ, రూరల్ వాటర్ సప్లై, నేషనల్ హై వే, గృహ నిర్మాణ శాఖ, మార్కెటింగ్, అటవీ,ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ ల అధికారులతో వారు చేపట్టిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎం.పి. కొండా విశ్వే శ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బ్యాంకర్లు జిల్లాలో కేటాయించిన లక్ష్యం మేరకు అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలన్నారు.వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిష్కరించే విధంగా పంట రుణాలు, ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాలకు విరివిగా రుణాలు అందించాలని సూచించారు. గ్రామీణ అభివృద్ధి క్రింద జిల్లాలో 1,86 ,179 లక్షల జాబ్ కార్డ్ లు జారీ చేయడం జరిగిందన్నారు. గత మూడు మాసాలుగా ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పించి రోజుకు రూ. 307/– రూపాయల చొప్పున మొత్తం 91.83 కోట్ల రూపాయలను కూలీలకు దినసరి భత్యం అందించడం జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వన మహెూత్సవం కార్యక్రమం క్రింద నర్సరీలు, ప్లాంటింగ్, ఫిట్టింగ్, మెయింటెనెన్స్ తదితర పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేగాక జిల్లాలో3815 మందికి వృద్ధాప్య,వితంతు తదితర పెన్షన్లు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు .కేంద్ర ప్రభుత్వం నిధులతో వ్యవసాయ శాఖలో ఒక లక్షా అరవై వేల మంది రైతులను గుర్తించి 490 కోట్ల రూపాయలు పి ఎం కిసాన్ క్రింద అందించడం జరిగిందన్నారు. సరిపోను యూరియా అందుబాటులో ఉందన్నారు.పంట పొలాల మట్టి నమూనాల సేకరించి సాయిల్ హెల్త్ క్రింద హెల్త్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఎన్ సి డి కార్యక్రమం కింద మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేయడం జరుగుతుందని, జిల్లాలో 223 పి హెచ్ సి లు, 104 పల్లె దవఖానాలు ద్వారా ప్రజలకు మేలైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.

విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 19 కేజీబీవీ పాఠశాలల్లో 6154 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో 74% ఫలితాలను సాధించినట్లు తెలిపారు.అన్ని పాఠశాలల్లో కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం క్రింద నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫాం లను అందించడం జరిగిందని తెలియజేశారు.శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాలలో అవసరమైన మరమ్మతులు పూర్తి అయ్యాయని, అలాగే మరుగుదొడ్లు మరమ్మతులు చేపట్టామన్నారు.మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని 594 గ్రామపంచాయతీలు,హాబిటేషన్ లకు ఇంటింటికి నల్లాల ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరును అందించడం జరుగుతుందన్నారు. అవసరమైన బోరుబావులను మరమ్మతులు చేయించి నీటిని అందించినట్లు ఆయన తెలిపారు.ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన కింద పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా పనిచేయాలని అన్నారు.అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చెవెళ్ల పార్లమెంట్ సభ్యులు సంరక్షిస్తున్నారని తెలిపారు.జిల్లాలో మొత్తం 25 శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించడం జరుగుతుందన్నారు.జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్,దిశ కమిటీ సభ్యులు అంతారం లలిత, మిట్ట పరమేశ్వర్ రెడ్డి, వడ్ల నందు, జానకిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యమా? అధికారుల తీరుపై ఎమ్మెల్యే సబిత తీవ్ర అసహనం

సత్యమేవ జయతే – మహేశ్వరం

మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ, మామిడిపల్లి, మల్లాపూర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులను నిలదీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల నుంచి స్పందన లేకపోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, పనులు నత్తనడకన సాగడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చురకలు పెట్టారు. డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సరఫరా, ఎస్ఎన్‌డీపీ నాలా వంటి కీలక అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని ఆమె మండిపడ్డారు. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

స్థానిక ఎన్నికలు పెట్టడానికి ప్రభుత్వం భయపడుతోంది%ూ

%స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకపోవడం వల్లనే పాలన వ్యవస్థలు అనేక సమస్యలు ఉత్పన్న అవుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఉంటే త్వరగా సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. డ్రైనేజీ, స్ట్రీట్ లైట్ ల సమస్యను పరిష్కరించలేని స్థితిలో మున్సిపల్ ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీల నుంచి అనేక సమస్యలు వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. కమిషనర్ ప్రత్యేక అధికారిపై ఆధారపడితే ప్రత్యేక అధికారి ఎప్పుడు వస్తారు ఎప్పుడు పోతారు ఎవరికి తెలియదన్నారు. ఎమర్జెన్సీ పనుల కోసం అనుమతి ఎవరు నుంచి తీసుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు.



– మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను గ్రేటర్ లో విలీనం చేయకూడదు


నగర శివారు ప్రాంతాలలో ఉన్న మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను గ్రేటర్ లో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. శివారు మున్సిపాలిటీలను గ్రేటర్ లో కలపడం వలన ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి ఇబ్బంది అవుతుందన్నారు. మున్సిపాలిటీలను గ్రేటర్ లో కలపాలని ఎవరిని అడగాలో తెలియదన్నారు. ఇప్పటివరకు మున్సిపల్ శాఖ మంత్రి లేకపోవడం వలన మున్సిపాలిటీలలో సమస్యలు పేరుకుపోతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి దగ్గరనే మున్సిపల్ శాఖ మంత్రి ఉండటం వలన సమస్యలు చర్చించడానికి వీలు లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి సమయం ఇస్తారో ఎవరో తెలియదన్నారు. మున్సిపాలిటీలను గ్రేటాల్లో కలుపుతారు, ఎన్నికలు నిర్వహిస్తారు తెలియని అయోమయ పరిస్థితి నెలకొన్నది అన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డిఈ వెంకన్న, మేనేజర్ నాగేశ్వరరావు, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, ఏఈ హరీష్, ఏవో అరుణ, టీపీవో కిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు , రాకేష్, వినయ్ ,కళ్యాణ్, యాదగిరి యాదగిరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో కొత్త సపోర్ట్ చాట్ ఫీచర్‌ను తీసుకురానున్న వాట్సాప్..!

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈ సపోర్ట్ చాట్ కోసం మొదట వాట్సాప్ సెట్టింగ్‌లోకి వెళ్లాలి. అందులో హెల్ప్ బటన్‌పై క్లిక్ చేయాలి. అందులో హెల్ప్‌సెంటర్ బటన్‌పై క్లిక్ చేస్తే కాంటాక్ట్ అస్ పై క్లిక్ చేసి యాక్సెస్ చేయొచ్చు. దాంతో యూజర్లు అధికారిక వాట్సాప్ సపోర్ట్ ఖాతా అని సూచించే మెటా వేరిఫైడ్ బ్లూ టిక్‌తో కొత్త చాట్ విండో ఓపెన్ అవుతుంది.

ఈ చాట్‌లో యూజర్లు అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇస్తుంది. ఈ సమాధానాలన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాత్రమే జనరేట్ చేస్తుంది. అయితే, ఈ సమాధానాల్లో కొన్ని తప్పు, లేదా అనుచిత సమాచారం ఉండవచ్చని నోటిఫికేషన్ వస్తుంది. ప్రతి సమాధానం కిందట ఇండికేటర్, టైమ్‌స్టాంప్ సైతం ఉంటుంది. వినియోగదారులు తమ సమస్యలను నేరుగా టెక్ట్ ద్వారా, స్క్రీన్‌షాట్స్‌ల ద్వారా పంచుకోవచ్చు. రెస్పాన్స్ సైతం వేగంగా



ఉంటుంది. ప్రతి చాట్‌కు ఒక సపోర్ట్ టికెట్ నెంబరు కూడా ఇస్తారు. ఈ ఫీచర్ తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. వినియోగదారుడు మానవ సహాయం కోరితే.. సహాయక సిబ్బంది జోక్యం చేసుకుంటారని పేర్కొంటూ యూజర్లకు ఓ ఆటోమేటెడ్ సందేశం కనిపిస్తుంది.

## హైదరాబాద్ లోని భారతీయ విద్య భవన్ లో నిర్వహించిన హైమా అవార్డు షోలో పాల్గొన్న గౌరవ మాజీ శాసనసభ్యులు





సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్నారాయణఖేడ్ పట్టణానికి చెందిన అబ్దుల్ రషీద్ గారు మరియు మాజీ యం. పి. టి. సి సయ్యద్ ముజమ్మిల్ గారు మరియు డైరెక్టర్ ఎస్. కె మసి గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని భారతీయ విద్య భవన్ లో నిర్వహించిన హైమా అవార్డు షోలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.... ఇలాంటి సంస్కృతి కార్యక్రమాలు చేయడం నారాయణఖేడ్ ప్రాంతానికి పేరు తేవడం చాలా ఆనందంగా ఉందన్నారు అబ్దుల్ రషీద్ గారి మరియు వారి బృందానికి అభినందించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మన్ ఆర్కే గౌడ్ గారు, పొన్నం రవిచంద్ర గారు బెస్ట్ ఫిల్మ్ క్రిటిక్, టాలీవుడ్ నటీనటులు గుల్లు దాదా, కిరణ్ కుమార్, అక్సా ఖాన్, పద్మశ్రీ,ప్రియాంషా దూబే,జమాల్, సయ్యద్ మజీద్ అలీ, ఫారజ్, ఇమ్రాన్, అజాద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# గవర్నర్‌కు చెంతకు రిజర్వేషన్ల ఆర్డినెన్స్

### ఆర్డినెన్స్‌పై గవర్నర్ నిర్ణయం కీలకం కావడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ

### ఆమోదం పొందిన వెంటనే ప్రభుత్వం జివో జారీకి సన్నాహం



హైదరాబాద్: పంచాయతీరాజ్ చట్టంలోని చిన్న క్లాజ్‌ను సవరించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. ఇందుకు అనుగుణంగా మంత్రివర్గ సమావేశం నిర్ణయం మేరకు ఆర్డినెన్స్ తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సంతకం చేసిన అనంతరం ఫైల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేసిన తర్వాత జిఏడి నుంచి ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు మంగళవారం చేరింది. దీంతో గవర్నర్ ఆమోదంతో పంచాయతీ, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు వెళ్లేందుకు రిజర్వేషన్లు ఖరారు చేసి అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసేందుకు ప్రభుత్వం ముందుకెళుతోంది.

2018 పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 (ఏ)కు సవరణ చేసేందుకు వీలుగా ఆర్డినెన్స్ ముసాయిదాను సిద్ధం చేసి పంచాయతీ రాజ్ శాఖ ముఖ్యమంత్రి అనుమతితో గవర్నర్‌కు ప్రభుత్వం పంపించింది. ఈ ముసాయిదా ఆమోదం పొందిన వెంటనే 42 శాతం రిజర్వేషన్లను స్థానిక ఎన్నికల్లో అమలు చేసేందుకు వీలు కల్పిస్తూ జీవో జారీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వారం, పది రోజుల్లో ఆర్డినెన్స్‌పై గవర్నర్ ఆమోదం, తర్వాత బీసీ డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా రిజర్వేషన్లను నిర్ణయించడం జరుగుతుందని ప్రభుత్వ వర్గాల సమాచారం.

ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ

ఇదిలావుంటే ఆర్డినెన్స్‌కు ఎంత వరకు ఆమోదం లభిస్తుందని రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రపతి వద్ద రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు గవర్నర్ ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలియజేస్తారా..?లేదా అనే అంశంపై న్యాయకోవిదుల మధ్య ప్రస్తుతం చర్చజరుగుతోంది. ఒక వైపు ఆర్డినెన్స్‌తో గట్టెక్కాలనే ప్రభుత్వ వ్యూహం ఎంత వరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాల్సి ఉంది. కాగా ప్రభుత్వం రిజర్వేషన్ల ఖరారుతో జివో జారీ చేసిన వెంటనే స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలకు అవకాశం ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అనువుగా తీసుకు రావాలనుకున్న ఆర్డినెన్స్‌లో ముఖ్యంగా రెండు మూడు అంశాలను పొందుపర్చినట్లు సమాచారం.

వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలనే కోణంలో స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ముందుకెళుతోందని పేర్కొనట్లు తెలుస్తోంది. ఇప్పటికే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకే రాష్ట్ర ఉభయ సభల్లో బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపించినట్లు తెలిపిందని సమాచారం. రాష్ట్రపతి వద్ద ఈ బిల్లు పెండింగ్‌లో ఉన్నందున ప్రస్తుత ఉన్న 2018 పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 285 (ఏ)కు సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకు వస్తున్నట్లు స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మరోవైపు హైకోర్టు సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఆర్డినెన్స్ అనివార్యమైనట్లు పేర్కొన్నట్లు తెలిసింది.

# బనకచర్లపై చర్చల్లేవ్.. కేంద్రానికి తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

### తెలుగు రాష్ట్రాల సిఎంల సమావేశం ఎజెండా నుంచి బనకచర్లను తొలగించాలి

### ప్రాజెక్టుపై ఇప్పటికే ఎన్నో అభ్యంతరాలు తెలిపిన తెలంగాణ

### చట్టాలను, ట్రిబ్యునల్ తీర్పులను ఉల్లంఘిస్తున్న బనకచర్ల

### కేంద్ర జలశక్తి కార్యదర్శికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఘాటు లేఖ

### ఎజెండాలో తెలంగాణ ప్రతిపాదనలు చేర్చాలని డిమాండ్



తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కృష్ణా, గోదావరి నదీ జలాల జలవివాదాలపై కేంద్ర జలశక్తి బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన సమావేశంలో గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టును ఎజెండా అంశాల్లో చేర్చడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంగళవారం నాడు సుదీర్ఘంగా ఆరు పేజీలతో కూడిన లేఖను కేంద్ర జలశక్తి కార్యదర్శికి రాశారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో అభ్యంతరాలు వ్యక్తం చేసిందని గుర్తుచేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కేంద్రానికి లేఖలు అందజేసిన విషయాన్ని మరోసారి గుర్తుచేస్తూ న్యూఢిల్లీలో బుధవారం జరిగే ఇరు రాష్ట్రాల సమావేశంలో బనకచర్లపై చర్చించాల్సిన అవసరం లేనే లేదని సిఎస్ స్పష్టం చేశారు.

సమావేశం ఎజెండాలో బనకచర్ల ప్రాజెక్టు ప్రస్తావనను సవరించాలని కోరారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఉన్న అభ్యంతరాలన్నింటినీ ప్రభుత్వం ఈ లేఖలో వివరంగా ప్రస్తావించారు. బుధవారం నాటి సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ ఎజెండాను కేంద్రానికి పంపించింది. దానిని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు గుర్తించి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సిఎం ఆదేశాల మేరకు సిఎస్ రామకృష్ణారావు కేంద్రానికి ఈ లేఖ రాశారు. ఇప్పటికే కృష్ణా నదిపై పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు, నీటి కేటాయింపులు, గతంలో కేంద్రం ఇచ్చిన హామీల ప్రకారం పాలమూరు, డిండి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించడం, తుమ్మడిహెట్టి వద్ద నిర్మించిన ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టిఎంసిల నీటి కేటాయింపుతో పాటు ఏబీఐపీ సాయం, ఇచ్చంపల్లి వద్ద 200 టిఎంసిల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మాణం తదితర అంశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఎజెండా ప్రతిపాదనలను కేంద్రానికి పంపించింది.

బనకచర్ల ఉల్లంఘనల ప్రాజెక్టు

జీఆర్ఎంబీ, సిడబ్ల్యూసీ, ఈఏసీ నుంచి బనకచర్లపై తీవ్ర అభ్యంతరాలు తెలిపాయని, ఇప్పటివరకు బనకచర్ల ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలను, ట్రిబ్యునల్ తీర్పులన్నింటిని ఉల్లంఘించే బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించాల్సిన అవసరం లేదని ప్రభుత్వ వాదనను ఆ లేఖలో ప్రస్తావించారు. ప్రస్తుత పరిస్థితుల్లో గోదావరి -బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ స్పష్టంచేసింది. ఎపి ప్రభుత్వం చేస్తున్న చర్యలు కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తాయని లేఖలో పేర్కొన్నారు.

## మున్సిపల్ డ్రైవర్లకు వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు జీతాలు పెంచాలి




సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్మున్సిపల్ డ్రైవర్స్ వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు జీతాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కమిషనర్ జగ్జీవన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖే డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో డ్రైవర్స్ గా పనిచేస్తున్న కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుండి సేవలందిస్తున్నారు. తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల వలన కుటుంబాలు గడవడం కష్టంగా ఉంది. జీవో 60,63 ప్రకారం డ్రైవర్స్, వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు, ఎలక్ట్రిషన్ మరియు కార్మికులకు వేతనాలు పెంచాలి. జనాభాను దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులపై పని భారం తగ్గించి వారి కుటుంబాలను ఆదుకోవాలని నారాయణఖేడ్ సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుంది. లేదంటే కార్మికుల ను ఐక్యం చేసి పోరాటలకు సిద్ధమవుతామని అన్నారు సిఐటియు మున్సిపాల్ యూనియన్ నాయకులు రవి నాగయ్య కుమార్ నారాయణ గోపాల్ ఆదాం ప్రవీణ్ అంబయ్య దిలీప్ సంఘయ్య తుక్కరాం తదితరులున్నారు

## నారాయణఖేడ్‌లో విజిలెన్స్ దాడులు: అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్నారాయణఖేడ్ పట్టణంలోని ఏఎస్‌నగర్ ప్రాంతంలో విజిలెన్స్ అధికారులు అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యంపై దాడులు నిర్వహించారు. ఓ గోదాములో నిల్వ ఉంచిన సుమారు 60 బస్తాలు (40 క్వింటాళ్లు) రేషన్ బియ్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఇదే సమయంలో రేషన్ బియ్యం రవాణాలో ఉపయోగించిన 5 ఎక్సెల్ వాహనాలు, ఒక బైక్ ను కూడా విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ దాడుల గురించి అధికారులు ఇంకా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. ఈ ఘటనతో రేషన్ దుర్వినియోగంపై చర్చ మొదలైంది. అధికారుల నుంచి దర్యాప్తు కొనసాగుతోంది.

## నూతనంగా పదోన్నతి పొంది ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి లక్ష్మి ప్రసన్న



సత్య మేవ జయతే. మనూర్

మనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతనంగా పదోన్నతి పొంది ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి లక్ష్మి ప్రసన్న గారిని మండల విద్యాశాఖ పక్షాన మనూర్ మండల విద్యాధికారి శ్రీ రాజశేఖర్ గారు యం. ఆర్. సి.లో సన్మానించారు.లక్ష్మి ప్రసన్న గారు ప్రస్తుతం పటాన్చెరు జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ కళింగ కృష్ణ కుమార్, వేంకటేశం,లెక్చరర్ లు పాల్గొన్నారు.


## నారాయణఖేడ్ మున్సిపల్లో పారిశుద్ధ్య పనులు



సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 100 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం 44వ రోజు పారిశుద్ధ్య విభాగంలో పనులు నిర్వహించారు. మనూర్ చౌరస్తాలో జేసీబీ సహాయంతో ముళ్ల పొదలను, చెత్తను తొలగించారు. మునిసిపల్ కమిషనర్ జే. జగ్జీవన్ మాట్లాడుతూ.. మున్సిపల్ ప్రజలు స్వచ్ఛ నారాయణఖేడ్ సహకరించాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, వార్డ్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తం పీల్చేసే.. తలసేమియా!

**రక్తం..**
**శరీరాన్ని నడిపిస్తుంది. రక్త ప్రసరణ నిరంతర ప్రక్రియ. శరీరం చేసే పని.. ఖర్చయిన రక్తాన్ని బట్టి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. కానీ.. కొందరు చిన్నపిల్లల్లో రక్తం నీళ్లు తాగినట్లే ఖర్చవుతుంది. ఉత్పత్తి కూడా మందగిస్తుంది. మరి బతికేది ఎట్లా? శరీరం పనిచేసేది ఎట్లా? నిరంతరాయంగా రక్తం ఎక్కించడం ఒక్కటే మార్గం. మే 8న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా దీని గురించి తెలుసుకుందాం!అవయవాలన్నీ సక్రమంగా పని చేయాలంటే రక్తం అవసరం. మానవ జీవక్రియలన్నీ రక్త ప్రసరణ ఆధారంగానే జరుగుతాయి. ఎర్ర రక్తకణాలైనా.. తెల్ల రక్తకణాలైనా సమాన స్థాయి లో ఉంటేనే ఆరోగ్యంగా ఉంటా రు. అయితే కొందరి శరీరంలో ఎర్ర కణాలు తగ్గుతాయి. అవసరమైనంత రక్తం ఉత్పత్తి కాదు. ఇదే తలసేమియా.**



### ఏంటీ తలసేమియా?

ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్తకణాల ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారు. మేనరికపు వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల వల్ల జన్యుపరంగా ఇది సంక్రమిస్తుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5% మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. 25% మంది పుట్టుకతోనే ఈ వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం ఉంది. మిగతా 25% మంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు. మరో 50% కేవలం వాహకులుగా మిగిలిపోవచ్చు. వీరికి పెద్దగా సమస్యలు ఉండవు. కానీ మరో వాహకుడి ద్వారా కలిగిన సంతానానికి మాత్రం తలసేమియా వస్తుంది.

### ఎన్ని రకాలు? తలసేమియా రెండు రకాలు.

**1.ఆల్ఫా తలసేమియా ఇది రెండు రకాలు.**

హిమోగ్లోబిన్ హెచ్: ఎముకల సంబంధిత సమస్యలు వస్తాయి. నుదురు, దవడల వద్ద ఎముకలు పరిమాణానికి మించి పెద్దగా ఉంటాయి. బుగ్గలు పెరుగుతుంటాయి. కామెర్లు సోకి, చర్మం పసుపురంగులోకి మారిపోతుంది. కళ్లల్లోని నల్ల గుడ్డు పెద్దగా కనిపిస్తుంది. హైడ్రాప్స్ ఫెటలిస్: ఇది సోకిన శిశువులు జన్మించిన కొద్దిరోజులకే మరణిస్తారు. కొంతమంది గర్భంలోనే చనిపోతుంటారు. 2.బీటా తలసేమియా: ఇది మేజర్ తలసేమియా, ఇంటర్మీడియా తలసేమియా అని రెండు రకాలు. పిల్లలకు రెండేళ్ల వయస్సు రావడానికి ముందే మేజర్ తలసేమియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధివల్ల బీటా గ్లోబిన్ జన్యువులు ప్రభావితమవుతాయి. పిల్లల ప్రాణానికి ప్రమాదం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది సోకినవారికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. ఇంటర్మీడియా తలసేమియా తీవ్రత బీటా కంటే తక్కువగా ఉంటుంది.

### లక్షణాలు

-తలసేమియా వ్యాధి సోకిన పిల్లల్లో లక్షణాలు ముందుగా బయటపడవు. కాస్త ఆలస్యంగా బయటపడుతాయి.

-ఈ వ్యాధి చిన్నారులలో మూడు నెలల వయస్సు నుంచి 18 నెలల వయస్సు మధ్య బయటపడుతుంది.

-ముఖం పీక్కుపోయి, బాల్యంలోనే ముడతలు పడినట్టుగా ఉంటుంది.

-తరచుగా అనారోగ్యాలు వస్తుంటాయి.

-ఆకలి సరిగా ఉండదు. మందకొడిగా ఉంటారు.

-శారీరక ఎదుగుదల కనిపించదు.

-పిల్లలు పాలిపోయినట్టుగా ఉంటారు. శరీర రంగులోనూ తేడా ఉంటుంది.


-కామెర్లు సోకి చర్మం పసుపు రంగులోకి మారుతుంది.

-కొన్నిసార్లు కళ్లల్లోని తెల్లగుడ్డు పసుపు రంగులో కనిపిస్తుంది.

-బొడ్డు భాగంలో వాపు ఉంటుంది.

### నిర్ధారణ ఎలా?

తలసేమియా వ్యాధిని నిర్ధారించడానికి కొన్ని ముఖ్యమైన పరీక్షలు చేయాలి. దంపతులు, గర్భిణులకు హెచ్‌బీ, ఎ2 స్థాయి రక్త పరీక్షలు చేస్తారు. గర్భిణులకు సీవీసీ శాంపిల్ పరీక్షలు చేసి శిశువుకు తలసేమియా ఉందా లేదా? అన్న విషయం నిర్ధారిస్తారు. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫొరెసిస్ పరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఎర్ర రక్తకణాల్లో ఉన్న వివిధ కణజాలాలను వేరుచేస్తారు. వాటిలో విభిన్నంగా ఉన్న కణజాలాలను గుర్తిస్తారు.



### ఎలా వస్తుంది?

ఆక్సీజన్‌ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ అందించే బాధ్యత హిమోగ్లోబిన్‌దే. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంతగా ఎముకల మూలుగల్లో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. కొన్నిసార్లు ఉత్పత్తయినా ఎక్కువకాలం నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు దారుణంగా పడిపోతాయి. అలా పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్‌ను కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది. తల్లిదండ్రుల్లో ఉండే జన్యుపరమైన లోపాల కారణంగా ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుంది. జన్యువుల్లో వ్యత్యాసాలు ఉన్నప్పుడు తలసేమియా వస్తుంది.

### జాగ్రత్తలు ఏంటి?

-ఎట్టి పరిస్థితుల్లోనూ మేనరికపు వివాహాలు, రక్త సంబంధీకులు, దగ్గరి బంధువుల మధ్య వివాహాలు చేసుకోకూడదు.

-దూరపు సంబంధాలైనా వివాహానికి ముందుగానే రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.

-తలసేమియా ఉన్నట్టు రక్త పరీక్షల్లో తేలితే ముందే జాగ్రత్తపడే అవకాశం ఉంటుంది.

-తలసేమియా సోకిన వారికి రక్తం ఎక్కించిన ప్రతిసారీ ల్యూకో డిప్లీషన్ ఫిల్టర్లు వాడాలి.

-క్రమం తప్పకుండా దంత, గుండె, మూత్రపిండాల, క్యాల్షియం, ఫాస్ఫరస్ స్థాయిలను తెలిపే పరీక్షలు చేయిస్తుండాలి.


-వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అప్పుడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడు.

-తలసేమియా గల పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా చూసుకోవాలి.

-నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మందుల కోసం తప్పనిసరిగా ఖర్చు చేయాలి.

### చికిత్స ఏంటి?

తలసేమియా వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. కొంతమందికి ప్రతి ఇరవైఒక్క రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించాలి. ఎముకల్లో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు. దీన్ని వైద్య పరిభాషలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. ఐతే.. తలసేమియా రోగులందరికీ ఇది చేయడం సాధ్యం కాదు. రక్తం ఎక్కించిన రోగుల్లో ఐరన్ సాధారణ స్థాయికి మించి ఉంటుంది. ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపుతుంది. అలాంటి రోగులు ఐరన్ కేలేషన్ థెరపీ చేయించుకోవాలి. ఈ థెరపీని ఇంజక్షన్ రూపంలో తీసుకోవాలి. శరీరంలో అదనంగా ఉన్న ఐరన్ కణాలను ఇది బయటకు పంపుతుంది.



## ఒత్తిడిని జయించండి.. ప్రాణాలు నిలుపుకోండి!

మార్కులు తక్కువొచ్చాయని ఒకరు, ఫెయిల్ అయ్యామని మరొకరు. మనస్థాపంతో పరీక్షా ఫలితాలను ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు విద్యార్థులు. ఇది ఎవరికి నష్టం? పిల్లలకు కావాల్సింది మేధస్సా? మార్కులా? ఒత్తిడిని జయించి ప్రాణాలు నిలుపుకోవాల్సిన బాధ్యత మాత్రం అందరిదీ. మేడ్చల్లో నవ్యశ్రీ.. మారేడ్‌పల్లిలో లాస్య.. వరంగల్‌లో భానుకిరణ్.. బోధన్‌లో వెన్నెల ఆత్మహత్య చేసుకున్నారు. వీరందరి చావులకు ఒకే కారణం కావడం బాధాకరం. పరీక్షల్లో మార్కులు తక్కువొచ్చినంత మాత్రాన.. ఫెయిల్ అయినంత మాత్రాన ప్రాణాలు తీసుకుంటే ప్రయోజనం ఏంటి? చావే పరిష్కారమా? పిల్లల చావును ప్రేరేపిస్తున్న ఒత్తిడికి కారణం పేరెంట్సా? విద్యాసంస్థలా? పిల్లలా? తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవేళ పరీక్ష ఫెయిలయ్యారే అనుకోండి. ఇంకో అవకాశం లేదా? ఇక్కడితోనే అయిపోదు కదా? తమ పిల్లలకు మంచి జీవితం ఇవ్వాలని ఆశించేది తల్లిదండ్రులే. బుడిబుడి అడుగుల నుంచి కంటికి రెప్పలా చూసుకుంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది తల్లిదండ్రులే. పిల్లలకు చిన్న దెబ్బ తగిలినా తమకే తగిలినట్టు విలవిల్లాడేది తల్లిదండ్రులే. మరి పిల్లలు చేస్తున్నది ఏంటి? ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే కన్నవారిని శోకసంద్రంలో ముంచేసి ప్రాణాలు తీసుకుంటున్నారు. జీవితంలో సాధించాలన్న కసి ఉండాలే తప్ప.. ఓ పరీక్షలో తప్పానని, మార్కులు (90% మార్కులు దాటినా కాని) తక్కువగా వచ్చాయని ప్రాణాలు తీసుకోవడం సబబేనా? తల్లిదండ్రులు కూడా వారిపై మార్కుల ఒత్తిళ్లు తేవడం సమంజసమేనా? దీనికి ఎవరు బాధ్యులు? విద్యాసంస్థలేమో పిల్లలను నంబర్1 చేయడమే మా లక్ష్యం అంటారు.తల్లిదండ్రులు తమ పిల్లలపట్ల స్నేహభావంతో ఉండాలి. పరుష పదజాలంతో దూషించకూడదు. పిల్లల స్నేహాలు, విద్యాలయాలలో వారి ప్రవర్తన, చదువు తీరునూ పరిశీలిస్తుండాలి. చదువు తమ వంశ ప్రతిష్ఠ అంటూ గర్వాలకు పోకుండా పిల్లల పట్ల సానుకూలంగా ఉండాలి. మార్కులే ధ్యేయంగా పెంచకూడదు. 90% మార్కులు వచ్చిన వారు ఎంత ప్రతిభావంతులో 40% మార్కులు వచ్చిన వారు కూడా అంతే ప్రతిభావంతులనే చిన్న విషయాన్ని పిల్లలకు అర్థం చేయించాలి. ఒకసారి పరీక్షలో తప్పితేనే జీవితం నష్టం పోదనే భరోసా ఇవ్వాలి. మళ్లీ చదివి పాస్ కావచ్చనే ధైర్యం ఇవ్వాలి. విద్యార్థులు ప్రతి విషయానికి క్షణికావేశానికి లోనుకాకూడదు.మీ సమస్యను స్నేహితులు, తల్లిదండ్రులు, సన్నిహితంగా ఉండే ఉపాధ్యాయులతో చర్చించాలి. ఏ విషయమైనా తల్లిదండ్రులతో చర్చించాలి. విద్యార్థులకు మార్కులు కాదు.. విజ్ఞానం ముఖ్యమనే విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాలి. తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెంచకూడదు. విద్యార్థుల ప్రతిభకు మా ర్కులు కొలమానం కానే కాదు. కాబట్టి ఒత్తిడిని జయించి.. ప్రాణాలు నిలుపుకోండి!



## శీతల పానీయాలతో సంతానలేమి

ఎండాకాలం కదా.. దాహానికి తట్టుకోలేక చల్లని పదార్థాలు తీసుకుంటాం. అందులోనూ.. శీతల పానీయాలు (కూల్‌డ్రింక్స్) మరీ ఎక్కువ. కానీ.. అది ప్రమాదం అని గ్రహించాలి. వీటిద్వారా ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి!తాగితే? : మనం తీసుకునే ఆహారం ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందనే విషయం అందరికీ తెలిసిందే కదా? అలాగే తాగేవి ఆరోగ్యంతో పాటు గర్భధారణపై తీవ్ర ప్రభావం చూపుతాయనేది గ్రహించాలి. సోడాలు, ఇతర శీతల పానీయాలు తాగితే స్త్రీ పురుషులు ఇద్దరిలోనూ సంతానోత్పత్తి సమస్యలు ఎదురవుతాయి. తెలియకముందు తాగితే ఏం చేస్తాం? కానీ.. సమస్య తీవ్రతేంటో తెలిసిన తర్వాత కూడా శీతల పానీయాలను ఆస్వాదించడం.. వాటి ద్వారా కలిగే క్షణపాటు ఆనందాన్ని అద్భుతమనుకోవడం తప్పు.

ఆస్పర్‌టేమ్ అపాయం: శీతల పానీయాల్లో తీపి కోసం ఆస్పర్‌టేమ్ అనే కృత్రిమ పదార్థాన్ని కలుపుతారు. ఇది ఎండ్రోక్రైన్ గ్రంథులపై ప్రభావం చూపుతుంది. దీనివల్ల హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి స్త్రీలలో సంతానోత్పత్తి సమస్యలు కలుగుతాయి. శీతల పానీయాలు ఎక్కువగా సేవించడం వల్ల అండాశయ సమస్యలు, బహిష్టు పూర్వ సమస్యలు ఏర్పడుతాయి. ఇటీవల గర్భస్రావాలు, శిశు వైకల్య సమస్యలు ఎక్కువవుతున్నాయి.

ఏముంటాయి? : ఆస్పర్‌టేమ్‌లో ఫినైలలానిన్, ఆస్ప్రెక్టిక్ యాసిడ్ అనే రెండు అమైనో ఆమ్లాలు ఉంటాయి. వీటిని ఇతర అమైనో ఆమ్లాలలో కలిపి తీసుకుంటే ఎలాంటి హానీ ఉండదు. కానీ వేటిలో కలపకుండా తాగితేనే శరీరంలోని కణాలు చనిపోయే ప్రమాదం ఉంది. మరీ ఎక్కువగా వీటిని తాగితే మగవారిలో వీర్యం.. ఆడవారిలో అండం కణాలు 90% చనిపోయే ప్రమాదం ఉంది.

మోతాదుకు మించి తాగితే? : అతిగా శీతల పానీయాలు తాగటం వల్ల రోగ నిరోధకశక్తి క్షీణిస్తుంది. హార్మోన్ల అసమతుల్యత, అధిక బరువు సమస్యలూ ఏర్పడతాయి. గర్భస్రావం, గర్భధారణ సరిగా లేకపోవడం జరుగుతాయి. ఎక్కువగా శీతల పానీయాలు తాగే పురుషులలో నాలుగింతలు వీర్యకణాల కౌంట్, చలనం, ఏకాగ్రత తగ్గే అవకాశం ఉన్నది. సోడాలో ఎక్కువ ఆమ్లాలు ఉంటాయి. వాటివల్ల శరీరంలోని పీహెచ్ శాతం మారిపోతుంది. తద్వారా వీర్యకణాలు ఆకారం మారడం, నాణ్యత లోపించడం, లేదా చనిపోవడం జరగవచ్చు. ఇంకా బిస్ ఫినాల్– ఎ కెమికల్ వల్ల పురుషుల వీర్య ద్రవం నాణ్యత క్షీణిస్తుంది. మూడూ కలిస్తే ముప్పు: చాలావరకు శీతల పానీయాలలో కెఫెన్ కలుస్తుంది. ఫ్రక్టోస్ కూడా ఉంటుంది. వీటివల్ల అండాశయ సమస్యలు.. సంతానోత్పత్తి సమస్యలు స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తాయి. కెఫెన్ వల్ల రక్త నాళాలు ముడుచుకుపోతాయి. తద్వారా గర్భసంచిలోకి రక్తప్రసరణ తగ్గిపోతుంది. రుతుక్రమం తగ్గిపోతుంది. కెఫెన్, ఆస్పర్‌టేమ్, ఫ్రక్టోస్ కలిపి సేవించడం వల్ల సెక్స్ హార్మోన్లు, వాటి గ్రాహకాలపై ప్రభావం పడుతుంది. తద్వారా వంధ్యత్వం ఏర్పడుతుంది. గర్భం దాల్చాలనుకునేవారు ఎరేటేడ్ పానీయాలు మానేయాలి. అలా చేస్తేనే సంతానోత్పత్తిపై ప్రభావం ఉండదు.కూల్‌డ్రింక్స్ తాగకుండా సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పరిరక్షించుకోండి!





## మనిషి తప్పిపోయాడు



మనిషి తప్పిపోయాడు
వర్షం వెతుకుతూ వుంది
చిరునామావుంది శరీరం లేదు!
వర్షం ఉడీసెత్తిందంటూ
వరుణుణ్ణి నిందిస్తూ
ప్రజాక్షేమం మరిచిన
మనిషి తప్పిపోయాడు!
ఇన్నాళ్ళూ కురిసిన
వర్షధారనుజి
అరచేతుల్కెనా
అడ్డేసి అడ్డుకోని మనిసి
సముద్రానికి దత్తం చేశాడు!
వానకురువబోతుంది
ఒడిసి పట్టుకోమంటూ
తప్పిపోయిన మనిషికై
వర్షం దేవులాడుతుంది!
మనిషి మాయమయ్యాడు
ఓటు వెతుకుతూ వుంది
మార్పు రావాలంటూ
పరవంజానెక్కి మేధావి విమర్శలు!
మార్పుకు మూలవిరాట్కైన
పోలింగు బూతుకు
అతడు ముఖంచాటు!
చేతికందే దూరంలో
పోలింగు కేంద్రం పిలుస్తుంది
బద్ధకం మేధావిని వదలదు
శీతలగది కదలనివ్వదు!
కోకిల కనపడటం లేదు
ఆరు ఋతువులు సమానమై
గున్నమామిడి గుబుర్లో వొదిగి
సంగీతం ఆలపిస్తూ
స్వర్గం సృష్టించిన కోకిల
హఠాత్తుగా అంతర్ధానమైంది
గాలింపుకు పోబిడీలేదు
మనసున పన్నీరద్దిన
సంగీత కచేరీలేదు!
మనిషి వేటగాడ్కె
ఎక్కుపెట్టిన బాణం
మట్టుపెట్టిందని ప్రచారం!
మనిషిజి
మనీషిగాజి
మారటానికిజి
మానవత్వమేజి
దీర్ఘతపస్సు!
అడిగోపుల వెంకటరత్నమ్,

## బతుకంటే



కళ్ళలో శిశిరాలు రాలుతున్నప్పుడు
ఒక జీవిత నిర్వేదం ఒక జీవిత క్రమం
పాఠాలు చెబుతుంటాయి.
కన్నీళ్ళను బిగపట్టి వసంతాల చిగుళ్ళ కోసం
మనసుతో మాటాడి
కాస్తంత ఊరట పొందటం ఒక అవసరం.
నిశ్శబ్ద ఏకాంతాన్ని నాలో నింపుకొని
కళ్ళ నిండా చెట్ల గాలులు పూసుకొని
ధ్యాన సాగరంలో మునిగిపోతాను.
చుట్టూ ప్రపంచం నుంచీ
వేడి గాలులూ తగులుతుంటాయి.
ఏదీ పూర్తిగా చొరబడనివ్వక
లోలోపల రక్షణ కవచాల్ని
నిర్మించుకుంటాను
బతుకంటే, బతకడమంటే
నిరంతర మూల్యాంకనం లోంచి సరిచూసుకొని
నిత్య నూతనంగా జీవించడమే.


# పాఠకుల ఆర్తిని తీర్చే 'రాతి గుండెలో నీళ్లు'

%కథ అంటే ఏమిటి అనేదానికి సార్వత్రిక నిర్వచనాలున్నా, అది ఎలా పుడుతుందనే దానికి స్పష్టమైన కారణాలు చెప్పలేం. రచయిత తను విన్నవి, కన్నవి, చదివినవి, తన అనుభవంలోకొచ్చిన అనేక సంఘటనల్లో మనసుకు నచ్చిన వాటిని ఎంచుకుని వాటికి సంభాషణలు పేర్చి సృజనాత్మకతతో రూపుకడతాడు. అతను ఎదుగుతున్న కొద్దీ అతని చూపు విశాలమవుతుంది. దృక్పథం మారుతుంది. శైలి, శిల్పం కొత్త సొబగులు అద్దుకుంటాయి. రాయగా.. రాయగా.. ప్రతి రచయితకీ తన సొంత గొంతు ఏర్పడుతుంది.

30 ఏళ్లవయసు.. 50 కథల అనుభవం ఉన్న దొండపాటి కృష్ణ మూసలో కొట్టుకుపోకుండా తనద్కెన ప్రత్యేకత చూపటానికి గుంజాటన పడుతున్నారు. సమకాలీన పత్రికలన్నింటిలోనూ ఆయన కథలు వస్తూంటాయి. కొన్ని కథలకు దక్కిన బహుమతులు ఈ యువరచయిత ప్రతిభకు తార్కాణాలు. ఇటీవల ఆయన వెలువరించిన 'రాతి గుండెలో నీళ్లు' కథా సంకలనం గురించి ఇప్పుడు మనం మాట్లాడుకుందాం. ఇందులో 16 కథలున్నాయి. ఇతివృత్తం పరంగా వాటిల్లో వైవిధ్యం కనిపిస్తుంది. రచయిత 'చూపు' మనకు అర్థమవుతుంది.

'కారు ఆగింది. అది సూర్యం హెూదాను మోసుకొచ్చింది' ఇదీ 'వెలుగు సూర్యుడు' కథకు ప్రారంభ వాక్యం. ఓ అధికారి కారులో దిగగానే అందరు విస్తుపోయి చూడటం సాధారణమే. కానీ ఈ అధికారి అందరిలాంటివాడు కాడు. ఒకప్పుడు చెత్తకుప్పలో విసిరివేయబడ్డ పసిబిడ్డ. అతన్ని యాదయ్య అనే బిచ్చగాడు చేరదీస్తాడు. కొన్నాళ్ల తర్వాత ఆ పిల్లాడు అడితీలో పనికి చేరతాడు. చదువుకోవాలన్న అతని ఆకాంక్షకు నీరుపోసి పెంచి పోషిస్తాడు ఆ అడితీ యజమాని. దాంతో అతను బాగా చదువుకుని సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుగా ఎదుగుతాడు. అంతే కాదు, తనను ఇంత వాడిని చేసినందుకు అతను అదే ఊరిలో అనాథ వసతి గృహం నిర్మాణానికి సిద్ధమవుతూ కృతజ్ఞత చూపటానికి సిద్ధమవుతాడు. ఫ్లాష్‌బ్యాక్ పద్ధతిలో సాగిన ఈ కథలో మెరుపులాంటి వాక్యాలు కనిపిస్తాయి. "జ్ఞానానికి, దీపానికి ప్రత్యేక గుర్తింపు అవసరం లేదు. అవి పాతాళంలో ఉన్నా దశదిశలకూ తమ కాంతులను ప్రసరింపచేస్తూ ఉంటాయి. అందుకే 'విద్య' అనే దీపం వెలిగించుకోవాలి/గమ్యమెరుగని అతని నావకు దారి చూపిన దార్శనికుడు. గతి తప్పిన అతని జీవితాన్ని శృతి చేసిన మహానుభావుడు/గొంగళి పురుగులా అక్కడే పడి కొట్టుమిట్టాడుతున్న అతని జీవితం సీతాకోకచిలుకలా ఎలా రంగుల మయంగా మారిందో గుర్తుకొచ్చింది. ప్రధాన పాత్రకు 'సూర్యం' అన్న పేరు ఉంచటంలోనే రచయిత ఉద్దేశ్యం బోధపడుతుంది.

ఇటీవల మగపిల్లలు పెళ్లి చేసుకోవటానికి వెనకాముందు ఆడుతున్నారు. ఉన్న సంపాదనతో ఇల్లు నెట్టుకురావటం కష్టమనే భయం వారిని వెనక్కిలాగుతోంది. 'ఊహల రెక్కలతో ఎగరనీయ్' కథలో ఇదే అంశంపై చర్చకు పెట్టారు. జీవితంలో సర్దుబాటు ఎంత అవసరమో చెప్పారు. నిరంతరం సోషల్ మీడియాలో మునిగిపోతున్న ఇల్లాళ్లకు భిన్నంగా, ఇంట్లో ఉన్నంతసేపు




కుటుంబసభ్యులకు మాత్రమే వెచ్చించే 'ఇందిర' అన్న పాత్ర సృష్టించారు. "ఆఫీసు నుంచి ఇంటికొచ్చాక బంధువులతో కూడా ఫోన్ మాట్లాడదు. ఎంజాయ్ చేయటం అంటే మనుషులతో ప్రేమతో మెలగాలి. వస్తువులతో కాదు. వీలునుబట్టి వాళ్లను కలవచ్చు. మీరు, పాప నాకున్నారు. మీ సమయాల్ని నాకు కేటాయిస్తే చాలు' అంటుంది. ఈ కథలో పెళ్లి విశిష్టత గురించి రచయిత చర్చించారు. "మనుషులకు స్థూల, సూక్ష్మ, కారణ అనే మూడు శరీరాలుంటాయి. పెళ్లి సమయంలో వేసే ఒక్కో ముడి ఒక్కో శరీరానికి వేసేది. ఒక్క బాహ్యశరీరంతోనే కాదు. మొత్తం మూడు శరీరాలతో మమేకం కావటం అనే అర్థంలో మూడుముళ్లు వేస్తారు. ఈ మూడుముళ్లకు 'అనురాగపు ముడి'ని జత చేసి లైఫ్ జర్నీ చేయాలి. అది మనం చూపించే ప్రేమను బట్టి ఉంటుంది. క్వాలిఫికేషన్ బట్టి కాకుండా క్యారక్టర్ ను బట్టి వివాహాలు విజయవంతమవుతాయి"అని చెప్పుకొచ్చారు.

మరో కథ 'ఇది కదా సంతోషం' లోనూ వివాహ ఔన్నత్యం గురించి చర్చ కనిపిస్తుంది. మనవడి వివాహవేడుకలను కళ్లారా చూసుకుని సంతసించిన తాతయ్య ఇందులో కనిపిస్తాడు. అణకువతో, నేర్పుతో సంసారాన్ని తీర్చిదిద్దిన తన భార్యను అలక్ష్యం చేశానన్న చింత ఆయనను వెంటాడుతూంటుంది. "నీరు ఎంత అమూల్యమైనదో, బావి ఎండిపోయే వరకూ మనకు తెలియదు. భార్య తోడుగా ఉన్నంతకాలం ఆమెను గ్రహించలేకపోయాను" అన్న ఆవేదనకు లోనవుతాడు. "భార్యలేని మగవాడి జీవితం అసంపూర్ణం. ఆమెతో గడిపిన క్షణాలే నీ జీవితం లో అమూల్యం" అని మనవడికి భార్య గొప్పతనాన్ని వివరించటంతో కథ ముగుస్తుంది.'యాచకురాలు' కథలో బిచ్చగాళ్ల పట్ల సహానుభూతి కనిపిస్తుంది. "నీకు సాధ్యమైతే బిచ్చమెయ్యి. అంతే కానీ నోటికొచ్చినట్టు మాట్లాడి వాళ్లను చులకన చేయొద్దు" అన్న హితవు, "ఎదుటివారిని ఆదుకున్నప్పుడు, క్షమించినప్పుడు మన మొహంలో ద్కెవత్వం కనిపిస్తుంది" అనే సందేశం ఇందులో మనం చూడొచ్చు.సమాజం చిన్న చూపు చూసే యాచకులను ప్రయోజకులుగా, బాధ్యతగల కాంట్రాక్టు ఉద్యోగులుగా మలచిన మున్సిపల్ ఉద్యోగి ఉదంతం "మళ్లీ చిగురించారు" కథలో కనిపిస్తుంది.మనిషికి పరిసరాలతోనూ, ప్రకృతితోనూ ఉండే అనుబంధం గాఢమైనది, బలీయమైనది. "స్వర్గసీమ", " రాముడు -భీముడు" కథలు ఈ విషయాన్ని బలంగా చాటుతాయి. తన ఇల్లు, పెరడులో పెంచుకున్న మొక్కలతో అవ్యక్తమైన అనుబంధాన్ని పెంచుకున్న అర్చన భర్త ఇల్లు అమ్మి సొంత ఊరికి వెళ్లిపోదామని చెప్పినప్పుడు తల్లడిల్లుతుంది. "స్వర్గమంటే అదెక్కడో ఉండదు. నిర్మలమైన మనస్సుతో, మనకున్న సౌకర్యాలతో సంతృప్తిగా బతికే జీవితమే స్వర్గం. ఇల్లే స్వర్గసీమ" అన్న స్పృహతో చివరికి భర్త తన నిర్ణయాన్ని మార్చుకుంటాడు. ఇక 'రాముడు-భీముడు కథలో, పదిమంది పిల్లలున్నా నిరాదరణకు గురైన రాముడు, భీముడు (వేపచెట్టు)నీడలో సేదతీరుతూంటాడు. అతను కన్నుమూసినప్పుడు ఆ కట్టలే అతనికి ఆధారమవుతాయి.

ఒక సామాజిక సమస్యపైన సామాజిక మాధ్యమాల్లో మద్దతు కూడగట్టటానికి సిద్ధమైన యువకుని ఉదంతం 'మైత్రీవనం'లోనూ, ప్రేమ ఉచ్చులో పడిపోకుండా, బాగా చదువుకుని బాధ్యతగా మెలగాలన్న సూచన 'చైతన్యకిరణం'లోనూ కనిపిస్తుంది. ఆగంతకుల దాడి నుంచి నేర్పుగా బయటపడిన యువతి కథ 'గుంట నక్కలు".

ఈ సంకలనంలో రెండు కథలను ప్రస్తావించకపోతే, ఈ సమీక్ష అసంపూర్ణమవుతుంది. 'రాతిగుండెలో నీళ్లు, 'ఉరేసుకున్న మౌనం' అన్న ఈ రెండు కథలు రచయితకు బహుమతులు తెచ్చిపెట్టాయి. డ్వాక్రా సభ్యులు అకస్మాత్తుగా చనిపోతే, వారికి ఆర్థిక సాయం అందించే బాధ్యతలో ఉన్న రంజని అనే ఉద్యోగినికి చిత్రమైన అనుభవం. అది ఆమెలో మార్పుకు ఎలా కారణమయ్యిందో తెలియచెప్పే కథ "రాతి గుండెలో నీళ్లు". ఇందులో హిజ్రాల జీవితంలో సాధకబాధకాలను, కుటుంబ సభ్యుల నిరాదరణను హృదయవిదారకంగా చెప్పుకొచ్చారు రచయిత.

ఇక ఉరేసుకున్న మౌనం కథలో భర్త చేసే అవమానాలను భరించలేక జ్యోతి ఆత్మహత్యకు సిద్ధపడుతుంది. ఆఖరునిముషంలో అంతరాత్మ ప్రబోధంతో వెనక్కి మళ్లుతుంది. భర్త పశ్చాత్తాపానికి లోనవుతాడు. ఇలా ప్రతి కథలోనూ దొండపాటి తనద్కెన విశిష్టతను చూపారు. కథల పట్ల ఆసక్తిగల వారు తప్పనిసరిగా చదవవలసిన సంకలనమిది.

# కమ్మనైన అమ్మ భాష



తెలుగు భాష వ్యాప్తికి, మనుగడకు సంబంధించి ఏళ్ల తరబడి చర్చలు జరుగుతూనే ఉన్నాయి. దీనిపై ఇప్పటివరకూ ఐదు ప్రపంచ తెలుగు మహాసభలు కూడా జరిగాయి. ప్రాంతాలను బట్టి యాస, మాండలిక సొగసూ ఎలా ఉన్నా రెండు రాష్ట్రాల్లోనూ ప్రజల భాష తెలుగే. ఇదే, ఇలాగే వర్ధిల్లాలన్న ఆకాంక్ష అందరిలో అభివ్యక్తం కావటంతో మాత్రమే తెలుగు వర్ధిల్లదు. అది వెలుగులీనే వ్యవస్థకు అంకురార్పణ చేయాల్సిందీ, అమలు చేయాల్సిందీ కచ్చితంగా పాలకులే! ఈ నెల 21న 'ప్రపంచ మాతృభాషా దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం..

మన అమ్మభాష తెలుగు. మన భాషకు వెయ్యేళ్లకు పైబడిన చరిత్ర ఉంది. విస్తారమైన సాహిత్యం ఉంది. అనేక సాహిత్య ప్రక్రియలు శాఖోపశాఖలై వర్ధిల్లాయి. జనజీవన స్రవంతిలోకి సజీవ పాయలుగా ప్రవహించాయి. పద్యాలూ పాటలూ, కథలూ కావ్యాలూ, నాటకాలూ నాటికలూ, ప్రబంధాలూ మహా గ్రంథాలూ.. ఆయా కాలాలను, జనజీవనాన్ని చిత్రించాయి. అన్నిటా తీయతీయని తెలుగు పలుకు వేకువల వెల్లువలా ప్రవహించింది. ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాషల్లో తెలుగూ ఒకటి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూబీ దేశంలోనూ, దేశం బయటా దాదాపు 16 కోట్ల మంది తెలుగు మాట్లాడతారని ఒక అంచనా. దేశంలో హిందీ తరువాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగే అంటారు. తెలుగుకు ప్రాచీన భాష హెూదా కూడా ఉంది. ఇవన్నీ మనం ఘనంగా చెప్పుకోవటానికి దోహదపడే సంగతులు. కానీ, తెలుగు వాడుక, వేడుక రోజురోజుకూ తరిగిపోతుందన్నది ఒక వాస్తవం. వెంటనే పెను ప్రమాదం లేకపోయినా- కొన్నేళ్లకు ప్రాభవం కోల్పోయే భాషల్లో తెలుగు కూడా ఉందనేది యునిసెఫ్ హెచ్చరిక. ఎందుకంటే- ఇప్పుడు చాలామంది అక్షరాస్యులకు తెలుగు మాట్లాడ్డం వచ్చుగానీ, చదవడం, రాయడం రాదు. తెలుగును తెలుగులో కాక ఇంగ్లీషు లిపిలో రాస్తున్న తరం రోజురోజుకూ పెరుగుతోంది. మాట్లాడ్డానికే పరిమితమయ్యే భాష.. క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని భాషా అధ్యయనకర్తల ఆందోళన.

ఏ భాష అయినా ఎందుకు అవసరమవుతుంది? అంటే- 'మన అవసరాలు తీర్చుకోవటానికి..' అనేది జవాబు. ఒక సమూహపు ప్రజల అవసరాలు, జీవనం ఆ సమూహానికే పరిమితం అయినప్పుడు- ఆ సమూహపు అమ్మభాషకు ఢోకా ఉండదు. ఇతర సమూహాలతో, ప్రాంతాలతో కలిసినప్పుడూ భాషకు ప్రమాదం వాటిల్లదు. మాటలను ఇచ్చిపుచ్చుకోవటం ద్వారా రెండు భాషలూ పరిపుష్టమవుతాయి. ఇది భాష పుట్టినప్పటి నుంచీ అనుభవంలో ఉన్నదే! కానీ, మన భాషకు మించి మరొక భాషకు ఆధిపత్య స్థానం ఇవ్వటం ప్రమాదకరం. అది క్రమేణా అమ్మభాష చెల్లుబాటును హరించేస్తుంది. ఇప్పుడు జరుగుతున్నది ఇదే!

**ఆకాంక్షలు వేరు.. ఆచరణ వేరు..**


తెలుగును వెలుగులీనే విధంగా చేయాలని చాలామంది ఆకాంక్షిస్తారు. తెలుగు భాష గత వైభవాన్ని గానం చేస్తారు. ఏఏ అంశాల్లో తెలుగు గొప్పో చరిత్రనీ, సాహిత్యాన్నీ ఉటంకిస్తారు. కానీ, ఆచరణ కూడా అదే స్థాయిలో ఉందా? అంటే - లేదు. ఈ శతాబ్దిలో 2012, 2017ల్లో ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. తెలుగు ప్రాభవం పెంచటానికి పలు తీర్మానాలూ జరిగాయి. కానీ, అమల్లోకి వచ్చింది ఒక్కటీ లేదు. ఆ సందర్భంలో తెలుగుకు ప్రాచీనహెూదా గురించిన చర్చలు, ఆ హెూదా రావటం వల్ల తెలుగు ఎంతగా వికసిస్తుందో, ఎన్నెన్ని విస్తృత కార్యకలాపాలకు అవకాశం ఏర్పడుతుందో భాషావేత్తలు, సాహిత్య అభిమానులూ ఆశావహంగా చర్చించారు. కానీ, ఇన్నేళ్లలో ఏం ఒరిగిందీ అంటే- జరిగింది లేశ మాత్రమే! పైగా మాతృభాష వికసించి, పరిమళించాల్సిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సైతం ఆంగ్లమాధ్యమం ప్రవేశించింది. తెలుగులో కోర్టు తీర్పులు, పాలనలో తెలుగు వాడుక వంటివి అక్కడక్కడ అప్పుడప్పుడు తప్ప, సమూలమైన మార్పు సాధ్యం కాలేదు. తెలుగు కేవలం సాహిత్య భాషగా ఉంటే- అది పుస్తకాలకే పరిమితం అవుతుంది. పాఠశాల మాధ్యమంలో, పాలనా వ్యవహారాల్లో నిండుగా మాతృభాషకు స్థానం ఇస్తేనే అది ఒక అవసరంగా, ఒక వ్యవహార సాధనంగా మారుతుంది. మాటల్లో ఉన్న తెలుగు ఘనత పనులకు ఉపయోగపడనప్పుడు పెద్దగా ఫలితం ఉండదు. అవసరానికి అక్కర రానిది క్రమంగా పక్కకు వెళ్లిపోవడం ప్రకృతి సహజం.

**బోధన ఏ భాషలో?**

'ప్రజల భాషలో రాష్ట్ర పరిపాలన జరగటం ప్రజాస్వామ్యానికి అవసరం' అనే ఆదర్శంతో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అలా ఏర్పడ్డ మొదటి రాష్ట్రం తెలుగువారిదే! అంటే- మాతృభాష, సంస్కృతుల ఆవశ్యకత, ఆకాంక్షలను చాటిన తొలి గొంతు మనదే! భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాక దేశభాషలకు సముచిత స్థానం ఇవ్వటానికి ప్రయత్నాలు జరిగాయి. ప్రధాన భాషలను అధికార భాషలుగా గుర్తించటం, విద్యా విధానంలో పట్టభద్ర స్థాయి దాకా రాష్ట్ర భాషా మాధ్యమం ప్రవేశపెట్టటం జరిగింది. తెలుగులో 1957లో సాహిత్య అకాడమీ, 1968లో తెలుగు అకాడమీ వచ్చాయి. 1969-1974కి తెలుగు మాధ్యమం పియుసి నుంచి బిఏ, బికాం, బిఎస్సీ స్థాయిదాకా వ్యాపించింది. కానీ, ఆ తరువాత తెలుగుకు క్రమంగా ప్రాధాన్యం తగ్గిపోయింది. ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాధాన్యం తగ్గి, ప్రయివేటు ప్రాబల్యం పెరగటంతో ఈ జాడ్యం మొదలైంది. ఇంగ్లీషు మీడియంలో చదువుకున్నవాళ్ళకు ఉద్యోగావకాశాలు పెరగటం, తెలుగు మాధ్యమం నిరుపయోగం అనే భావన విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో గట్టిగా స్థిరపడడం దీనికి ప్రధానకారణం. అది ఇప్పటికీ తారాస్థాయికి చేరుకుంది. ప్రాథమిక విద్య నుంచే ఇంగ్లీషులో చదువు నేర్పటం అవసరమనే భావన బలంగా పెరిగింది.

**భాష వేరు.. మాధ్యమం వేరు!**

మనం చిన్నప్పటి నుంచీ ఏ భాషా వాతావరణంలో పెరిగామో, ఏ భాష ఇంటి భాషగా ఉందో అదే మాధ్యమభాష అవుతుంది. మన ఆలోచనలన్నీ ఆ భాషలోనే స్ఫురిస్తాయి. ప్రాథమిక దశలో పిల్లలు ఏ నేర్చుకున్నా ఆ భాషలోనే నేర్చుకుంటారు. కాబట్టి- అమ్మభాషను మాధ్యమంగా ఉంచాలనేది ఒక శాస్త్రీయ అవగాహన. ఈ అంశంలో ఏ దేశంలోనూ వేరే చర్చ లేదు. మన దేశంలో, ప్రత్యేకించి మన రాష్ట్రంలో ఆంగ్లభాషా మాధ్యమం ప్రాథమిక విద్యలోనూ విస్తారంగా ప్రవేశించింది. నేర్పడం, నేర్చుకోవడంలో ఇది ఎలాంటి ఫలితాలను ఇస్తుందో ఇటీవల ప్రథమ్ సంస్థ నిర్వహించిన సర్వే తేటతెల్లం చేసింది. ప్రాథమిక విద్య స్థాయిని దాటాక - అవసరాలరీత్యా ఒక విద్యార్థి ఎన్ని భాషలైనా నేర్చుకోవొచ్చు. వారు ఎన్నుకునే వృత్తిని బట్టి, నివసించే ప్రాంతాన్ని బట్టి భాషలను అనుసరించొచ్చు. కానీ, భాష కోసం ప్రాథమిక బోధనా మాధ్యమాన్ని మార్చాల్సిన అవసరం లేదు. ఆంగ్ల భాషా ప్రావీణ్యం కొన్ని వృత్తుల్లో, దేశాల్లో రాణించటానికి ఉపయోగపడొచ్చు. కానీ, అది ఉద్యోగాలను సృష్టించదు. ఆంగ్లం ఒక భాషే తప్ప- ప్రత్యేక వృత్తి నైపుణ్యం కాదు. కొద్దికాలంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రఖ్యాత కార్పొరేట్ సంస్థలు వేలాది ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. దానికి కారణం ఆర్థిక రంగంలో ఏర్పడ్డ సంక్షోభం తప్ప, భాష కాదు. ఇంగ్లీషు నేర్చుకుంటేనే ఉపాధి అవకాశాలు, లేకుంటే లేదన్నది పూర్తి వాస్తవం కాదు. శాస్త్ర సాంకేతిక విద్య, ఉన్నతవిద్యల బోధన ఎలాగూ ఆంగ్ల మాధ్యమంలోనే నడుస్తోంది. హైస్కూలు దశలోనూ ఆంగ్లం, హిందీ సబ్జెక్టులుగా ఉన్నాయి. సైన్సు, గణితం, సోషలు వంటి సబ్జెక్టులనూ ఇంగ్లీషులో నేర్పడం విద్యార్థుల అవగాహనకు గండి కొడుతుందని భాషా పరిశీలకులు అంటున్నారు.




**చెల్లుబాటు ఉంటే - తెలుగు వెలుగు**

ఇంగ్లీషులో మాట్లాడితేనే, ఇంగ్లీషు తెలిస్తేనే పనులు జరుగుతాయి అన్న భావన బలంగా స్థిరపడేలా మన పాలనా యంత్రాంగం ఉంది. ఇది బ్రిటీషు పాలన మిగిల్చిన అవశేషం. ఏ భాష మనుగడ సాగించాలన్నా అది పరిపాలనా భాషగా ఉండాలి. మాతృభాష ప్రజల అన్ని అవసరాలనూ తీర్చగలగాలి. అప్పుడే దానికి మనుగడ. అన్ని కార్యాలయాల్లో ప్రజలు సమాచారం ఇచ్చిపుచ్చుకోవడం, సంభాషణలు తెలుగులోనే జరపడం వల్ల భాష పట్ల గౌరవం పెరుగుతుంది. తెలుగు మొత్తం సమాజపు భాషగా వికసిస్తుంది. తెలుగు కలకాలం వినపడాలన్నా, కనపడాలన్నా- అది అధికారిక హెూదా పొందాలి. అన్నింటా చెల్లుబాటు కావాలి. చెల్లుబాటు జరిగినప్పుడు, జరుగుబాటు కుదిరినప్పుడు- భాషే కాదుబీ ఏదన్నా వర్ధిల్లుతుంది. వెయ్యేళ్లు బతుకుతుంది.

**తెలుగు భాషా చరిత్ర**

భాష ఒక నిత్య ప్రవాహిని. పాయలు పాయలుగా మారి, అనేక క్షేత్రాల్లోకి చేరి, అక్కడి స్థానిక భాషాప్రవాహాల్లో సంగమించి, కొంత ఇచ్చి, కొంత తీసుకొని, కొంగొత్తగా అవతరించి.. ఆ క్రమంలో కొంత అంతరించి, కొంత కొత్తగా ఆవిర్భవించి.. నిర్విరామంగా సాగుతూ ఉంటుంది. ఇలా వందల ఏళ్ల నుంచి పరిణామం చెందుతూ ప్రవహిస్తున్న భాష జన్మస్థానం ఎక్కడీ అంటే ఆనవాళ్లను కచ్చితంగా కనుక్కోవడం కష్టమే! ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండింటా తెలుగు మాతృభాషగా ఉన్న వారి సంఖ్య దాదాపు తొమ్మిది కోట్లు. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో తెలుగు మాట్లాడేవారు మరో ఏడు కోట్ల మంది ఉంటారని ఒక అంచనా. ఈ విధంగా ప్రపంచంలోని ప్రజలు అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగుది 13వ స్థానం. రెండున్నర వేల సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు ప్రపంచ ప్రాచీన భాషల్లో ఒకటి. వెనీసుకు చెందిన వర్తకుడు నికొలో డా కాంటి మనదేశంలో పర్యటిస్తూ- తెలుగును చూసి, విని తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా అభివర్ణించాడు. ఎందుకంటే ఇటాలియన్ కూడా మన తెలుగు వలే అజంతా భాష.

**తెలుగు ఎక్కడ పుట్టింది?**

తెలుగును ద్రావిడ భాషా వర్గానికి చెందినదిగా భాషా శాస్త్రకారులు వర్గీకరించారు. తమిళం, కన్నడం, మలయాళం, తోడ, తుళ, బ్రహ్మి తదితర భాషలు ద్రావిడం. ఇవి హిందీ, ఇతర దేశీయ భాషల వలె ఇండో ఆర్యన్ భాషలు కావు. ఈ భాషలు వర్ధిల్లే సమాజాల సంస్కృతి కూడా భిన్నమైనది. తెలుగు వారి భాషా సంస్కృతులు చాలా లోతైన పునాదుల మీద నిర్మితమై ఉన్నాయి. కావ్యాలు, గేయాలు, పద్యాలు, పాటలు, జానపదాలు, నృత్యాలు, వినోదాలు, విహారాలు, ఆచార వ్యవహారాలు అన్నిటా ప్రత్యేకత, వైవిధ్యమూ గల చరిత్ర తెలుగు వారిది. ఆర్యభాషలు ప్రవేశించకముందు ద్రావిడ భాషలు మనదేశమంతా విస్తరించి ఉండేవని.. కొంతమంది భాషా చరిత్రకారుల అభిప్రాయం. తెలుగు మూల మధ్య ద్రావిడ భాష నుంచి పుట్టింది. ఈ కుటుంబంలో తెలుగుతో పాటు కుయి, కోయ, కొలామి కూడా ఉన్నాయి.


క్రీ.శ మొదటి శతాబ్దంలో శాతవాహనులు సృష్టించిన 'గాథాసప్తశతి' ప్రాకృత పద్య సంకలనంలో తెలుగు పదాలు కనిపించాయి. తెలుగుభాష మాట్లాడేవారు శాతవాహన కాలానికి ముందే కృష్ణా, గోదావరి నదుల మధ్య భూభాగంలో నివసించేవారని ఒక అంచనా. తెలుగులోని స్పష్టమైన మొట్టమొదటి ప్రాచీన శిలాశాసనం 7వ శతాబ్దికి చెందినది. శాసనాల్లో మనకు లభించిన తొలి తెలుగు పదం 'నాగబు'. క్రీ.పూ.700 ప్రాంతంలో వచ్చిన ఐతరేయ బ్రాహ్మణం (రుగ్వేదంలో భాగం)లో మొదటిసారిగా 'ఆంధ్ర' అనే పదం జాతిపరంగా వాడారని భాషావేత్తలు చెబుతారు. మనకు తెలిసినంతలో ఇదే ప్రాచీన ప్రస్తావన. ఆ తరువాత బౌద్ధ శాసనాల్లోనూ, అశోకుని శాసనాల్లోనూ ఆంధ్రుల ప్రస్తావన ఉంది. క్రీ.శ.1000కి ముందు శాసనాల్లోగాని, వ్మాయంలో గాని తెలుగు అనే శబ్దం మనకు కానరాదు. 11వ శతాబ్దం ఆరంభం నుంచి 'తెలుంగు భూపాలురు', 'తెల్గరమారి', 'తెలింగకులకాల', 'తెలుంగ నాడొళగణ మాధవికెయ' వంటి పదాలు శాసనాల్లో వాడారు. 11వ శతాబ్దంలో నన్నయ్య కాలంనాటికి తెలుగు రూపాంతరంగా 'తెనుగు' అనే పదం వచ్చింది. 13వ శతాబ్దంలో మహమ్మదీయ చరిత్రకారులు ఈ ప్రాంతాన్ని 'త్రిలింగ' అని వ్యవహరించారు. 15వ శతాబ్దం పూర్వభాగంలో విన్నకోట పెద్దన్న తన కావ్యాలంకార చూడామణిలోనూ ఈ ప్రస్తావన చేశాడు. శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామం - అనే మూడు శివలింగక్షేత్రాల మధ్యభాగం త్రిలింగదేశమని, 'త్రిలింగ' పదం 'తెలుగు'గా పరిణామం పొందిందని ఒక సమర్థన. ఇది సంస్కృతీకరింపబడిన పదమే తప్ప మరోటి కాదనిబీ వాస్తవానికి తెలుగు అనేదే ప్రాచీన రూపమని చరిత్రకారుల అభిప్రాయం. 12వ శతాబ్దిలో పాల్కురికి సోమనాథుడు 'నవలక్ష తెలుంగు' అని వాడాడు. తొమ్మిది లక్షల గ్రామ విస్తీర్ణం గలిగిన దేశమని వర్ణించాడు.

నన్నయ్యకు పూర్వం నుంచి గ్రాంథిక భాష, వ్యావహారిక భాష స్వతంత్రంగా పరిణామం చెందుతూ వచ్చాయి. 20వ శతాబ్దం తొలినాళ్లలో వీటి మధ్య ఉన్న వ్యత్యాసాలు తీవ్ర వాదోపవాదాలకు దారితీసాయి. గ్రాంథికం ప్రమాణ భాష అని, స్థిరమైన భాష అని, దాన్ని మార్చకూడదని గ్రాంథిక భాషావాదులు భీష్మించారు. ప్రజల భాషనే గ్రంథ రచనలో ఉపయోగించాలని వ్యావహారిక భాషావాదులు వాదించారు. ఆఖరికి ప్రజల భాషే పైచేయి సాధించింది. గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం వంటివారు ఆ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. దీనికన్నా ముందే పోతన, సోమన, వేమన వంటివారు సరళమైన తెలుగులో సారస్వతం సృష్టించారు.

# మహేంద్రజాలం చూడాల్సిందే!








తూర్పుకనుమల్లో అందాలు నెలకొన్న కొండలు మహేంద్రగిరులు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పర్వత శ్రేణులపై ప్రకృతి ఎప్పుడూ పరవశిస్తూ ఉంటుంది. చెట్లు, చేమలతో పచ్చలపేరులా మెరిసిపోతున్న మహేంద్రగిరుల్లో.. అక్కడక్కడా వజ్రాలు పొదిగినట్టుగా అపురూప ఆలయాలు దర్శనమిస్తాయి. ముత్యాలు కుమ్మరించినట్టుగా నీటి చెలమలు కనిపిస్తాయి. ఈ గిరులకు ఏడాదంతా పర్యాటకుల తాకిడి ఉంటుంది. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా వేల మంది భక్తులు తరలి వస్తారు. ఇక్కడి పాండవుల ఆలయాలను సందర్శిస్తారు. ఆ చుట్టుపక్కల వాళ్లు ప్రతిష్ఠించిన మహాలింగాలను భక్తితో పూజిస్తారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం సింగుపురం సమీపంలో ఉంటాయి మహేంద్రగిరులు. సముద్ర మట్టానికి ఐదువేల అడుగుల ఎత్తులో ఉన్నాయివి. అరుదైన వృక్షసంపద వీటి సొంతం. వనవాసకాలంలో పాండవులు మహేంద్రగిరులపై కొంతకాలం గడిపారని చెబుతారు. ఆ సమయంలో ఒక్కొక్కరూ ఒక్కో మందిరాన్ని నిర్మించుకొన్నారని స్థానిక కథనం.

అందుకు తగ్గట్టుగా ఇప్పుడు అక్కడ పాండవుల పేరిట ఆలయాలు కనిపిస్తాయి. ధర్మరాజు, కుంతీదేవి ఆలయాలు ఒక ప్రదేశంలో ఉండగా.. భీమసేనుడి ఆలయం ఎత్తయిన శిఖరంపై కనిపిస్తుంది. అక్కడికి కొంత దూరంలో అర్జునుడు, నకుల, సహదేవుల ఆలయాలు ఉన్నాయి. వీటి పరిసర ప్రాంతాల్లో పాండవులు ప్రతిష్టించారని భావించే లింగాలు కనిపిస్తాయి. కాలప్రవాహంలో ఆలయాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినా.. వాటి ప్రాశస్త్యం మాత్రం తగ్గలేదు. ఏటా శివరాత్రి సందర్భంగా మహేంద్రగిరులపై జరిగే ఉత్సవాలకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తుంటారు. పిల్లలు, పెద్దలు వ్యయప్రయాసలకోర్చి సాహసయాత్రకు పూనుకుంటారు. శివరాత్రికి ఒకరోజు ముందుగానే భక్తులంతా గిరులపైకి చేరుకుంటారు. పూజాసామగ్రి, మంచినీళ్లు, ఆహారం, పళ్లు అన్నీ వెంట తెచ్చుకుంటారు. శివరాత్రి ఉపవాస దీక్షలో ఉంటారు. భజనలతో రాత్రంతా జాగరణ చేస్తారు. మర్నాడు భోజనాలు చేసుకొని తిరుగు ప్రయాణం అవుతారు.

శివరాత్రి సందర్భంగా జనంతో కిటకిటలాడే మహేంద్రగిరులు ఆ తర్వాత బోసిపోతాయి. సాహస యాత్రికులు మాత్రం తరచూ ఇక్కడికి వస్తుంటారు.

**ఇలా వెళ్లాలి..** మహేంద్రగిరుల యాత్రకు సాహసంతో పాటు ఓపిక కూడా ఉండాలి. ముందుగా శ్రీకాకుళం, ఇచ్ఛాపురం నుంచి బస్సుల్లో మందస మండలం సింగుపురం చేరుకోవాలి. మహేంద్రగిరులకు సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్ పలాస. ఇక్కడి నుంచి మందస మీదుగా సింగుపురం చేరుకోవచ్చు. బస్సులు, ఆటోలు అందుబాటులో ఉంటాయి. సింగుపురం నుంచి వాహనాల్లో.. చొంపాపురం మీదుగా ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామమైన రాజబసకు వెళ్లాలి. ఆపై కాలినడక మొదలవుతుంది. దాదాపు 28 కిలోమీటర్లు నడవాల్సి ఉంటుంది.

# మమ్మీలను చూసొచ్చాం..!





**గీజా పిరమిడ్‌లో...**

గ్రేట్ పిరమిడ్‌కు రెండు ద్వారాలు ఉన్నాయి. ఒకటి ఫారో చక్రవర్తి కోసమైతే, రెండోది ప్రజలకోసమట. సందర్శకులను ఒక ద్వారం నుంచే అనుమతిస్తున్నారు. లోపలకు వెళ్లి కింగ్స్ ఛాంబర్‌ను చూశాం. దీంట్లోనే కూఫూ తనకోసం నిర్మించుకున్న సమాధి ఉంది. ప్రస్తుతం నాలుగు పిరమిడ్లను మాత్రమే సందర్శకులకు అనుమతిస్తున్నారు. ఒక్కో పిరమిడ్ వెనక మూడు చిన్న పిరమిడ్లను రాణులకోసం నిర్మించారు. అవి చూశాక దగ్గర్లోనే ఉన్న వ్యాలీ ఆఫ్ నైలులోని స్ఫింక్స్ చూడ్డానికి వెళ్లాం. మనిషి మొహం, సింహం శరీరం గల పౌరాణిక రూపమే స్ఫింక్స్. ఒక సున్నపురాతి కొండనే ఆ విధంగా మలిచారట. ఆ ముఖం ఫారో కాఫ్రాది అని చెబుతారు. దీన్ని క్రీ.పూ. 2613- 2494లో నిర్మించినట్లు తెలుస్తోంది.




తరవాత మజిలీ ఈజిప్టు మ్యూజియం... అందులో 1,20,000కి పైగా పురాతన వస్తువులూ 12 మమ్మీలూ ఉన్నాయి. దీన్ని 1902లో నిర్మించారట. 2011లో ఈజిప్టులో జరిగిన తిరుగుబాటులో కొన్ని విగ్రహాలనూ రెండు మమ్మీలనూ ఆందోళనకారులు ధ్వంసం చేశారట. ఇందులో ప్రధానంగా చూడదగ్గది టూటన్‌కామెన్ మమ్మీని ఉంచిన బంగారు శవపేటిక. ఇది ప్రపంచంలోకెల్లా ఖరీదైన శవపేటికగా పేరొందింది. అప్పట్లో ఆయన ముఖానికి 14 కిలోల బంగారు తొడుగు తొడిగారు. ఆయనకోసం చేయించిన బంగారు మంచం, కుర్చీ, నగలు కూడా అక్కడ ఉన్నాయి. తరవాతిరోజు కైరోలోని ఒక మార్కెట్‌ని సందర్శించాం. ఈజిప్షియన్లలో అత్యధికులు ముస్లింలే. ముఖ్య భాష అరబ్బీ. కైరోలో చాలావరకూ ఇండ్లకు ప్లాస్టరింగ్ చేయడం తక్కువ. అక్కడ వర్షపాతం చాలా తక్కువ. దాంతో ముందు మాత్రమే చేస్తారట.

**అస్వాన్ నగరంలో...**

మర్నాడు ఆస్వాన్ సిటీకి బయలుదేరాం. ఆస్వాన్‌లో ఆనకట్టను 'హై డ్యామ్' అని పిలుస్తారు. ఈ నిర్మాణంవల్ల లోతట్టు ప్రాంతం ముంపునకు గురైంది. అందులో ఆస్వాన్ ఆలయం, ఫిలై ఆలయం, అబుసింబల్ ముఖ్యమైనవి. అయితే యునెస్కో సహకారంతో వాటిని ఎత్తైన ప్రదేశాలకు తరలించారు. ఈ చుట్టుపక్కల న్యూబియన్ అనే పురాతన తెగ ఉన్న గ్రామం కూడా ముంపునకు గురయింది. వారి భాష న్యూబియన్. దీనికి లిపి లేదు. వారికి తప్ప ఎంత ప్రయత్నించినా వేరే ఎవరూ ఆ భాష నేర్చుకోలేరని తెలిపాడు గైడ్. వాళ్లను అత్యంత ప్రాచీన ఈజిప్షియన్లుగా చెప్పవచ్చు.

మరబోటులో వెళ్లి ఫిలై ఆలయాన్ని సందర్శించాం. ఇందులోని దేవత పేరు ఐసిస్. ప్రాచీన ఈజిప్షియన్లు నిర్మించిన చిట్టచివరి ఆలయం ఇదేనట. దీన్ని వాళ్లు దేవతలుగా ఆరాధించే ఓజిరిస్, ఐసిస్‌లు పుట్టిన ప్రదేశంగా విశ్వసిస్తారు. కాలక్రమంలో క్రిస్టియన్లు దీన్ని చర్చిగానూ ఉపయోగించారు. పురాతన ఈజిప్షియన్లు తాము ఆరాధించే దేవతలని మానవరూపంలో కాకుండా జంతురూపంలోనే ఎక్కువగా పూజించేవారు. అందుకే ఆలయగోడలమీద ఎద్దు, గద్ద, నక్క, మొసలి రూపంలో మలిచిన విగ్రహాలన్నీ ఆ కోవకే చెందుతాయి. నైలునదిలో ఆస్వాన్ నుంచి లక్సర్‌కు పడవలో బయలుదేరాం. దారిలో పిరమిడ్లకోసం తవ్విన గ్రానైట్ క్వారీనీ, అసంపూర్తిగా వదిలేసిన ఓబిలిస్క్‌నీ చూశాం. ప్రాచీన ఈజిప్షియన్లు ఒంటిరాయి స్తంభాలను నిర్మించి వాటిమీద రాజుల గురించి చెక్కించేవారు. నైలునది దక్షిణం నుంచి ఉత్తరానికి 6,853 కిలోమీటర్లు ప్రవహించి, రెండు పాయలుగా చీలి మధ్యధరా సముద్రంలో కలుస్తుంది. ఈజిప్టు మొత్తం నైలునది మీదే ఆధారపడి ఉందంటే అతిశయోక్తి కాదు. అందుకే అక్కడివాళ్లంతా 'నో నైల్, నో ఈజిప్ట్' అంటుంటారు. ఎక్కడో చిన్న చిన్న పాయలుగా మొదలైన నైలు నది ఈజిప్టుకే వరప్రదాయని అని చెప్పవచ్చు. పడవలో సాయంత్రం ఆరు గంటలకు కొమాంబు ఆలయానికి చేరుకున్నాం. ఈ ఆలయాన్ని మొసళ్ల దేవతకోసం నిర్మించారు. 22 మొసళ్లనూ గుడ్లనూ మమ్మీలుగా చేసి ప్రదర్శిస్తున్నారు.

మర్నాడు ఉదయం నాలుగు గంటలకు అబుసింబల్ దర్శించడానికి బయలుదేరాం. 300 కి.మీ. దూరం సహారా ఎడారిలోనే ప్రయాణం. దారిలో ఒక్క ఊరు కూడా కనబడదు. గొప్ప ఫారో చక్రవర్తిగా పేరొందిన రామ్‌సీస్ ఖిఖి నిర్మించినదే అబుసింబల్ ఆలయం. ఆనకట్ట కారణంగా ముంపునకు గురవడంతో దీన్ని ఇక్కడకు తరలించారు. ఇది రెండు ఆలయాల సముదాయం. ఒకటి రామ్‌సీస్ కోసమైతే, రెండోది ఆయన భార్య నెఫెర్‌టారికోసం. ఇది ఒకటే రాతితో నిర్మించిన భారీ విగ్రహాల సముదాయం. ఆ అద్భుత శిల్పకళా సంపదను దర్శించి, తిరిగి ఓడ దగ్గరకు వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలయింది. అక్కడినుంచి ఓడలోనే ఎడ్ఫుకి చేరుకున్నాం. ఉదయం ఏడు గంటలకు గుర్రపుబగ్గీలో ఎడ్ఫు ఆలయానికి చేరుకున్నాం. గద్ద ముఖం, మనిషి శరీరంతో గల హోరస్ దేవతకు చెందిన ఆలయం ఇది. ఇక్కడి ఆలయాలన్నీ ముందు భాగం వెడల్పుగానూ ఎత్తుగానూ లోపలికి వెళ్లే కొద్దీ వెడల్పూ ఎత్తూ తగ్గుతూ ఉంటాయి. ఇక్కడ ఉన్న భారీ కుడ్యాలనూ స్తంభాలను చూస్తే ఔరా అనిపించక మానదు. గోడలమీద అప్పట్లోనే ఆపరేషన్లకు అవసరమైన వస్తు సామగ్రినీ కాన్పు సమయంలో తల్లిని కూర్చోబెట్టిన దృశ్యాలనూ చెక్కడం చూసి ఆశ్చర్యపోయాం. చివరి రోజు లక్సర్ పట్టణాన్ని సందర్శించాం. ఇది ఫారోల రాజధాని నగరం. ఇక్కడ ముఖ్యంగా చూడదగ్గవి నాలుగు. మార్చురీ టెంపుల్ ఆఫ్ హాట్సెప్సుట్, కార్నక్ టెంపుల్, వ్యాలీ ఆఫ్ కింగ్స్, లక్సర్ ఆలయాలు. హాట్సెప్సుట్ టెంపుల్ ఓ సూర్యదేవాలయం. ఈ ప్రదేశంలో దొరికిన శిథిలాలతో దీన్ని పునర్నిర్మించారు. ఇందులోని వర్ణచిత్రాలను చూసి ఆశ్చర్యపోవాల్సిందే. వేల సంవత్సరాలు గడిచినా ఎండకు ఎండినా రంగులు మాత్రం వెలసిపోలేదు. అక్కడి నుంచి వ్యాలీ ఆఫ్ కింగ్స్‌కు బయలుదేరాం.




**సమాధుల్లో మమ్మీలతో..!**

ఈజిప్టుని పాలించిన ఫారో చక్రవర్తులు మరణానంతర జీవితం ఉంటుందని విశ్వసించేవారు. అందుకోసమే భారీ యెత్తున పిరమిడ్లు నిర్మించుకున్నారు. క్రీ.పూ. 1069 నాటికి క్రమంగా వాటిమీద ఇష్టం తగ్గి, సమాధులు నిర్మించుకోవడం ప్రారంభించారు. పిరమిడ్‌లలో ఉంచిన మమ్మీలనూ సంపదలనూ దుండగులు కొల్లగొడుతుండటం కూడా ఒక కారణం కావచ్చు. దాంతో తమ సమాధులను భద్రంగా ఉండేందుకు ఈ వ్యాలీ ఆఫ్ కింగ్స్‌ను ఎన్నుకున్నారు. ఈ భూభాగమే సహజసిద్ధంగా ఏర్పడిన పిరమిడ్ ఆకారంలో ఉంటుంది. దాంతో తరవాతి కాలానికి చెందిన ఫారోలు తాము జీవించి ఉండగానే తమ అభిరుచికి అనుగుణంగా తమ సమాధులని ఇక్కడ తీర్చిదిద్దుకున్నారు. అలాంటివాటిల్లో టూటన్‌కామెన్ సమాధి ఒకటి. కైరో మ్యూజియంలోని మమ్మీలన్నీ ఇక్కడ బయటపడినవే. ప్రస్తుతం ఈ వ్యాలీలో కేవలం మూడింటిలోకే ప్రవేశం ఉంది. భూమిలోపలి పొరల్లో గుహలుగా తొలిచి మరీ వీటిని నిర్మించారు. అద్భుత కుడ్యచిత్రాలతో కూడిన టూటన్‌కామెన్ సమాధిలో అతని మమ్మీని సందర్శించాం. ఆ సమాధిలో అనేక వస్తువులతోబాటు బంగారు తొడుగూ టూటన్‌కామెన్ మమ్మీ బయటపడ్డాయట. మమ్మీనీ, చెక్క శవపేటికనీ ఇక్కడ సందర్శనకు ఉంచి మిగిలిన సంపదను కైరో మ్యూజియంకు తరలించారు. చివరగా లక్సర్ ఆలయానికి వెళ్లాం. ఇది 66 ఎకరాల్లో నిర్మించిన 132 భారీ స్తంభాల సముదాయం. ఇక్కడ రహదారికి ఇరువైపులా మానవశరీరం పొట్టేలు ముఖం కలిగిన విగ్రహాలున్నాయి. పిరమిడ్లతోబాటు ఈజిప్షియన్ల కళాసంపదనీ చూశామన్న తృప్తితో వెనుదిరిగాం.

# వానల్లో వెళ్తున్నారా..



**వానాకాలం విహారం మనసుకు ఆహ్లాదాన్నిస్తుంది. ప్రయాణంలో కొన్ని చికాకులు ఉన్నా.. చల్లటి వాతావరణం, పచ్చదనంతో పులకించే పుడమి, జలకళ సంతరించుకున్న నదీనదాలు ఇవన్నీ మాన్‌సూన్ పర్యాటకానికి కిక్ ఇచ్చేవే. వానకాలం ప్రయాణాల్లో ఈ జాగ్రత్తలు పాటిస్తే సాధారణ సమస్యల నుంచి సులభంగా బయటపడొచ్చు.**


వర్షాకాలం దోమల బెడద నుంచి తప్పించుకోవాలంటే రెప్పలెంట్ దగ్గరుంచుకోవాలి. రెప్పలెంట్ బాండ్స్ కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి.

ఎక్కడపడితే అక్కడ నీళ్లు తాగడం మంచిది కాదు. మినరల్ వాటర్ తాగండి. అవకాశం ఉంటే నీటిని కాచి వడగట్టండి.

రెయిన్ కోట్, గొడుగు వెంట తీసుకెళ్లండి.

వర్షాకాలం విహారంలో ఎక్కువగా ఆకర్షించేవి చిరుతిళ్లు. చిరుజల్లుల వేళ.. వేడివేడిగా ఏది కనిపించినా తినకుండా ఉండలేం. శుభ్రత పాటించని ఫుడ్‌కోర్టుల జోలికి వెళ్లకపోవడం ఉత్తమం. దోమలు, ఈగలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చిరుతిళ్లు తింటే.. ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది.

వాతావరణ పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. వర్షపాతం వివరాలు, పర్యటించదలచిన ప్రాంతంలో పరిస్థితులు వీటి గురించి అంతర్జాలంలో సమాచారం సేకరించి అందుకు తగ్గట్టుగా ప్రయాణ ప్రణాళిక మార్చుకోవాలి.



# ఐస్‌కేఫ్.. కెవ్వుకేక!

ప్రకృతిలో చాలా అందాలున్నాయి. అద్భుతాలున్నాయి. కొన్నింటిని మనిషి సృష్టిస్తే కొన్నింటిని మాత్రం ప్రకృతి ఇచ్చింది. అలా ప్రకృతి ఇచ్చినవి ఎప్పటికీ అద్భుతంగానే ఉంటాయి. భారతదేశంలో ఉన్న ఏకైక ఐస్‌కేఫ్ ఇది. అయితే ప్రకృతిసిద్ధంగా లడఖ్‌లో ఉద్భవించింది. సముద్రమట్టానికి 14వేల అడుగుల ఎత్తులో ఉన్నది. మనాలి -లే హైవే ఈ కేఫ్ కనిపిస్తుంది. దీన్ని మానవులు సృష్టించలేదు. సహజ ప్రకృతి ప్రక్రియ ద్వారా వెలువడింది. ఈ ఐస్‌కేఫ్ బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ అధికారులు వెలుగులోకి తీసుకొచ్చారు. ఇది లే నుంచి 75 కిలోమీటర్ల దూరం ఉన్నది. లడఖ్‌కు వచ్చే సందర్శకులను ఆకర్షించేందుకు ఈ ఐస్‌కేఫ్‌ను ప్రారంభించారు. గుహ మాదిరిగా ఉన్న దీనిలో హాట్‌డ్రింక్స్, నూడుల్స్‌వంటి ఆహార పదార్థాలను వడ్డిస్తున్నారు.



# కొత్త ప్రదేశానికి వెళ్తే ఎక్కడ తినాలో?

ఓ పట్టాన అర్థం కాదు. మంచి హోటల్ ఎక్కడుందో తెలియదు. ఇలాంటి సమయాల్లో చాలామంది ఆన్‌లైన్ రివ్యూలపై ఆధారపడుతుంటారు. ఈ రేటింగ్స్ ఎక్కువగా పర్యాటకులే ఇస్తుంటారు. సదరు రెస్టారెంట్‌కు వెళ్లినప్పుడు వాళ్లకు ఎదురైన అనుభవాన్ని బట్టి రివ్యూలు రాసేస్తుంటారు. అందుకే వాటిని గుడ్డిగా నమ్మెయొద్దు. ఒక ప్రాంతంలో ఉన్న రెస్టారెంట్లు, ఆహార విషయాలు స్థానికులకు తెలిసినంతగా.. చుట్టపు చూపుగా వచ్చిన పర్యాటకులకు అంతగా తెలియకపోవచ్చు. అందుకే ఆన్‌లైన్ రివ్యూలు కాకుండా.. స్థానికుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఎక్కడ తినాలో నిర్ణయించుకోవాలి. స్థానిక రుచుల గురించి ఆరా తీయాలి.. ఆరగించాలి. మరో విషయం ప్రయాణాల్లో చాలామంది స్ట్రీట్ ఫుడ్ జోలికి వెళ్లరు. అన్ని సమయాల్లోనూ ఇది సరికాదు. బడ్జెట్‌లో వేడివేడి రుచులు కావాలన్నా.. ఆ ప్రాంతానికే ప్రత్యేకమైన రుచులు ఆస్వాదించాలన్నా స్ట్రీట్‌ఫుడ్ సెంటర్‌కు వెళ్లాలి. అక్కడ రుచికరమైన ఆహారం దొరుకుతుందో లేదో తెలుసుకోవడం కూడా సులభమే! సాధారణంగా స్ట్రీట్‌ఫుడ్ సెంటర్స్‌కు స్థానికులే ఎక్కువగా వెళ్తుంటారు. ఎక్కడ రద్దీగా ఉంటుందో.. అక్కడికి వెళ్లి ఓ పట్టు పట్టేయడమే. రుచి బాగుంటేనే కదా రద్దీ ఎక్కువగా ఉండేది!

# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!





మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు. మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు.సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్‌గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది. అంతరిస్క్ ఎందుకని.. ఏ కాశీయాత్రకో పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌కు చెందిన'సీనియర్ వరల్డ్' ప్రముఖమైంది.

దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు.మొదట్లో సంస్థ సేవలు ఆన్‌లైన్‌లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్‌ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి.సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే.

ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ–వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్‌లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.గురుగ్రామ్‌లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్‌ను ఫేస్‌బుక్‌లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది.దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్‌ప్రెస్, ఎంగేజ్, ఎక్స్‌ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్‌లు, ఫిట్‌నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్‌కు చెందిన 70 ఏండ్ల పరమ్‌జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి. కొత్త జ్ఞాపకాలను మూటగట్టి ఇస్తాయి. ఈ దశలో వయోధికులకు కావలసింది కూడా ఆ కొద్దిపాటి మార్పే.

# ఈ రహదారి ప్రపంచపు ఎనిమిదో వింత'



తెల్లటి కొండల నడుమ మలుపులు తిరుగుతూ పోతున్న 1300 కిలోమీటర్ల పొడవున్న కారకోరం రహదారి... కేవలం రవాణాకు మాత్రమే కాదు. సాహసాలు చేయాలనుకునే వారికి, ప్రకృతిలోకి పరుగులు తీయాలనుకునే వాళ్లకు స్వాగతం పలుకుతోంది.పర్వతాల మీదుగా వచ్చే చల్లటి గాలి కారు విండోలో నుంచి దూసుకొచ్చి మొహాన్ని తాకుతోంది.పర్వతాల సమూహం మధ్య నుంచి కారు వెళుతోంది. నడి వేసవిలోనూ భూమికి 7వేల మీటర్ల ఎత్తులో ఉన్న కొండ అంచుల మీద మంచు దట్టంగా అల్లుకుంది.హిమానీనదాల నుంచి వస్తున్న నీరు నదిలోని జలచరాలకు కొత్త శక్తిని అందిస్తోంది. పాకిస్తాన్‌లో అత్యంత ఎత్తైన హుంజా లోయకు షాంగ్రిలా అని బ్రిటిష్ నవలా రచయిత జేమ్స్ హిల్టన్ మంచి పేరే పెట్టారు.



నేను కారకోరం హైవే మీదుగా ప్రయాణిస్తున్నాను. ప్రపంచంలోని అద్భుతమైన రాతి ఫలకాల మధ్య నుంచి వెళుతుందీ రహదారి. దీన్ని ప్రపంచ ఎనిమిదో వింతగా భావిస్తుంటారు. ఈ రోడ్‌మీద ప్రయాణించాలనేది చాలా మంది కల.ఇది ఒకప్పుడు సిల్క్‌రోడ్డులో బాగం. ఈ మార్గానికి శతాబ్దాల క్రితమే పూర్వీకులు పునాదులు వేశారు.అయితే 1978 వరకూ అంతగా అస్థిత్వంలో లేదు. 1978లో 24వేల మంది పాకిస్తానీ, చైనా కార్మికులు 20 ఏళ్ల పాటు ఈ మార్గాన్ని నిర్మించారు. అప్పటి నుంచి వాహనాల రాకపోకల కోసం అధికారికంగా ప్రారంభించారు. దీంతో ఈ మారుమూల ప్రాంతంలో వాణిజ్యం, పర్యటకం, ప్రయాణాలు పెరిగాయి.1300 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారి పాకిస్తాన్ రాజధాని ఇస్లామబాద్ సమీపంలో ఉన్న చిన్న పట్టణం హసన్ అబ్దల్ నుంచి కుంజేరబ్ మీదుగా చైనాలోని షిన్జియాంగ్ ప్రాంతంలో ఉన్న కష్గర్ వరకూ వెళుతుంది. ఒక దేశం నుంచి మరో దేశంలోకి అది కూడా సముద్ర మట్టానికి 4700 మీటర్ల ఎత్తులో నిర్మించిన అతి పెద్ద రహదారి ఇది. ఈ మార్గంలో 194వ కిలోమీటర్ వద్ద హంజా లోయలోకి వెళ్లేందుకు ఈ హైవే దిగి పక్కనున్న మరో రోడ్డులోకి వెళ్లాలి. లోయ చుట్టూ ఉన్న కొండలనే కారకోరం పర్వత శ్రేణిగా పిలుస్తారు. వీటి వల్లనే ఈ రహదారికి ఆ పేరు వచ్చింది. హిమానీ నదాల నుంచి వచ్చే స్వచ్ఛమైనజలాలు, ఆ నీటిని నింపుకున్న సరస్సులు, చుట్టూ మంచు అల్లుకున్న శిఖరాల మధ్య ఉన్న ఈ ప్రాంతం అసాధారణ ప్రకృతి రమణీయతతో మన ప్రయాణాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తుంది. ప్రయాణం ముందుకు సాగే కొద్దీ లోయలోని ప్రజల జీవన విధానం, వారి సంప్రదాయాలు ఈ ప్రాంతాన్ని మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి.


షిన్జియాంగ్– అఫ్గానిస్తాన్‌లోని వఖాన్ కారిడార్ మధ్య గిల్గిత్ బాల్టిస్తాన్ ప్రాంతంలో పొదలా అల్లుకుపోయినట్లు కనిపించే హంజావ్యాలీ భౌగోళిక కారణాల వల్ల 20వ శతాబ్దం వరకూ ప్రపంచానికి దూరంగా ఉంది. మొదట్లో బురుషో, వాఖి తెగలకు ఆవాసంగా ఉన్న ఈ ప్రాంతానికే ప్రత్యేకమైన భాష, సంగీతం, సంస్కృతి, సంప్రదాయం ఉన్నాయి. అవి ఇక్కడే తప్ప పాకిస్తాన్ కానీ, ప్రపంచంలో మరే ప్రాంతంలోనూ కనిపించవు.కారకోరం హైవే ప్రారంభించిన తర్వాత ఈ ప్రాంతం మీద ప్రతికూల ప్రభావం మొదలై, ఇక్కడి పర్యావరణాన్ని ధ్వంసం చేసింది. అంతే కాకుండా ఇక్కడున్న తెగల్లో నుంచి అనేకమంది తమ సంప్రదాయ జీవితాన్ని వదిలేసి కొత్తరకమైన వాటిని అలవాటు చేసుకున్నారు. వసంత కాలానికి స్వాగతం పలుకుతూ స్థానికులు కొన్ని రోజుల పాటు చేసుకునే గియానీ పండగలో బాగంగా సంప్రదాయబద్ధమైన దుస్తులు ధరించడం తగ్గిపోయింది.

అయినప్పటికీ కొంతమంది మాత్రం హంజావ్యాలీ సంప్రదాయాన్ని కాపాడేందుకు గట్టిగా కృషి చేస్తున్నారు.విజయనగర సామ్రాజ్యం: దక్షిణ భారతంలో చిట్టచివరి హిందూ సామ్రాజ్యం ఎలా పతనమైంది? తళ్లికోట యుద్ధంలో నలుగురు సుల్తానులు ఏకమై ఎలా ఓడించారు

నా ప్రయాణంలో మొదటి మజిలీ అల్టిట్ గ్రామం. ఈ ఊరిలో 11 వందల ఏళ్ల పైబడిన చరిత్ర ఉన్న కోట నాటి సంస్కృతిని చాటి చెబుతూ సగర్వంగా నిలబడి ఉంది. ఇక్కడున్న ఓ కెఫేలో సంగీత కళాకారుడు ముజిబ్ రుజిక్‌ను కలిశాను. కారకోరం పర్వత శ్రేణిలో 7788 మీటర్ల ఎత్తున్న రకపోషి, 7266 మీటర్ల ఎత్తున్న డిరన్.. మంచు కప్పుకున్న ఈ శిఖరాల మధ్య కెఫే ఉంది. కెఫేకు కొంచెం దూరంలో లెయిఫ్ లార్సన్ మ్యూజిక్ సెంటర్ ఉంది. హంజా వ్యాలీలో తరతరాలుగా వస్తున్న సంప్రదాయ సంగీతాన్ని తర్వాతి తరానికి నేర్పిస్తోంది.మేము సంగీతం మీద ఆధారపడ్డాం, ఎందుకంటే జీవితంలోని ప్రతీ అంశంలోనూ సంగీతం ముడిపడి ఉంది. మీరు వ్యవసాయం చేస్తున్నా లేక గోధుమ పంట కోస్తున్నా మేము సంప్రదాయ పాటలు పాడుతూ ఆ పని చేస్తామని రుజిక్ చెప్పారు. అయితే ఈ తరం వాళ్లకు వాటి గురించి తెలియడం లేదని సంగీతం నేర్పించడంమొదలు పెట్టిన తర్వాత వాళ్లిప్పుడు తమ సంస్కృతి ఎంత ముఖ్యమో తెలుసుకుంటున్నారని ఆయన నాతో అన్నారు.

ఈ మ్యూజిక్ సెంటర్‌ను 2016లో ప్రారంభించారు. అయితే జియా అల్ కరీమ్ పిల్లలకు సంగీతం నేర్పడం మొదలు పెట్టాకనే ఇది పని చేయడం మొదలైందని రుజిక్ వివరించారు. జానపద సంగీతాన్ని హాబీగా ఎంజాయ్ చేస్తున్న అల్టిట్ గ్రామంలో ఇక్కడే పుట్టి పెరిగిన ఉల్ కరీమ్ సంగీతంలో డిగ్రీ సాధించడంతో పాటు అనేక రకాల సంగీత వాద్య పరికరాలను వాయించడంలో నైపుణ్యం సంపాదించారు.

ఇక్కడ ఈ ఘనత సాధించింది ఆయనొక్కరే. 2022లో ఓ మోటార్ సైకిల్ ప్రమాదంలో మరణించే వరకు వందమందికిపైగా విద్యార్థులకు ఆయన సంగీతం నేర్పించారు.విద్యార్థులు సంగీతం నేర్చుకునే గదిలోకి రుజిక్ నన్ను తీసుకెళ్లారు. అదొక ఇల్లులాగే ఉంది. ఆ గదిలో నాలుగు గోడలకు దుషెక్ అని పిలిచే దిండు గలీబులు, దిరోస్ అని పిలిచే దిండ్లు వారగా వేసి ఉన్నాయి. అక్కడ దాదాపు 12 మంది విద్యార్థులు ఉన్నారు. పాకిస్తాన్ జాతీయ అతివాద దేశమైనా హంజా లోయలో ఉదారవాదం, స్వేచ్ఛ ఎక్కువ. ఇస్లాం ఆధిపత్యం ఎక్కువగా ఉన్నా.. ఇస్లాంలోని ఆధునిక తరం సహనం, మహిళల హక్కుల్ని ప్రోత్సహిస్తోంది. ఆడపిల్లలు స్వేచ్ఛగా ఆడుకోవచ్చు, చదువుకోవచ్చు, మహిళలు చాలా మంది యూనివర్సిటీలకు వెళ్లి చదువుకుంటున్నారు. లింగ వివక్ష లేకుండా అన్ని రంగాల్లో అందరికీ అవకాశాలు కల్పించడం అభినందించాల్సిన అంశం. సంగీతం నేర్చుకునేందుకు గదిలో కూర్చున్న వారిలో రుబాబ్ అని పిలిచే వీణ లాంటి వాయిద్యాన్ని పట్టుకున్న బాలికలు కూడా ఉన్నారు.



ముగ్గురు విద్యార్థులు "హరీప్" మ్యూజిక్ గురించి వివరించే క్రమంలో( హంజా ట్యూన్స్‌ని పిలిచే స్థానిక సంప్రదాయ పదం). పొడవాటి, సన్నటి వీణ లాంటి పరికరాన్ని వాయిస్తున్నారు. దానికి సపోర్టివ్‌గా ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో గీతలతో ఉండి డడాంగ్ అని పిలిచే పెద్ద డ్రమ్ము కూడా ఉంది. హంజా లోయలో ఏళ్ల తరబడి వారసత్వంగా వస్తున్న ఆ జానపద ధ్వనులు గాలినంతా ఆవరించి నన్ను మైమరిపించాయి. మరో లోకానికి తీసుకెళ్లాయి. మాటల్లో వివరించలేని అనుభూతిని మిగిల్చాయి.పాత అల్టిట్‌లో రాళ్లు పరిచి ఉన్న బాట మీదుగా మళ్లీ కారకోరం హైవే మీదకు వచ్చాను. అక్కడ నుంచి స్థానికంగా గౌజాల్ అని పిలిచే అప్పర్ హంజాలోకి అడుగు పెట్టాను.సెంట్రల్ హంజాలో ఉన్న సంస్కృతి సంప్రదాయాలే పాటిస్తున్నప్పటికీ గౌజాలీలు వాఖి భాష ఎక్కువగా మాట్లాడుతున్నారు. వీరు వందల ఏళ్ల క్రితం పక్కనే ఉన్న వఖాన్ కారిడార్ నుంచి ఇక్కడకు వలస వచ్చి ఉండవచ్చు. రహదారి ప్రారంభించకముందు హంజాలోని ఈ రెండు ప్రాంతాల్లో ఒక దాని నుంచి మరొక దానికి చేరుకోవడానికి రోజులు పట్టేది. అయితే ఇప్పుడు గంటలోపే చేరుకోవచ్చు. ఈ ప్రాంతంలోకి అడుగు పెట్టగానే దట్టమైన నీలి రంగులో ఉన్న అట్టాబాద్ సరస్సు నాకు స్వాగతం పలికింది.అట్టాబాద్ సరస్సు సహజంగా ఏర్పడింది కాదు. దాని వెనుక ఓ విషాదం ఉంది. ఈ సరస్సు ప్రకతి శోభతో కళకళలాడుతోంది. 2010 జనవరి 4న పెద్ద కొండ చరియ విరిగిపడటంతో కొన్ని రాళ్లు హంజా నది ప్రవాహానికి అడ్డుగా పడిపోయాయి. అది అట్టాబాద్ సరస్సుని సృష్టించింది. ఇప్పుడా సరస్సు చుట్టూ ఖరీదైన హొటళ్లు ఏర్పడ్డాయి. కొండచరియలతో ధ్వంసమైన గ్రామం పేరే సరస్సుకు పెట్టారు. ఇప్పుడా గ్రామం హంజా లోయ ఆధునికతకు, మార్పుకు పోస్టర్ బాయ్‌లా కనిపిస్తోంది. కారకోరం హైవే చైనా– పాకిస్తాన్ ఫ్రెండ్‌షిప్ టన్నెల్స్ పేరుతో ఐదు సొరంగ మార్గాలను 2015లో నిర్మించారు. అవి ఈ మారుమూల ప్రాంతంలో కాకుండా... ఏదో ఒక అత్యాధునిక నగరంలో నిర్మించిన వాటిలా ఉన్నాయి. రోడ్డు విడిచి కొన్ని కిలోమీటర్లు వెళ్లిన తర్వాత నాకు బాజ్‌లాంజ్ కెఫే కనిపించింది. స్థానిక మహిళలే ప్రారంభించి, నిర్వహిస్తూ, స్థానిక వంటకాలు వడ్డిస్తున్న ఇలాంటి రెస్టాంట్ కోసమే నేను వెదుకుతున్నాను. పాకిస్తానీ వంటకాల్లో మసాలా ఘాటు ఎక్కువగా ఉంటుంది. అయితే హంజా వంటకాల్లో మాత్రం అది పుదీనా వాసనను దాటి బయటకు రాదు. పైగా చాలా రుచికరంగా ఉంటుంది. కొన్ని వంటల్లో ఆలివ్ నూనె జడల బర్రె మాంసం ఉంటాయి. నేను మూల్ ( పాలతో చేసిన చీజ్, చక్కెర, యాపిల్ వెనిగర్‌తో చేసిన వంటకం), గిల్మండి( పల్చటి రొట్టె ముక్కల మధ్య వెన్న, కొన్ని గింజలు పెట్టి చేసే శాండ్ విచ్ లాంటిది) కోసం ఆర్డర్ చేశాను. "సంప్రదాయ వంటలు దాదాపు అంతరించే దశలో ఉన్నాయి. ఎందుకంటే మా పిల్లలు ఈ వంటలను ఇష్టపడటం లేదు. వాటినెవరూ చెయ్యడం లేదు. దాంతో మేము వాటిని వండటం మొదలు పెట్టాము. మాతో మరి కొంతమంది మహిళలు కలిశారు. సంప్రదాయ వంటకాలను రుచి చూడటానికి స్థానికులు బాగానే వస్తున్నారు" అని సుల్తానా నాతో చెప్పారు. ఈ ప్రాంతంలో ప్రాచీనమైన అడవి పువ్వు బాజ్‌లంజ్ పేరు మీద స్థాపించిన ఈ రస్టాంట్‌లో ఇదే పేరుతో తయారు చేసిన టీ కూడా తాగాను.గొజల్‌లో ప్రత్యేకించి గుల్మిట్‌లో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య ఎక్కువని నాకు అప్పుడే తెలిసింది. పాకిస్తాన్‌లో కార్మికశక్తిలో మహిళల వాటా 20 శాతం మాత్రమే. ఇది ప్రపంచంలనే అతి తక్కువ. అయితే హంజావ్యాలీలో మాత్రం మహిళలు రెస్టాంట్లు, షాపులు నిర్వహించడమే కాకుండా కార్పెంటర్లుగా కూడా పని చేస్తున్నారు. సుల్తానా, బేగం రెస్టాంట్‌కు కొంచెం దూరంలో చర్చ్ ముందు వైపున పైబాగంలో కనిపించే కోన్ లాంటి లాంటి నిర్మాణం మహిళా సాధికారతకు మరో ఉదాహరణ. 400 ఏళ్ల నాటి ఇంట్లో కోర్గాహ్ అనే కార్పెట్ ఫ్యాక్టరీని మహిళలే నడుపుతున్నారు.

నేను ఆ ఇంట్లోకి అడుగు పెట్టగానే ఐదుగురు మహిళలు విశాలమైన గదిలో కూర్చుని పని చేస్తున్నారు. వారి చుట్టూ అల్లిన రగ్గులు గోడకు వేలాడ దీసి ఉన్నాయి. వాళ్లు అంతర్జాతీయ అవార్డులు గెలుచుకున్న సమయంలో తీసిన ఫోటోలు కూడా గోడకు వేలాడుతున్నాయి."మేము 1998లో మొదలు పెట్టాం, అప్పట్లో కారకోరం ప్రాంత అభివృద్ధి సంస్థ 30 మంది మహిళలకు శిక్షణ ఇచ్చిందని షమినా బానో నాతో చెప్పారు. ఈ గ్రామంలోనే పుట్టి పెరిగిన ఆమె కోర్గాహ్‌ను నడిపిస్తున్నారు. గుల్మిట్‌లో, మొత్తంగా చెప్పాలంటే ఈ ప్రాంతంలోనే రగ్గుల తయారీలో శిక్షణ తీసుకున్న తొలి మహిళ ఆమె. వందల మందితో కలిసి పని చేశారు. కారకోరం హైవే మీద ప్రస్తుతం ఈ రగ్గుల ఫ్యాక్టరీ సుప్రసిద్ధ పర్యటక ప్రాంతం. అంటే దీనర్థం అంతరించిపోతున్న రగ్గులు, కార్పెట్ల అల్లకాన్ని కాపాడటంతో పాటు ఈ మహిళలు తమ కుటుంబాల పోషణ బాధ్యతంతా తమ భుజాల మీద మోస్తున్నారు.సంప్రదాయ రగ్గులను వాఖి భాషలో షర్మా లేదా ప్లాస్ అని పిలుస్తారు. వీటిని జడల బర్రె లేదా మేక వెంట్రుకలతో తయారు చేస్తారు. ఇవి వందల ఏళ్లుగా మా సంస్కృతిలో భాగం. మేము శిక్షణ తీసుకోవడానికి ముందే ఉన్నాయని బానో చెప్పారు. పర్వత ప్రాంతాల్లో పెరిగే ఐబెక్స్ అనే మేకను పోలిన డిజైన్‌తో ఆమె ఓ రగ్గును తయారు చేస్తున్నారు.ఒక గంట తర్వాత సెంట్రల్ హంజాకు వెళ్లేందుకు బయల్దేరాను. పస్సు కోన్స్ ఇల్లు క్రమేపీ నా కంటి చూపు నుంచి దూరమైంది. వంపులు తిరిగిన రోడ్డు పొడవునా ఆవులు, మేకలు కనిపిస్తూనే ఉన్నాయి. కొంతమంది పెద్దవాళ్లు తమ వీపుపై ఉన్న చెక్క అరల్లో గడ్డి మోపుల్ని మోసుకెళుతున్నారు. ఆధునికత సృష్టిస్తున్న అలజడికి దూరంగా హంజా వ్యాలీ ప్రజల సంప్రదాయ జీవితంలో మరో కోణం ఇది.నిర్మాణపరంగా అద్భుతంగా ఉండే కారకోరం హైవే హంజా వ్యాలీ ప్రజలు లేకపోతే కళా విహీనంగా కనిపిస్తుంది. అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాలలో నుంచి తిరిగి వెళుతున్నప్పుడు రుజిక్ చెప్పిన ఓ మాట గుర్తుకొచ్చింది. మేము మా సంస్కృతిని 60 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల నుంచి రక్షించుకుంటూ వస్తున్నాం.... అదే ఆ మాట.అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాల గుండా తిరిగి వెళుతున్నప్పుడు అనేక మంది సంస్కృతి పరిరక్షకుల గురించి ఆలోచించాను. హంజా వ్యాలీలో వాళ్లను నేను కలుసుకున్నాను. సంగీత కళాకారుల నుంచి స్థానిక వంటవాళ్లు, కళాకారులు ఇలా ఎంతో మంది. భవిష్యత్‌లో ఇక్కడికొచ్చే పర్యటకులు కూడా ఈ కారకోరం హైవేను ప్రత్యేకంగా మారుస్తున్న వాళ్లను కలిసి, వారి అనుభవాలను పంచుకుంటారనే ఆశతో ఉన్నాను.ఈ విశాలమైన రహదారి ప్రపంచంలోని అనేక హైవేలలో ప్రముఖమైనది. వాహనాల్లో వెళ్లే వారికి సాహసాలు చేసే ప్రయాణికులకు మంచి జ్ఞాపకాల్ని అందిస్తుంది.